## సహస్రాధిక ఉచిత తెలుగు
## ఇ – గ్రంధములకు
## వీక్షించండి...

WWW. MOHAN
PUBLICATIONS.COM

==========================

ఆధ్యాత్మిక, జ్యోతిష, వాస్తు, వైద్య,

మంత్రశాస్త్రాది గ్రంధములకు

# మోహన్ పబ్లికేషన్స్,

కోటగుమ్మం,
అజంతాహోటల్ ఎదుట,
రాజమండ్రి – 533 101.
తూర్పుగోదావరిజిల్లా
ఆంధ్రప్రదేశ్ – ఇండియా.

# ఎస్.పి.బాలసుబ్రహ్మణ్యం
## పాడిన (పాతపాటలు)
# సుమధుర గీతాలు

పాటల సేకరణ :
**వేమూరి సుబ్రహ్మణ్యం**
రాజమండ్రి.



ప్రకాశకులు : ☎ 246 2565
**మోహన్ పబ్లికేషన్స్**
అజంతా హోటల్ ఎదురుగా,
కోటగుమ్మం, రాజమండ్రి-1.

2012 వెల : 50-00



## ఎస్.పి. బాలసుబ్రహ్మణ్యం పాతపాటలు

**చిట్టిచెల్లెలు** సి.నారాయణరెడ్డి-ఎస్.రాజేశ్వరరావు -ఎస్.పి.బాలసుబ్రమణ్యం, పి.సుశీల

డు : ఈరేయి తీయనిది ఈ చిరుగాలి మనసైనది
ఈ హాయి మాయనిది ఇంతకు మించి ఏమున్నది
మె : ఏవేవో కోరికలు ఎదలో ఝుమ్మని అంటున్నవి
ఆ కొంటె మల్లికలు అల్లన దాగి వింటున్నవి
డు : పన్నీటి తలపులు నిండగా ఇన్నాళ్ళ కలలే పండగా
చిన్నరి చెలియ అపరంజి కలువ చేరాలి కౌగిట జిలిబిలి నగవుల
॥ఈరేయి॥

మె : పరువాలు పల్లవి పాడగా నయనాలు సయ్యాటలాడగా
నిను చేరుకోగా నునుమేని తీగ పులకించిపోయెను తొలకరి వలపుల
॥ఈరేయి॥

డు : ఎన్నెన్ని జన్మల బంధమో
మె : ఏ పూలనోముల పుణ్యమో
డు : నిను నన్ను కలిపె
మె : నీ నీడ నిలిపె
ఇద్దరు: అనురాగ సీమల అంచులు దొరికె ॥ఈరేయి॥

**వింతకథ** సి.నారాయణరెడ్డి పుహళేంది ఎస్.పి.బాలసుబ్రమణ్యం

డు : ఎదురు చూచిన కాముని పున్నమి
ఆనాడు కాదు ఈనాడే
ఎదలోని పొదలోన తుమ్మెదలు ఝుమ్మని చెలరేగే
ఊహల తరగల నురుగలపైన
ఊర్వశియే ఉదయించెనులే
లలిత భావ కర్పూరవాటిలో
లకుమ అందెలే రవళించెనులే
ఎన్నడు చూడని వెన్నెల కన్నెలు
కిన్నెరసానులై కులికెనులే
ఎన్నో జన్మల మూగరాగాలు
ఎంకిపాటలై పలికెనులే
ఆమేని ఒంపులలోన ఒక మెలికెనై పోదునా
ఆ మెత్తని గుండెపైన ముత్యాలదండనై పోదునా
ఆ ముద్దుమోముపైన నేనొక ముచ్చటనై పోదునా
ఆ కంటి పాపలోనా నేనొక పాపనై పోదునా

ఆధ్యాత్మిక జ్యోతిష, వాస్తు, వైద్య, మంత్రశాస్త్రాది గ్రంథములకొరకు....





**ఇద్దరు అమ్మాయిలు** దాసరథి కె.వి. మహదేవన్ ఎస్.పి.బాలసుబ్రమణ్యం,వసంత

మె : నా హృదయపు కోవెలలో నా బంగరు లోగిలిలో-
ఆనందం నిండెనులే అనురాగం పండెనులే- అనురాగంపండెనులే

చ1) : మధువులు కురిసే గానముతో మమతలు నాలో పెంచితివే
సొగసును మించిన సుగుణముతో - నా
మనసును నిలువున దోచితివే- ॥నాహృద॥

చ2) : శాంతికి నిలయం నీ హృదయం- నా
ప్రేమకు ఆలయమైనదిలే- ॥నాహృద॥
లక్ష్మీ సరస్వతి నీవేలే- నా బ్రతుకున కాపుర ముందువులే-

చ3) : ఇంటికి నీవే అన్నపూర్ణగా ప్రతిరోజూ ఒక పండుగా
వచ్చేపోయే అతిథులతో.... మన వాకిలి కళకళ లాడునులే ॥నాహృద॥

**మనసు-మాంగల్యం** ఆత్రేయ,కె.వి. మహదేవన్ ఎస్.పి.బాలసుబ్రమణ్యం,వసంత

MOHANPUBLICATIONS.COM

డు : పో పో పో ఎంతదూరం పోతావో
పోయి పోయి చూడు నువ్వెక్కడ వుంటావో నా పక్కనె వుంటావు

మె : రారారా ఎంతదూరం వస్తావో
వచ్చి వచ్చి చూడు నన్నందుకుంటావో నా సొంతమవుతావో

డు : మరునీ విల్లునుండి అమ్ములాగ బెదరీ తుళ్ళిపడే లేడిలాగ
పరుగుతీసేవు... పారిపొయ్యేవు పరువమే నీదని గర్వమా
నిన్ను పట్టుకోలేననీ పందెమా... ॥పోపో॥

మె : మరుపేరాని తీపి తలపులాగ అలుపేలేని కోడెవలపులాగ
ఉరకలు వేసేవు.... తరుముకు వచ్చేవు మగసిరీనీదని గర్వమా
నన్ను గెలుచుకోవలెననీ పంతమా ॥రారారా॥

డు : వయసు వెంటబడే సొగసునీవు

మె : మనసు కోరుకునే మమతనీవు

డు : రెండూ కలవాలి

మె : రెండూ గెలవాలి

డు : మనసులో సొగసులే తెలియాలి

మె : తీపి మమతలో వయసునే మరవాలి ॥రారారా॥



**కవిత** ఆరుద్ర రమేష్‌నాయుడు ఎస్.పి.బాలసుబ్రమణ్యం,ఎల్.అంజలీ

డు : బాజా భజంత్రీలు మోగుతాయి పందిట్లో

మె : ఈ బాబుగారు చిక్కుతారూ గుప్పిట్లో చిక్కుతారూ ॥బాజా॥

చ1)డు: చెలరేగి ఎగిరేవుగానీ తలదించుకు కూచోవాలి పీటలమీద
మెడవంచక తప్పదులే తాళికట్టేవేళ

మె : తలంబ్రాలు పోసేవేళ తమరూ అంతే
తరువాత జీవితమంతా మన పాదాల చెంతే ॥బాజా॥

చ2)మె: ఉబలాటం ఆపండి సారూ బులపాటం దాచుకొండి మీ మదిలోనే
సరసాల వరసలన్నీ శోభనం నాడే, శోభనం నాడే

డు : అలకపాన్పు ఎక్కుతాను అప్పుడు చూడు
దాసోహం జీవితమంతా అనిపిస్తాడు మొగుడు ॥బాజా॥

**దానవీర శూరకర్ణ** సి.నారాయణరెడ్డి పెండ్యాల ఎస్.పి.బాలసుబ్రమణ్యం,పి.సుశీల

డు : చిత్రం భళారే విచిత్రం

మె : చిత్రం అయ్యారే విచిత్రం

డు : నీ రాచనగరుకు రారాజును రప్పించుటే విచిత్రం

మె : పిలువకనే ప్రియవిభుడే విచ్చేయుటే విచిత్రం

డు : రాచరికపు జిత్తులతో రణతంత్రపుటెత్తులతో ॥రాచ॥
సదమదమౌ మా మదిలో మదనుడు సందడి సేయుట
చిత్రం భళారే విచిత్రం

మె : ఎంతటిమహరాజైన ఎపుడో ఏకాంతంలో
ఎంతోకొంత తన కాంతను స్మరించుటే సృష్టిలోని చిత్రం

డు : భళారే విచిత్రం

మె : అయ్యారే విచిత్రం

డు : బింబాధర మధురిమలు బిగికౌగిలి ఘుమఘుమలు ॥బింబా॥
ఇన్నాళ్ళుగ మాయురే మేమెరగకపోవుటే చిత్రం

మె : వలపెరుగని వాడనినీ పలికిన ఈ రసికమణి
తొలిసారే ఇన్నికళలు కురిపించుట చిత్రం
అవ్వ ! నమ్మలేని చిత్రం అయ్యారే విచిత్రం

డు : భళారే విచిత్రం

మె : అయ్యారే విచిత్రం ॥అయ్యారే॥

**అమాయకురాలు** సి.నారాయణరెడ్డి - ఎస్.రాజేశ్వరరావు ఎస్.పి.బాలసుబ్రమణ్యం,పి.సుశీల

డు : నీచూపులు గారడిచేసెను నీ నవ్వులు పూలై పూచెను
ఆనవ్వులలో ఆచూపులలో నిను కవ్వించేవాడెవ్వడో

మోహన్ పబ్లికేషన్స్, కోటగుమ్మం,రాజమండ్రి -1.

ఆధ్యాత్మిక జ్యోతిష, వాస్తు, వైద్య, మంత్రశాస్త్రాది గ్రంథములకొరకు....





మె : నా చూపులు గారడి చేసినా, నా నవ్వులు పూలై పూచినా
ఏ ఒక్కరికొ అవిదక్కునులే ఆటక్కరిదొంగవునీవేలే
డు : నీమోమే ఒక చంద్రబింబం దానికి
ముచ్చటైన పుట్టుమచ్చ అందం
ఆ అందం చూసీ నీ ముందుకు దూకీ
ఎందరు యువకులు తొందరపడి
నిన్నెత్తుకు పోతారో నేనేమైపోతానో? ॥నీచూపులు॥
మె : మగసిరిగల సొగసైన దొరవు అందుకు
సరిపడు సిరులెన్నో కలవు
నీ పక్కన మూగీ, తమ మక్కువ చూపే
చక్కనిపడుచుల చెక్కిలితళుకుల చిక్కుకుపోతావో
నీ చెలినే మరిచేవో? ॥నీచూపులు॥
మె : చిగురించిన యీ అనురాగం వికసించునులే కలకాలం
డు : నీవలపే నేనై
మె : నా వెలుగే నీవై
ఇద్దరు: కమ్మని మమతల బంగరు మేడల కలలే కందామా, కలలే కందామా

**ఆలీబాబా 40 దొంగలు** సి.నారాయణరెడ్డి- ఘంటసాల- ఎస్.పి.బాలసుబ్రమణ్యం,ఎల్.ఆర్.ఈశ్వరి

డు : పొట్టీ పొట్లీ రైకదానా చిట్టీ చిట్టీ గాజుల దానా
ఎట్టా ఎట్టా నినుపోనిస్తానే ఓ చిలకా
ఒక పట్టాన నిన్నొదిలిపెట్టలేనే
మె : పట్టెడంత కండలేదు గుప్పెడంత గుండెలేదు
మగాడినని నువు రుజువుచేసుకుంటావా ఓమావా
దిగాలుపడి మరి బేజారైపోతావా
చ1) : జెంతర్ మంతర్ చెయ్యకుంటె
చెయ్యిజారిపోతానోరయ్యా ఓరయ్యా చక్కనయ్యా
బోడినెత్తి మందులమామకు నను
ముడివేస్తాదురో మా అయ్య
ముడివేస్తాదురోయ్ మా అయ్య
డు : మందుల మామకు పాములమంత్రం వేస్తానే
ఫకీరు మామకు ఎగనామం పెట్టేస్తానే
ముప్పు తిప్పలు పెట్టి ముగ్గురిని
మూడు చెరువుల నీళ్ళు తాగించి
తస్సాదియ్యా యీ సిసింద్రీగాడి తడాకేమో చూపిస్తానే ॥పొట్టీ॥



మె : చెట్టూ పుట్టల తిరిగే వాడివి చెలియ నేలుకోగలవా
నాచెంత చేరి మనగలవా
డు : కొంచెమంత సదుపాయమిస్తే నీ కొంగే పట్టుకు వస్తానే
గోదావరినే యీదేస్తానే ॥పొట్టీ॥

**మానాన్న నిర్ధోషి** సి.నారాయణరెడ్డి పెండ్యాల ఎస్.పి.బాలసుబ్రమణ్యం,పి.సుశీల

డు : అలకలు తీరిన కన్నులు ఏమనె ప్రియా
మె : అల్లరి చూపుల పల్లవి పాడెను ప్రియా
మె : కదలే పూలగాలి నా యెదపై తేలీ తేలీ
ఏ కథలో తెలుపసాగె ఏ కలలో పలుకసాగె
డు : ఆ తీయని గాథల రాధవు నీవే ప్రియా
నా తీరని వలపుల మాధురి నీవే ప్రియా ॥అలకలు॥
డు : మదిలో రాగమాల నవ మధువై పొంగువేళ
నా తనువే పల్లవించె అణు వణువే పరవశించె
మె : ఆ గానములో నను లీనము కానీ ప్రియా
నీ ప్రాణములో ఒక ప్రాణము కానీ ప్రియా
ఇద్దరు: అలకలు తీరిన కన్నులు ఏమనె ప్రియా
అల్లరి చూపుల పల్లవి పాడెను ప్రియా ॥అలకలు॥

**సంసారం - సాగరం** సి.నారాయణరెడ్డి రమేష్‌నాయుడు ఎస్.పి.బాలసుబ్రమణ్యం

డు : సంసారం- సాగరం బ్రతుకే ఒక నావగా ఆశే చుక్కానిగా
పయనించే ఓ నావికా ఎక్కడుంది ఎక్కడుంది నీతీరం
చ1) : నడిపే ఒడుపుంటేనే నావసాగిపోతుంది
ముందుచూపు వుంటేనే బ్రతుకే బాగుపడుతుంది
బరువు మించిపోయిందా నావకే ముప్పు
తెలిసి గోతిలో దిగితే ఎవరిది తప్పు ఎవరిదీ తప్పు ॥సంసారం॥
చ2) : నడిసంద్రం సుడిగుండం నావను ముంచేసింది
కుమిలే నీ గుండెల్లో కోతకోసిపోయింది
సడలిన నీ చేతులతో కదలి నీదలేవు
గట్టు చేరుకోలేవు మరి ఊరుకోలేవు ॥సంసారం॥
చ3) : ఎగిరే పక్షికి గమ్యం ఎక్కడుందో తెలియదు
తెగిన గాలిపటం ఎక్కడదిగుతుందో తెలియదు
దిక్కులేని మనిషి ఏదిక్కున పడిపోయేవూ
నీ శవాన్ని నువ్వే మోసుకు పోతున్నావూ ॥సంసారం॥

MOHANPUBLICATIONS.COM

మోహన్ పబ్లికేషన్స్, కోటగుమ్మం,రాజమండ్రి -1.

ఆధ్యాత్మిక జ్యోతిష, వాస్తు, వైద్య, మంత్రశాస్త్రాది గ్రంథములకొరకు....





చ4) : చచ్చేట్టుగ పెనుగులాడి సాధించిందేమిటీ
ఒక బిచ్చగాడ్నికన్న కీర్తిదక్కిది నేటికీ
నవ్వు నాటిన ఆ మొక్కకు ఎవరు చీడపురుగు
ఎవరో ఎవరో ఎవరో అది నీ అంతరాత్మ నడుగు ॥సంసారం॥

**సెక్రటరీ ఆత్రేయ కె.వి.మహదేవన్ ఎస్.పి.బాలసుబ్రమణ్యం, పి.సుశీల**

ఇద్దరు: చాటు మాటు సరసంలో ఘాటు ఉన్నది
ఘాటైన ప్రేమకు ఆటుపోటులున్నవి ఆటుపోట్లకది జడవనన్నది
అందుకే మనమిలా కలుసుకున్నది
మె : పరువూ గిరువూ పగ్గాలన్నీ తెగతెంచేసి
పైలా పచ్చీస్ పదహారేళ్ళను కలబోసేసీ
డు : పగలూ రేయీ తీసే పరుగును నిలవేసేసీ
పరువాన్నంతా జుర్రుకుందాం పగబట్టేసీ ॥చాటు॥
మె : చాకులాంటి యవ్వనాన్ని మొక్కబోనీకు
సాకులెన్ని చెప్పుకున్నా వాడిరాబోదు
డు : ఆకు చాటు పువ్వల్లే అణిగి వుండకు
నీకు నేను నాకు నువ్వని నిలబడి చూడు ॥చాటు॥

**అమ్మాయిల శపథం విజయభాస్కర్ ఎస్.పి.బాలసుబ్రమణ్యం, వాణి జయరాం**

మె : నీలి మేఘమా జాలి చూపుమా ఒక్క నిమిషమాగుమా
నా రాజుతో ఈ రాతిరి నన్ను కలిపి వెళ్ళుమా
డు : కన్నె అందమా కలత మానుమా
ఒక్క నిముష మాగుమా నీదైవమూ నీకోసమూ ఎదుట నిలిచె చూడుమా
మె : అనుకోని రాగాలు వినిపించెనే కనరాని స్వర్గాలు దిగి వచ్చెనే
డు : కలలు పండి నిజముగా కనుల ఎదుట
నిలిచెగా రా- జాబిలీ, నా-నెచ్చెలీ జాగేల ఈ వేళ నను చేరగా
డు : కళ్యాణ మేళాలు మ్రోగించనా కంఠాన సూత్రాన్ని ముడివేయనా
మె : గుండె గుడిగా చేయనా నిన్ను కొలువు తీర్చనా
నీ దాసినై సావాసినై నా ప్రేమ పుష్పాల పూజించనా ॥కన్నె॥

**కథానాయకురాలు జి.విజయరత్నం ఎ.ఎ.రాజ్ ఎస్.పి.బాలసుబ్రమణ్యం,పి.సుశీల**

ఇద్దరు: తనువా ఊహు హరి చందనమే
పలుకా ఊహు అది మకరందమే
కుసుమాలు తాకగనే నలిగేను కాదా ఈమేను
నలిగేను కాదా నీమేను ॥తనువా॥
డు : నీసోయగాలు కనుసైగ చేసే అనురాగలతలూ బంధాలూ వేసే



మె : హరివిల్లునై- ఈవిరిబాణమే గురిచూసి హృదయాన విసిరేయనా
నిను చేరనా- మురిపించనా ॥తనువా॥
మె : నీకోసమే ఈ నవ పారిజాతం విరబూసి నీముందు నిలిచిందిలే
డు : మధుపాయినై మరు లూరించనా
ఉయ్యాల జంపాల లూగించనా ॥తనువా॥
లాలించనా- పాలించనా

**చిల్లరకొట్టు చిట్టెమ్మ దాసంగోపాలకృష్ణ రమేష్‌నాయుడు ఎస్.పి.బాలసుబ్రమణ్యం, జానకి**

మె : ఏంటబ్బాయా యిదేంటబ్బాయా
నా దుంప తెంచావు- నా కొంప ముంచావు
నా వాలకం చూసి... నావాళ్ళడిగితే ఏ చెప్పేది? నేనేం చెప్పేది?
డు : ఏంటి చిట్టెమ్మా... ఇదేం గోలమ్మా
కుళ్ళు మోతోళ్ళు... నేనుకూకలేస్తేను
టాపు లేపలేవా... టోపి వెయ్యలేవా?
ఏదో చెప్పేసెయ్... నువ్వేదో చెప్పేసెయ్ ॥ఏంట॥
మె : కొత్తపల్లి కోక... నే కోరి కట్టుకొచ్చా
ఆవురావురుమంటూ- నన్నదిమి పట్టుకున్నావ్
నలిపి నలిపి వేశావ్- మురికి మురికి చేశావ్
ఏం చెప్పేది? నేనేం చెప్పేది?
డు : కోక నదరు చూసి... కోడెగిత్త బెదిరి
తాడు తెంచుకోని... తరిమి తరిమివేసి
బిత్తర బిత్తర చేసిందని... నత్తి నత్తి పలక లేవా
ఏదో చెప్పేసేయ్....నువ్వేదో చెప్పేసేయ్ ॥ఏంట॥
మె : జుట్టు చెదరిపోయె... నాబొట్టు కరిగిపోయె
బుగ్గలేమొ కందె... మల్లె మొగ్గలేమె కమిలే
ముస్తాబులన్ని కూడ- ముదనష్టమయ్యిపోయె
ఏం చెప్పేది? నేనేం చెప్పేది? ॥ఎంట॥
డు : కొబ్బరి తోటకాడ... కోతిపిల్లను చూసి
ఎక్కిరింపబోతె... ఎగిరి గంతులేసి
చిదిమి చిదిమి వదిలిందని... గదిమి గదిమి చెప్పలేవా
ఏదో చెప్పేసెయ్... నువ్వేదో చెప్పేసేయ్ ॥ఏంట॥

**చిన్ననాటి స్నేహితులు సి.నారాయణరెడ్డి-టి.వి.రాజు-ఎస్.పి.బాలసుబ్రమణ్యం,పి.సుశీల**

డు : అడగాలని వుంది- ఒకటడగాలని వుంది
అడిగినదానికి బదులిస్తే

MOHANPUBLICATIONS.COM

మోహన్ పబ్లికేషన్స్, కోటగుమ్మం,రాజమండ్రి -1.

ఆధ్యాత్మిక జ్యోతిష, వాస్తు, వైద్య, మంత్రశాస్త్రాది గ్రంథములకొరకు....





మె : ఇస్తే
డు : అందుకు బహుమానం ఒకటుంది
డు : ఎదురుగా నిలుచుంటే ఎంతో ముద్దుగ మెరిసేదేది?
అందీ అందకుంటె ఇంకెంతో అందం చిందేదేదీ?
మె : చేప! చూపు! సిగ్గు! మొగ్గ
డు : మొగ్గ కాదు కన్నెపిల్ల బుగ్గ
మె : కొత్తగా రుచి చూస్తుంటే మత్తుగా వుండేదేదీ?
మళ్ళీ తలచుకుంటే మరింత రుచిగా వుండేదేదీ?
డు : వెన్న! జున్ను! తీపి! పులుపు
మె : పులుపుకాదు తొలి వలపు
డు : ఎంతగా చలి వేస్తుంటే అంతగా మనసయ్యేదేదీ
ఎంతగా చేరదీస్తే అంతగా మురిపించేదేదీ?
మె : కుంపటి! దుప్పటి! గొంగలి! కంబళి
డు : కంబళి కాదు కౌగిలీ
డు : అడగాలని వుంది అది అడగాలని వుంది
మె : అడగంగానే ఇచ్చేస్తే అందులో రుచి యేముంది?

**చిన్ననాటి స్నేహితులు** **సి.నారాయణరెడ్డి టి.వి.రాజు ఎస్.పి.బాలసుబ్రమణ్యం, పి.సుశీల**

డు : అందాల శ్రీమతికి మనసైన ప్రియసతికి
వలపుల కానుకగా! ఒక పాపను నేనివ్వనా!!
మె : మబ్బులలో విహరించే మావారి అనురాగం
వాడని మందారం నా పాపట సింధూరం
మె : మాబాబు నయనాలు లేత జాబిల్లి కిరణాలు
డు : వీడే ఇంతవాడే అంతవాడై వెలుగుతాడు
మె : కళలు నిండారగా
డు : సిరులు పొంగారగా!!
డు : శౌర్యంలో నేతాజీ సహనంలో గాంధీజీ
మె : శాంతి గుణంలో నెహ్రూజీ సాహసంలో శాస్త్రీజీ
ఇద్దరు: ఒరవడిగా వడివడిగా నీ నడవడి తీర్చిదిద్దుకొని
డు : సరిహద్దులలో పొంచిన ద్రోహుల తరిమి తరిమి కొట్టాలి
ఇద్దరు: వీరసైనికుడవై భరతావని పేరును నిలబెట్టాలి!!!
వందేమాతరం వందేమాతరం

**ఉండమ్మా బొట్టుపెడతా** **దేవులపల్లికృష్ణశాస్త్రి- కె.వి.మహదేవన్ ఎస్.పి.బాలసుబ్రమణ్యం,పి.సుశీల**

డు : చుక్కలతో చెప్పాలని



మె : ఏమనీ?
డు : ఇటుచూస్తే తప్పనీ
మె : ఎందుకనీ
డు : ఇక్కడ ఏకాంతంలో ఏమో ఏమేమో అనీ ॥చుక్క॥
డు : చెదిరే ముంగురులూ కాటుకలూ
నుదురంతా పాకేటీ కుంకుమలూ 2సార్లు
మె : సిగపాయల పూవులే సిగ్గుపడేనూ 2సార్లు
చిగురాకుల గాలులే ఒదిగొదిగేనూ
డు : ఇక్కడ ఏకాంతంలో ఏమో ఏమేమో అనీ ॥చుక్క॥
మె : మనసులో ఊహ కనులు కనిపెట్టేవేళ
చెవిలో ఒక చిన్నకోర్కె చెప్పేసేవేళ 2సార్లు
డు : మిసిమి పెదవి మధవులు తొణికేనని 2సార్లు
పసికట్టే తుమ్మెదలూ ముసిరేననీ
ఇక్కడ ఏకాంతంలో ఏమో ఏమేమో అనీ ॥చుక్క॥

MOHANPUBLICATIONS.COM

**బాలమిత్రుల కథ** **సి.నారాయణరెడ్డి సత్యం ఎస్.పి.బాలసుబ్రమణ్యం**

డు : రంజు బలే రాఁవ సిలకా రంగేలీ రవ్వల మొలకా
అబ్బదానిసోకు- జబ్బర్‌దాకా జాకెట్టు
రండీ చూడండీ చూస్తే చూస్తే చూస్తే చూస్తే ఒక్కసారి చూస్తే మీరే
మళ్ళీ మళ్ళీ వస్తారండీ ॥రంజు॥
చ1) : గ్రేటాంధ్రా సర్కస్ చూడు సర్కస్‌లోని పిల్లను చూడు
పిల్లవేసే మొగ్గలు చూడు మొగ్గల్లో మోజులు చూడు
ఏయ్ ఎహేయ్ పులులున్నాయ్- మేకలున్నాయ్
ఏనుగులున్నాయ్- ఎలుకలున్నాయ్ పులులమీద మేకలున్నాయ్
మేకలమీద పులులున్నాయ్ ఏనుగులమీద ఎలకలున్నాయ్
ఎలకలమీద ఏనుగులున్నాయ్ అన్నిటినీ మించిపోయే
అందకత్తెల ఆటలున్నాయ్ ॥రంజు॥
చ2) : గిర్రుమనే చక్రం చూడు మంటల్లో మగువను చూడు
మగువచూపే తెగువనుచూడు ఏయ్ ఏహేయ్
కోతులున్నాయ్- సైకిళ్ళున్నాయ్ గుర్రాలున్నాయ్- గాడిదలున్నాయ్
సైకిల్‌తొక్కే- కోతులున్నాయ్
గుర్రాలెక్కే గాడిదలున్నాయ్ అన్నిటినీ తికమక పెట్టే- ఈ
అప్పారావు చెమక్కులున్నాయి ॥రంజు॥

మోహన్ పబ్లికేషన్స్, కోటగుమ్మం,రాజమండ్రి -1.

ఆధ్యాత్మిక జ్యోతిష, వాస్తు, వైద్య, మంత్రశాస్త్రాది గ్రంథములకొరకు....





**పసిడిమనసులు** **ఆరుద్ర** **అశ్వద్ధామ** **ఎస్.పి.బాలసుబ్రమణ్యం, ఎల్.ఆర్ ఈశ్వరి**

డు : ల ల లా అందుకో కలకల కిల కిల
జిలిబిలి నగవుల నూరేళ్ళు ఉండిపో తలచిన వలచిన
తరగని సుఖముల వెయ్యేళ్ళు
మె : ఆనంద శిఖరంమీద విహరించినాను
అనురాగభవనంలోనా నివసించుతాను
డు : ఊహలో ఊరే ఉవ్విళ్ళు స్నేహమే తొక్కే పరవళ్ళు
కనుల మిలమిల మనసు కువకువ
మె : పసిడిగల కోరికా మిసిమిగల కానుకా
ఊగెను- నామదీ- డోలికా ॥అందుకో॥
మె : పండాలి చూపుల్లోనే నూరేళ్ళపంట
నిండాలి గుండెలనిండా స్వప్నాల తేట
డు : నీకు జత ఎవరోవస్తాడు నిండుమది నీకే ఇస్తాడు
మరులుకొను ఎద మధురమగు కథ
మె : వేణువై ఊదునో వీణగా మీటునో
గానమై లీనమై మ్రోగునో ॥అందుకో॥

**అమెరికా అమ్మాయి** **గోపి** **జి.కె. వెంకటేష్** **ఎస్.పి.బాలసుబ్రమణ్యం**

డు : ఆమెతోటి మాటుందీ పెదవిదాటి రాకుందీ...ఏమున్నదో ఆ చూపులో
చ1) : చిరుగాలి తరగల్లె నడకలు నేర్చిందీ
సెలయేరు నురగల్లె జిలుగులు చిలికిందీ
నవ్వు నన్ను పిలిచిందీ- కళ్ళతోటి కాదందీ
దట్స్ లవ్.. లవ్ ... లవ్...లవ్... ॥ఆమెతోటి॥
చ2) : తనకైన లోలోన ఆశగ వుంటుందీ పైపైకి నాపైన అలకలు పోతుందీ
మనసు తెలుపనంటుందీ- మమత దాచుకుంటుందీ
దట్స్ లవ్..లవ్...లవ్...లవ్... ॥ఆమెతోటి॥

**కర్పూరహారతి** **సి.నారామణరెడ్డి** **టి.వి.రాజు** **ఎస్.పి.బాలసుబ్రహ్మణ్యం, పి.సుశీల**

డు : వస్తుంది వస్తుంది వరాల పాప వస్తుంది ఓలాలి లాలి.. ॥వస్తుం॥
మె : తెలుగులాంటి తీయనిపాప వెలుగులొలికె నా కనుపాప ॥వస్తుం॥
మె : చల్లనిపాప తనవెంట చంద్రవంకలు తెస్తుంది
బోసినవ్వులో దోసెడు దోసెడు ముత్యాలే కురిపిస్తుంది
డు : చిన్నారిపాప రాకముందే నిన్ను నీవే మరిచేవు
ఆ వెన్నలతునక ఒడిలోవుంటే నన్ను సాంతంమరిచేవు ॥వస్తుం॥
మె : పుట్టినబిడ్డకు ఓయమ్మో తమ పోలికలే వస్తాయేమో



అది పిచ్చిగ మారాము చేస్తుందో సుతిమెత్తని దెబ్బలు తింటుందో
డు : ముచ్చటగొలిపే పాపను చిరుముద్దుల్లో తేలిస్తాను
మాయిద్దరి నడుమ నువ్వొస్తే
మె : వస్తే?
డు : ఒకముద్దు నీకు విసిరేస్తాను ॥వస్తుం॥

**కర్పూరహారతి** **సి.నారాయణరెడ్డి** **టి.వి.రాజు** **ఎస్.పి. బాలసుబ్రమణ్యమ్**

డు : ఎందాకా ఈ పయనం ఎందాకా ఎక్కడ విధి కాటువేయదో
ఎక్కడ కన్నీరు మండదో అందాకా నా పయనం అందాకా ॥ఎందా॥
చ1) : నవ్వుతే బ్రతాకేవారు కొందరు ఏడుస్తూ చితికేవారు కొందరు
నా సంగతి వేరురా నే జీవించేనురా
నవ్వుతూ ఏడవలేక ఏడుస్తూ నవ్వలేక హుఁ!... ॥ఎందాకా॥
చ2) : చెల్లినే తల్లిలాగ చూశాను ఇల్లాలిని గుండెల్లోన దాచాను
ఆ యిరువురు దూరమై నా దైవం క్రూరమై
మల్లెతోటలో చితిమంటలు చూశాను ॥ఎందాకా॥
చ3) : ఈ లోకం కొండంత గూడురా అందులో
ఎన్ని గువ్వలైనా ఒదిగిపోవురా
నష్టజాతకుని నీడ నాన్నా! నీ కెందుకురా?
పచ్చని ఏ పంచనైనా బ్రతకరా నువ్వైనా ॥ఎందాకా॥

**కవిత** **ఆరుద్ర** **రమేష్‌నాయుడు** **ఎస్.పి.బాలసుబ్రమణ్యం**

డు : కారు మబ్బులు మూసెనే కటిక చీకటి కమ్మెనే
సుడిగాలిలో జడివానలోపడవ ఎటు పోనున్నదో ॥కారు॥
చ1) : అద్దరేతిరి ఏరు నిద్దరోయె పొద్దుపొడుపూ సుక్క కన్నుమూసే
కన్నీటి సుక్కలే పిడుగులాయె సిన్నారి ఓగుండె చెదిరిపోయె ॥కారు॥
చ2) : తెర సాపలేదాయె తెరకొయ్య లేదాయె తిరమైన సుక్కాని విరిగిపోయె
నడిరేయి సమయం దరిలేని పయనంనట్టేట పడవేమి కానున్నదో
॥కారుమబ్బులు॥

**నమ్మకద్రోహులు** **సత్యం** **సి.నారాయణరెడ్డి** **ఎస్.పి.బాలసుబ్రమణ్యం,పి.సుశీల**

డు : ఆహా ....ఆహా....ఆహాహా...
మె : ఆ ...ఆ...ఆ...ఆహా...
డు : నీకళ్ళలోనా నీలి అందం వుందీ మె: ఆ....ఉందీ
డు : నీ చెంపలో గులాబి అందం వుంది
మె : ఆఁ....వుంటే
డు : ఆ అందమంతా నాకోసమే మె: ఆహా...

MOHANPUBLICATIONS.COM

మోహన్ పబ్లికేషన్స్, కోటగుమ్మం,రాజమండ్రి -1.

ఆధ్యాత్మిక జ్యోతిష, వాస్తు, వైద్య, మంత్రశాస్త్రాది గ్రంథములకొరకు....





డు : ఆ అందమంతా నా కోసమే
మె : అందాలన్ని దోచీ అనుబంధాలే దాచి
నాలో నిన్నే చూసి ఉన్నానోయి వేచి
తొలకరి వలపంతా నీ కోసమే నా తొలకరి వలపంతా నీకోసమే
డు : నీ మోవిలో పగడాలవన్నె వుంది మె: ఊcహుc...
డు : నీ మేనిలో బంగారువన్నె వుంది మె: ఊcహుc...
డు : ఆ వన్నెలన్నీ నా కోసమే
మె : మురిసే ఊహలోన ముత్యాల పందిరిలోన
చేతులు కలిపే వేళ బ్రతుకే పైడి వీణ
తరుణము వేచింది మనకోసమే ॥నీకళ్ళు॥

**వింతకథ** **పుహళేంది** **ఎస్.పి.బాలసుబ్రమణ్యం**

1 : ప్రాంచద్భూషణ బాహుమూల రుచితో పాలిండ్లు పొంగారా
పై యంచుల్ మ్రోవగ కౌగిలించి అధరం బాసింప
"హా శ్రీహరీ" యంచున్ బ్రాహ్మణుడోరమోమిడి
తదీయాంసద్వయంబంటి
పొమ్మంచున్ ద్రోచెన్ కలంచునే సతులమాయల్ ధీరచిత్తంబులన్
2 : పాటున కింతులోర్తురె కృపారహితాత్మక నీవ్రతోవ, ఇచ్చోట
భవన్నభాంకురమునోకె కనుంగొనుమంచు చూపి అప్పాటలగంధి
వేరన నెపంబిడి యేడ్చె కలస్వనంబుతో
మీటిన విచ్చుగుబ్బ చనుమిట్టల అశ్రులు చిందువందగన్
3 : తల్లిందండ్రియు నన్నుగావని మనసాపంబునన్ పొక్కగా
ఇల్లాలార్తి కృశింపగా సవనవహ్ని శ్రేణి చల్లారగా,
ఇల్లున్ శూన్యతనొంది సొంపుచెడగా యిచ్చోట నే చిక్కి
ఓ పుల్లాంబోరుహనేత్ర ఏ సుఖమతిన్ భోగించెదన్ చెప్పవే

**వింతకథ** **దేవులపల్లి కృష్ణశాస్త్రి** **పుహళేంది** **ఎస్.పి.బాలసుబ్రమణ్యం**

డు : ఆగు రవంత ఆగు ఓ మలుపుల ఒంపులవాగు
కరిగించకు ఈస్వప్నం కదిలించకు నా స్వర్గం
అల మునికుమారినని అనుకోనీ ఒక వనమయూరివని అనుకోనీ
ఎరుగుదు నిను ఎప్పటినించో ఎదురుచూతు ఏనాటినించో
అలనాటి ఆశ్రమవాటిలో నడయాడే కన్నె లేడివనీ
ఒక మావి బోదెపై ఒరిగి ఊగాడే వన్నెలాడివనీ ॥కరిగించకు॥
చ2) : పొదచాటున మెదలే తుమ్మెదలే
అటుపొంచి చూచు నీ కన్నులనీ- అనుకోనీ



కవిదేవుని మానస సరోవరం తెలుసు నాకు నీవెవరో
ఏ తపసి మనసు భావించెనో ఏ తరుణి సొగసు ప్రసవించెనో
కరుణించిన కణ్వతపోవనిలో విరబూచిన వసంతలక్ష్మివనీ- అనుకోనీ

**విచిత్రదాంపత్యం** **సి.నారాయణరెడ్డి** **అశ్వద్ధామ** **ఎస్.పి.బాలసుబ్రమణ్యం, రమణ**

మె : బ్రహ్మపట్నం పోదమంటే దారితెలియదుఅన్నయ్యా
డు : సూటిగా చుక్కానిపట్టి నావనడపవే చెల్లెలా
మె : దిక్కు తెలియకవుందిరా దిగులు దిగులుగా వుందిరా
హోరుగాలి విసురుతుంది తీరమెక్కడ వుందిరా చెప్పవేరా అన్నయా
డు : పసిడివెలుగులు కుమ్మరించే ప్రమిదనే కాలదన్నితి
వట్టిమిణుగురు వెంటపడి ఏగట్టుదొరకక కుమిలిపోతి
ఏమిచెప్పను చెల్లెలా ॥బ్రహ్మ॥
మె : గూడువీడిన గువ్వలు నీడచేరే దెన్నడో కానరాని దైవమే కరుణచూపే
దెన్నడో చెప్పవేరా అన్నయ్యా
డు : తెలిసిచేసిన పాపమును ఏదేవుడూ మన్నించడమ్మా
కర్మఫలమును అనుభవించక కాలమే సహించదమ్మా
ఏమిచెప్పను చెల్లెలా ॥బ్రహ్మ॥

**శ్రీ రామకథ** **వీటూరి** **ఎస్.పి.కోదండపాణి** **ఎస్.పి.బాలసుబ్రమణ్యం,ఎల్.ఆర్.ఈశ్వరి**

డు : ఓంమదనాయ శృంగారసదనాయ స్మరకదనరంగాయశుకతురంగాయ
అనంగాయ ఇక్షు శరాసనాయ-రతీ సమేతాయ, జయమన్మథాయ
అహితోభవ- అవాహితోభవ-వరదోభవ- సుప్రసన్నోభవ

**శ్రీ రామకథ** **వీటూరి** **ఎస్.పి.కోదండపాణి** **ఎస్.పి.బాలసుబ్రమణ్యం,పి.సుశీల**

ఇద్దరు: రాగమయం- అనురాగమయం-యీ జగమే సుందర ప్రేమాలయం
ప్రకృతీపురుషులు పరవశింపగా వరమై వెలసినశృంగారనిలయం॥రాగ॥
మె : పూలగుండెలో మధుపము వాలె- గాలి కౌగిలి లతలె సోలె
డు : ఎచ్చట చూచిన విడని జంటలె ఎచ్చట విన్నా- వలపు పాటలె ॥రాగ॥
డు : సమతకు మించిన మతమే లేదు-
మె : మమతకు మించిన వ్రతమేలేదు-
డు : రక్తికి మించిన - శక్తేలేదు-
మె : రాగహీనులకు ముక్తేలేదు ॥రాగ॥

**శ్రీ రామకథ** **వీటూరి** **ఎస్.పి.కోదండపాణి** **ఎస్.పి.బాలసుబ్రమణ్యం**

డు : ఓర్పువహించి పెద్దరిక ఊరక యుండినయుండవచ్చు,
నా నేర్పున నిన్నుమార్చి తరుణీ విరహానలమందు ద్రోసి, నీ
దర్ప మడంచి నా చరణదాసునిగా నొనరింపకున్న

MOHANPUBLICATIONS.COM

మోహన్ పబ్లికేషన్స్, కోటగుమ్మం,రాజమండ్రి -1.

కందర్పుడగాను నేను, శపథమ్మిదె మాయలమారి నారదా?

**శ్రీ రామకథ** **సముద్రాల** **ఎస్.పి.కోదండపాణి** **ఎస్.పి.బాలసుబ్రమణ్యం, ఎల్.ఆర్.ఈశ్వరి**

డు : హనుమంతుడు శ్రీరాముని శరణుచేరి సుగ్రీవుని
చెలిమి నీకు శోభనమని తెలిపి కొనిపోయెను తనవెంట
సుగ్రీవుని సోదలు వినీ నిగ్రహింతు వాలిని నిను
ప్రభువును కావింతుననీ బాసచేసె రఘుసేతా....
నను రాజును చేసినచో ...వనచర వీరుల పంపీ-
సీత జాడ తీయింతుననీ- చేయి కలిపె కపినేతా-
వాలియు సుగ్రీవుడునూ తలపడి పోరాడుచుండ
శ్రీరాముడు మాటునుండి వధియించెను వాలినీ-
సుగ్రీవుడు కపివీరుల సముఖానకు రావించీ
దిక్కు దిక్కు గాలించీ సీత జాడ తెమ్మనియే....
ఆంజనేయుడు దక్షిణమ్ముగ సాగిపోయి లంకలోనా
సీతజూచి శిరోరత్నము తెచ్చి యిచ్చెను రాఘవునకూ-
రామదండూ జలధిచేరీ కొండరాళ్ళను క్రుమ్మరించి
ఆనకట్టను కట్టి లంకా పట్టణమ్మును ముట్టడించే-
లంకానాధుడు రాక్షస వీరుల రణము సేయగా శాసించె
రంకెలు వేయుచు వానర వీరులు-
రాక్షసకోటిని వధియించె- రామ రావణుల రణ మొనరింపగ
జగమే గడగడ కంపించె బ్రహ్మాస్త్రముతో రామభద్రుడూ
రావణు ప్రాణము హరియించె- లంకానగరి విభీషణునిలిపీ
సపరివారముగ నగరము చేరీ ప్రభువై రాముడు పాలించె-
రామరాజ్యము ధర్మదేవతా నడచెను నాలుగు పాదములా
రాముని పాలనె యుగయుగాలకూ రాణించెను ఆదర్శముగా...
॥రామకథా॥

**రాజసింహ** **వీటూరి** **ఎస్.పి.బాలసుబ్రమణ్యం, యస్.జానకి**

డు : అందుకో జాబిలీ రాగకుసుమాంజలీ
నీ పాలనలో జగాలన్నీ సుఖించేనోయీ
మె : అందుకో జాబిలీ ప్రణయకుసుమాంజలీ
నీ పాలనలో నా జీవితమే తరించేనోయీ ॥అందు॥
డు : నీలాకాశాన ఉదయించినావు జగతిని జ్యోతిని వెలిగించినావు
మె : హృదయాకాశాన ఉదయించినావు అనురాగజ్యోతినీ వెలిగించినావు
డు : అందముతో అలరించుతావు...అందీ.. అందవు.. నీవు ॥అందు॥



చ2)డు: వెన్నెల కిరణాలు వెదజల్లినావు కన్నుల తిరునాళ గావించినావు
మె : వేడి కిరణాల వేధించినావు బ్రతుకే తిరనాళగావించినావు
విరహిణిలా చరించేరేమీ
డు : ఎంతదూరమా హాయి

**రాజసింహ** **వేటూరి** **సత్యం** **ఎస్.పి.బాలసుబ్రమణ్యం, యస్.జానకి**

మె : నాగుండెల్లోనా ఘుమఘుమలాడే ఏదో తెలియని వేడి
నా అడుగులు తడబడెనాలో ఏమో ఈసందడి
డు : అదే మధురమైన ప్రేమ అలా తెలుసుకోవె భామ
అలా తెలుసుకోవె భామ ॥నా॥
చమె : ఏదోఏదో ఔతుంది ఇంకేదో కావాలనివుంది
చూపే బరువైపోతుంది నాసొంపే ఒంపులు తిరిగింది
నా వయసే పొంగింది- పెదాలలో తీరనిదాహం వేస్తుంది
డు : అదే వలపులోనిదాహం అదే తెలియరాని మోహం
చమె : గబగబ ఊపిరిసాగింది నా పూసలపేరే ఊగింది
జరజర నరాలపాకింది నన్నుక్కిరిబిక్కిరి చేసింది
నా ఒళ్ళంతా తడిసింది అయ్యయ్యో చెప్పకుంటె సిగ్గేస్తుంది
డు : అదే అదేవిరహతాపం- చెలీ అదే ప్రేమరూపం ॥నా॥

**దానవీర శూర కర్ణ** **పెండ్యాల** **ఎస్.పి.బాలసుబ్రమణ్యం, ఆనంద్‌బృందం**

డు : విజయీభవ దిగ్విజయీభవ చంద్రవంశ పాథోధి చంద్రమా
కురుకుల సరసీ రాజహంసమా జయీభవ విజయీభవ
ధన్యగాంధారి గర్భశుక్తి ముక్తాఫలా
మాన్య ధృతరాష్ట్ర తిమిరినయన తేజఃఫలా
దిగ్గజ కుంభ విదారణచణ శతసోదర వపివేష్టితా ॥జయీ॥
చతుర్దశ భువన చమూ నిర్దళన చటుల భుజార్గళ శోభితా ॥జయీ॥
కవిగాయక నటవైతాళిక సంస్తూయమాన విభవాభరణా
నిఖిలరాజన్యమకుట మణి ఘృణీ నీరాజిత మంగళ చరణా
మేరు శిఖరి శిఖరాయమాణ గంభీరగుణ మానధనా
క్షీర పయోధి తరంగ విమల విస్ఫారయశోధన సుయోధనా
జగనొబ్బ గండ జయహో గండరగండ జయహో
అహిరాజ కేతనా జయహో అశ్రిత పోషక జయహోజయహో జయహో

**చిట్టిచెల్లెలు** **ఆత్రేయ** **ఎస్.రాజేశ్వరరావు** **ఎస్పిబాలసుబ్రహ్మణ్యం&కోరస్**

డు : ఓ............పట్టాలి ఆరక దున్నాలి మెరక ఏళ్ళన్ని మళ్ళించి తడపగా
ఎత్తు పల్లాలు మాపేసి ఒకటిగా నిండుగా మెండుగా పండగా

MOHANPUBLICATIONS.COM

ఈనాడు నాటింది నారు రేపటికి ఔతుంది పైరు
ఆకలికి వారసులు కారెవ్వరు అందరము కావాలి శ్రమజీవులు
నాగేలు పడితేనే రైతు నేలంత అతగాడి సొత్తు
ఇవిదోపిడికి సోమరికితుదిరోజులు దేశసంపదనుపెంచాలి మనసాగులు

**బంగారుపిచిక** ఆరుద్ర కె.వి.మహదేవన్ఎస్.పి.బాలసుబ్రమణ్యం, వసంత

డు : మనసే గని - తరగని గని తగ్గని - గని
పనిలో పని- తెలపని ఇది తప్పని- పని
చ1) : వలపను మాటలోన ముందే వుందివల
కలవారి కావ్యములో తొలి పలుకే కల
వలలో పడితిని- కలలే కంటిని కలలో నవాబైతిని.... ॥మనసే॥
చ2) : నవ్వగ మోములోన - దొరుకుతుంది వగ
తిన్నగ చూస్తేనే - మెరుస్తుంది నగ
వగలే దోచాను -నగలే చేశాను- జగమే జిగేల్ మన్నది- ॥మనసే॥
చ3) : చక్కెర మోవిలోన- వేశావొక ఎర చక్కని కౌగిలిలో - కలదు ఒక గిలి
ఎరకే పడినాను- గిలిగిలి కోరాను కౌగిలి ఘెరావ్ చేసెను.... ॥మనసే॥

**అమాయకురాలు** కొసరాజు ఎస్.రాజేశ్వరరావు ఎస్.పి.బాలసుబ్రమణ్యం,బృందం

డు : ఓ దేవా ఆనందరావా వందిమాగధుల బోధలనుండి బైటపడి
ఈ కష్టజీవుల గోడు వినిపించుకోవయ్యా....
బృందం: గుళ్ళో దేవుడు కళ్ళుమూసుకొని కూర్చుని వుంటే ఏముంది
భక్తులు చేసే పాపాలకు యిక హద్దూ పద్దూలేకుంది ॥గుళ్ళో॥
కష్టపడి రోజంతా పనిచేయడం మావంతు
క్లబ్బుల్లో తాగి తందనాలాడడం మీవంతు ఇదేనా న్యాయం?
రాబందుల్లా మీదఖారులు రక్తం పీలుస్తున్నారు
కడుపులుగొట్టీ గుంటనక్కలై కమీషన్లుతీస్తున్నారు ॥భక్తులు॥
నోరూ వాయీలేని పశువులము కాము
ఉడుకు నెత్తురువున్న మనుషులం మేము
ఇన్నాళ్ళు ఏలాగో ఓర్చుకున్నాము
ఇక మీ పప్పులుడకవని చెబుతున్నాము
లేనివాళ్ళ యీ ఆకలిచిచ్చు రేగిందంటే తిప్పలు తెచ్చు
కపట భక్తులా గెంటకపోతె మూలవిరాట్టుకే మోసం వచ్చు ॥భక్తులు॥

**శ్రీ శ్రీ శ్రీ మర్యాదరామన్న** వీటూరి- ఎస్.పి.కోదండపాణి- ఎస్.పి.బాలసుబ్రమణ్యం,పి.సుశీల

మె : విశ్వమ్ముకంటెను విపులమైనది ఏది?
డు : దరిలేని -సిరిలేని తల్లిప్రేమ





మె : కడలి కంటెను లోతుకలిగినది ఏది?
డు : కనరాని కనలేని కాంతమనసు
మె : ప్రాణాలతో నుంచి పరిమార్చునది ఏది?
డు : సెగలేని పొగరాని తగని చింత
మె : నరకమ్ములో కూడ నవ్వించునది ఏది?
డు : అరుదైన వెలలేని ఆత్మతృప్తి
మె : ధరణి కీర్తికి మూలము?
డు : త్యాగమొకటె
మె : స్వర్గమును చేర్చు మార్గము?
డు : సత్యమొకటె
మె : నిలచు గర్వము?
డు : తన్నుతా తెలియు వరకె
మె : యిన్ని ప్రశ్నలు
డు : నీదు ప్రాణేశు కొరకె

**మానాన్న నిర్దోషి** పెండ్యాల ఎస్.పి.బాలసుబ్రమణ్యం,ఎస్.జానకి

మె : ఏమండి అబ్బాయిగారు ఏమండి అబ్బాయిగారు ఎలా వున్నారు
ఎలా వున్నారు
డు : కలత నిదురాయె కనులు బరువాయె
మేను సగమాయె తేనె వెగటాయె
ఏముంది అమ్మాయిగారు ఇలా వున్నాము ఇలా వున్నాము
మె : కన్నియ రూపం దాచాలనీ నీ కనులు బరువాయె నేమో
నేను సగమై నిండాలనీ నీ మేను సగమాయె నేమో
నీ మేను సగమాయె నేమో ॥ఏమండి॥
డు : రేయి పగలాయె లేని దిగులాయె
మనసు ఓ యమ్మో మాట వినదాయె
మె : చెలియ కౌగిట చేరాలనీ కలవరించిందీ నీ మనసు
దోర సొగసున దోచాలనీ
దారి కాచింది నీ వయసు- దారి కాచింది నీ వయసు ॥ఏమండి॥

**ప్రేమజీవులు** సి.నారాయణరెడ్డి విజయా కృష్ణమూర్తి ఎస్.పి.బాలసుబ్రమణ్యం

డు : ఇది ఎన్నడు వీడని- కౌగిలి మన ఎదలను కలిపిన రాతిరి
విరబూసెను నేడే అనురాగం - కరుణించెను తానె ఆ దైవం
చ1) : కలువల మించిన నీ కనులు- చిలికెను నాలో వెన్నెలలు
చిగురుల మించిన నీ తనువు- చిందెను నాలో నవ మధువు

MOHANPUBLICATIONS.COM

ఆధ్యాత్మిక జ్యోతిష, వాస్తు, వైద్య, మంత్రశాస్త్రాది గ్రంథములకొరకు....





అందాలన్నీ నీవేలే- అనుభవమంతా నాదేలే
చ2) : కోవెల గంటల నాదంలో- జీవనరాగంవిందాము
తీరని వలపుల ఊయెలలో- తీయని కలలే కందాము
ఒకరికి ఒకరు నీడగా- ఉందాము దైవం తోడుగా

**కిలాడీ సింగన్న** కొసరాజు కోదండపాణి ఎస్.పి.బాలసుబ్రమణ్యం,

డు : ముంత కింద పప్పూ ఎలావుందో చెప్పూ
ఉప్పూకారం కలిపిన బలే శనగ పప్పూ... ॥ముంతకింద॥
అమ్మాయిలు పొట్లాలకు ఎగబడతారూ
అబ్బాయిలు క్యూలోనే నిలబడతారూ- అవును ॥అమ్మా॥
ఆకలి దప్పులు తీర్చే మహిమ వుంది దీనికి
పొద్దుగూకితే గిరాకి అవసరమిది అందరికీ- య్యా హైయ్యా ॥ముంత॥
పకోడీలు దీనిముందు జలాదూరూ పీచుమిఠాయి దీనిపక్కన
బేజారూ- ఆవో ఆవో
ఘుంఘుంమ్మని- ఘుమాయించు కోహినూరు పప్పు ॥ఘుంఘుం॥
ఒక్కసారి రుచిచూస్తే వదులు నోటి తుప్పూ
వదులు నోటి తుప్పూ ॥ముంత॥
దార్ని బోయేవాళ్లనైనా తమాషాగ కొనిపిస్తది
మహా మహా వాళ్లచేత మంచినీళ్ళు తాగిస్తది
అందుబాటులో సరుకు కారు
చౌకగా దొరుకు- ఆ రండి బాబూ ॥అందు॥
మార్కెట్లో ఏ రిమార్కు రానేలే దింతవరకు ॥ముంత॥

**నాటకాలరాయుడు** జి.కె.వెంకటేష్ ఆత్రేయ ఎస్.పి.బాలసుబ్రమణ్యం

డు : ఇదీ జీవితమురా ఇదే దాని కతరా తంటాల బ్రహ్మయ్యా
తకరార్లు ఇవిరా ఓ బుచ్చిబాబూ అరె ఓ పిచ్చిబాబు
తలరాత ఒకే తికమక మకతిక ముఖముఖానికి రకరకాలుగా
తికమక- మకతిక- తికమక ॥ఓ బుచ్చి॥
చ1) : బడా యాక్టరు అవుతానంటూ బడాయి కొట్టీ వచ్చావు
భలే భలేరా భలే భలేరా కొళాయిదగ్గర అంట్లే తోమేవు
చివరకు అంట్లే తోమేవూ ఓ అబ్బాయి ఏ పనికైనా పిట్టు నువు పిట్టు
తోముతోము తోము తోము తకతోం ॥ఓ బుచ్చి॥
చ2) : ప్రపంచమే ఒక నాటకరంగం కదిలిస్తే చదరంగం
నవాబు వేషం వేసేవాడు జవాను పని చేస్తాడు



చివరకు గరీబుగా ఛస్తాడు ఓ అబ్బాయి
కళా జీవితం లక్కు ఒక ట్రిక్కు ఒకరికి లక్కు ఒకరికి ట్రిక్కు
లక్కు ట్రిక్కు ట్రిక్కు లక్కు ॥ఓ బుచ్చి॥
చ3) : ఒకడి ఆకలికి అంబలినీళ్ళు ఒకడికి పాలూ పళ్ళూభలే భలేరా
భలే భలేరా దగాల దేవుడు బాగా పంచావు కోతికి బాబనిపించావు
ఓ బ్రహ్మయ్యా నీ లీలలే గడబిడ ఎడ పెడ
నీ గడా బిడ మా కెడా పెడా గడబిడ ఎడపెడ గడబిడ ॥ఓ బుచ్చి॥

**నాటకాలరాయుడు** ఆత్రేయ జి.కె.వెంకటేష్ ఎస్.పి.బాలసుబ్రమణ్యం, పి.సుశీల

మె : చిన్నవాడ వన్నెకాడ అన్నెము పున్నెము ఎరుగనోడా
నిన్నడగనా ఒక మాట పిల్లగాడా ॥చిన్న॥
పువ్వు తీగ మొగ్గ తొడిగి పొంగి పోవుటెప్పుడు
డు : పొందికైన పందిరితో పొత్తు కుదిరినప్పుడు
మె : చలువల జాబిలీ చక్కలిగింతకు కలువకన్నె గుండెలో
ఏలవలపుచప్పుడు ఏల ఏల ఏల...
డు : ఏమో ఏమో ఏమో ॥చిన్న॥
మె : మనిషిని మనిషిని కలుపుకున్నదేమిటి
డు : మరువలేని తిరుగులేని మంచి మనసు ఒక్కటి
మె : పగలుకు రేయిలా వెలుగుకు నీడలా
పరుగుతీయు పరువానికి ఏది నేస్తము ఏది ఏది ఏది
డు : ఏదో ఏదో ఏదో ॥చిన్న॥
మె : తేనెకన్న తీయనైన బాధ ఏమిటి
డు : అంది అందకాడించే ఆశలేమరి
మె : నిన్నదాక నేను నేనే నువ్వు నువ్వే నేటినుండి నువ్వె నేను నేనే నువ్వు
నువ్వు నువ్వు నువ్వే
డు : నేనా నేనా నేనా?

**సంసారం- సాగరం** ఎస్.పి.బాలసుబ్రమణ్యం

డు : లక లక చెంచుక బరణిక టాంటూం టుపాకి టస్కు- టుష్ పడిపోవే..
ఆఁ... లక లక చెంచుక బరణిక టాంటూం టుపాకి టస్కు టుష్
ఆజా బేటా ఓ మేరె రాజా బేటా ఆజా బేటా ఓ మేరె రాజా బేటా
చింతలు గింతలు జాంతనై కేరింతలు కొడుతూ నవ్వేసెయ్
నవ్వే మనిషికి ముద్దు- కానీ నవ్వులపాలు కావద్దు ॥ఆజా॥
బాబ్లూ బుజ్లూ, రామ్లూ, సోమ్లూ బాబ్లూ బుజ్లూ రామ్లూ, సోమ్లూ
అడిగేదానికి నేనడిగేదానికి జవాబు చెవుతారా? చెవుతారా? ఓ...

MOHANPUBLICATIONS.COM

మోహన్ పబ్లికేషన్స్, కోటగుమ్మం,రాజమండ్రి -1.

ఆధ్యాత్మిక జ్యోతిష, వాస్తు, వైద్య, మంత్రశాస్త్రాది గ్రంథములకొరకు....



కాయకాని కాయేదీ?.... కాయకాని కాయేదీ? మొట్టికాయ
రాయికాని రాయేదీ? సొరాయి
పోబే చిమ్టా... రాయికాని రాయేదీ? పావురాయి
బొమ్మకాని బొమ్మేదీ...బొమ్మకాని బొమ్మేదీ? కనుబొమ్మ
మామకాని మామేడీ? మామకాని మామేడీ? చందమామ
కాదు కాబూలీ మామ శహభాష్
మొట్టికాయ, పావురాయి, కనుబొమ్మ, చందమామ ఆ౦అహ
మొట్టికాయలుతినకుండా- పావురాయిలా శాంతంగా
కంటికి కనుబొమ్మలా మచ్చలేని చందమామలా
ఏమున్నా లేకున్నా- నవ్వుతూ ఉండాలి
నవ్వే మనిషికి ముద్దుకాని - నవ్వులపాలు కావద్దు ॥ఆజా బేటా॥
మామా వడ్డీలమామా ఓ మామా కాబూలామామా
మేము ఆడిగేస్తాం చెప్తావా? ఓ అడగండి
చూస్తుందికానీ- చెప్పలేనిదేదీ?
చెపుతుంది కానీ - చూడలేనిదేదీ? చెప్పు చూద్దాం ?
చూసినా చెప్పలేంది- కన్ను
చెప్పినా చూడలేంది నోరు
తీసేస్తే పోతుంది- తెల్లారితే వస్తుంది
తీసేస్తే పోతుంది- తెల్లారితే వస్తుంది ఏమిటది? ఏంటది?
ఆ...మీసం
చీకట్లో ఒంటరిగా చప్పుడుచేయకుండ వస్తుంది
చల్లచల్లగా మెలమెల్లగా జారుకుంటుంది ఏమిటది?
చీకట్లో ఒంటరిగా చప్పుడుచేయకుండ వస్తుంది
చల్లచల్లగా మెలమెల్లగా జారుకుంటుంది ఏమిటది?
మ్యావ్- బిల్లి కాదు- జాబిల్లి
ఆ-జావ్ బిల్లి కాదు - జాబిల్లి
హాయ్- అల్లా ॥లకలక॥

**తాతమ్మకల** ఎస్.రాజేశ్వరరావు ఎస్పిబాలసుబ్రహ్మణ్యం&పార్టీ

డు : ఏయ్ మనిషీ- ఏ హేయ్ మనిషీ ఏయ్ మనిషీ- ఏహే మనిషీ
మరచిపో నువ్వు ఒక మనిషివనీ మరచిపో నువ్వు ఒక మనిషివనీ
అను...అను...అనుక్షణం
హరేరామ హరేకృష్ణ హరేరామ హరేకృష్ణ ॥హరే॥
చ1) : గుళ్ళోపెట్టి దేవునికే నామమేశావ్



పార్టీలుకట్టి నమ్మినోళ్ళ కొంపదీశావ్ ॥గుళ్ళో॥
గద్దెలెక్కి లంచాలే తెగ గుంజావ్ బుద్ధి గడ్డితిని దేశాన్నే దిగమింగావ్
జానెడంత పొట్టకొరకు చచ్చేటంత పెనుగులాట
తొక్కులాట తోపులాట కుమ్ములాట గుద్దులాట
ఆడేగుండె ఆగిందంటే- ఆఖరికీ అరడుగులే బేటా ॥హరే॥
చ2) : అయ్యేమొ ఆఫీసు ఫైళ్ళపాలు అమ్మేమో లేడీసు క్లబ్బులపాలు
ఉన్నకాస్త ఆస్తేమో అప్పుపాలు కన్నబిడ్డలేమో బజారుపాలు
అమ్మలేదు అయ్యలేదు పిల్లలేదు పీచులేదు
కొంపలేదు గోడులేదు నీదన్నది ఏదీలేదు
ఇహములేదు పరములేదు ఎవరికివారే యమునాతీరే
ఏయ్ మనిషి ఏహేయ్ మనిషీ అను అనూ అనుక్షణం
హరే రామ హరేకృష్ణ హరేరామ హరేకృష్ణ ॥హరే॥
సంపాదన చాలక వక ఏడుపు-
పన్నులూ కట్టలేక వక ఏడుపూ ॥సంపా॥
ఖర్చులూ తగ్గించలేక వక ఏడుపూ వెరశి నీబ్రతుకంతా వకే ఏడుపూ
జ్ఞానపత్రి దమ్ముకొట్టి గుండెనిండ గుక్కపట్టి
నేలవిడిచి పైకి పైకి తేలితేలిపోతుంటే
ఇంద్రలోకం చంద్రలోకం కంటిముందె కనపడతాయ్ భాయీ
ఏయ్ మనిషి ఏహే మనిషీ అను అను అనుక్షణం ॥హరే॥

**మరోప్రపంచం** శ్రీశ్రీ కె.వి.మహదేవన్ ఎస్.పి.బాలసుబ్రమణ్యం, యస్.జానకి

డు : ఇదుగో ఇదుగో ప్రపంచం ఇది ఎంతో వింత ప్రపంచం
మనిషికోసమై మనిషే చేసిన మహామంచి ప్రపంచం- ఒహొహొయ్
మాయదారి- ప్రపంచం
చ1) : కలిసి మెలసి మనిషీ పశువూ సావాసం చేసేలోకం
కళ్ళుమూసి తెరిచేలోగా జనాభాలు పెరిగేలోకం
పాపాయికి పాలో అంటే పాపానికి లాగే లోకం
రూపాయలు వెదకాలంటూ దీపాలను ఆర్పేలోకం
చిరిగిన విస్తరి మెతుకులతో అతుకుల బొంతల బ్రతుకులతో
పేదలకోసం ధనికులు కట్టిన మహామంచి ప్రపంచం ॥ఇదిగో॥
చ2) : ప్రాజెక్టుల వాగ్దానాలు మిగిలేవేపునాదిరాళ్ళు
అభయానికి ఎత్తిన చెయ్యి అందరికీ నెత్తిన చెయ్యి
ధరించేది కాషాయం దూరేదే కల్లుదుకాణం
జపించేది తారక మంత్రం పీల్చేదే పేదల రక్తం

MOHANPUBLICATIONS.COM

మోహన్ పబ్లికేషన్స్, కోటగుమ్మం,రాజమండ్రి -1.

ఆధ్యాత్మిక జ్యోతిష, వాస్తు, వైద్య, మంత్రశాస్త్రాది గ్రంథములకొరకు....



ప్రజలాశించిన సురలోకం ప్రభువులు తెచ్చిన యమలోకం
మన గాంధీజీ కమ్మని కలలే మసిచేసిన ప్రపంచం- ఒహోహోయ్
మాయదారి ప్రపంచం- ॥ఇదిగో॥
చ3) : పదవులకై ఒడిపిల్లలనే భస్మాసురులను చేసేలోకం
పంతానికి తమ సంపదనే పాడుపెట్టి మురిసే లోకం
శ్రమజీవుల వ్యవసాయంతో సోమరులే బలిసే లోకం
ధనరాసుల గుణకారంతో దారిద్ర్యం పెరిగే లోకం
ఆకసమంటే మేడలతో ఆకలిమంటల పీడలతో
ఇది ధనికులకోసం పేదలు కట్టిన
మహామంచి ప్రపంచం- ఒహోహోయ్ మాయదారి ప్రపంచం॥ఇదిగో॥

**అమ్మాయిల శపథం** ఆత్రేయ విజయభాస్కర్ ఎస్.పి.బాలసుబ్రమణ్యం, పి.సుశీల

డు : నా వయసు ఉరికినది నీ మనసు మురిసినది
సొగసు పిలిచినది ఓ.... బిగువు సడలినది ॥నావయసు॥
డు : పెదవులు అదిరి మధువులు వూరి వదలకుమా అని బ్రతిమాలినవి
మె : ఈ పైరగాలి ఈ పూలతావి పొదచాటుకు
పో పొమ్మని తరిమిందిరా ...రా ॥నా వయసు॥
మె : నిగ్గులు తేలిన బుగ్గల గిన్నెలు నీ ముద్దులతో నిండాలన్నవి
డు : నీ కళ్ళలోని ఈ కైపులన్నీ కుతితీరగా మతిపోవగా
నను దోచుకోనీ ॥నా వయసు॥
డు : ఊపిరిఆడని బిగి కౌగిలిలో గుండెలు రెండూ వుండాలన్నవి
మె : నీ ప్రేమకాచే నీ రెండలోన
పరువాలను ప్రణయాలను పండించుకోనీ ॥నా వయసు॥

**లవ్ ఇన్ ఆంధ్రా** దాశరథి సత్యం ఎస్.పి.బాలసుబ్రమణ్యం,యస్.జానకి

డు : లవ్ ఇన్ ఆంధ్ర బలే సరదా లవ్ ఇన్ ఆంధ్ర బలే సరదా
We are Love Birds We are Young ones come on Love in Andhra,
Lovely Andhra
డు : ఇమాం పసందు మామిడిపండ్లు తీపి తీపి
అనాబుషాహి ద్రాక్షపండ్లు ఏమికైపు కైపు ॥లవ్ఇన్॥
డు : వడ్లమూడి నారింజ పులుపు తీపికోనసీమ ఆవకాయ ఘాటు ఘాటు
పల్నాటిసీమ గోంగూర ఏమి హాటుహాటు వన్నెలాడిప్రక్కనుంటె యెంత
Happy Happy Love in

**చలాకిరాణి కిలాడి రాజా** దాశరథి సత్యం ఎస్.పి.బాలసుబ్రమణ్యం

డు : భలే కుబ్జ దానా హుషారైన జాణా



నీ వాడి చూపులలోన నే వోడి పోయానే
చ1) : మొగ్గలాంటి నీ బుగ్గ రమ్మన్నది మనసార కసిదీర ఇమ్మన్నది
ఈ అలకెందుకే నన్ను ఊరించకే నీవే చలాకి రాణీ నేనే కిలాడి రాజా
కలవాలి నీవూనేనూ గెలవాలి లోకాలు ॥బలే॥
చ2) : బింకాలు బిడియాలు- ఇంకెందుకే
అహ పంతాలు- చాలించి ప్రేమించవే
నీ అందాల మోము- నా కందించవే
ఈ యేకాంత వేళ వృథా సేయనేల
నీతీపి కౌగిలిలోన నే సోలి పోవాలి ॥బలే॥

**చిల్లరకొట్టు చిట్టెమ్మ** దాసంగోపాలకృష్ణ రమేష్‌నాయుడు ఎస్.పి.బాలసుబ్రమణ్యం, జానకి

డు : సువ్వీ కస్తూరి రంగ.... సువ్వీ కావేటి రంగ...
సువ్వీ రామాభిరామ... సువ్విలాలి....
చ1) : నంగి నంగి నను తొంగి చూచెను కొంగుపట్టుకుని లాగెనుగా
జల్ చెంగున ఎమునకు సాగెనుగా.. ॥సువ్వీ॥
చ2) : అల్లా వనమున కొల్లలుగా వున్నగొల్లభామలను గూడితినీ
నే గొల్ల భామనై ఆడితిని.... సువ్వీ॥
చ3) : అర్ధరేతిరి నిద్దురలోన ముద్దుల ముద్దర వోయమ్మ
అబ్బ అద్దినుట్టుందే వోయమ్మా... ॥సువ్వీ॥

**చిల్లరకొట్టు చిట్టెమ్మ** దాసంగోపాలకృష్ణ రమేష్‌నాయుడు ఎస్.పి.బాలసుబ్రమణ్యం & పార్టీ

డు : చూడు పిన్నమ్మా పాడుపిల్లడు పైన పైన పడతనంటడు...
చ1) : బిందెతోటి నీళ్ళకెడితే.... సందుకాచి సైగ సేత్తడు
బాటలేగా వస్తవుంటే అమ్మా ఈలవేసి గోలసేస్తడు
యింటిచుట్టు తిరుగుతుంటడూ....
చ2) : సందమామా క్రిందినేను తడికచాటు చేసుకొని
తలకిస్నానం చేస్తాఉంటే... అమ్మాసేత్తా ఉంటే ఛీపాడు
గోడ ఎక్కీసూత్తాఉంటాడు-గొప్పచిక్కులు పెడతా ఉంటాడు
చ3) : పందిరిమంచం పైన నేను పండుకొంటె పాడు పిల్లడు
పిల్లిలాగా అమ్మ పిల్లిలాగా మెల్లగొచ్చి బుగ్గగిల్లి పోతవుంటాడు॥చూడు॥

**చిల్లరకొట్టు చిట్టెమ్మ** సి.నారాయణరెడ్డి రమేష్‌నాయుడు ఎస్.పి.బాలసుబ్రమణ్యం,& పార్టీ

డు : తాడిసెట్టూ తల్లికాదు... తాగినోడు మొగుడుకాదు
ఈత చెట్టు ఇల్లుకాదు ఇవ్వనోడు దేవుడుకాదు... ఓ గువ్వల సెన్నా
నా మాట యేదమంత్రం... నా మనసు రాజమంత్రం...
చ1) : కాఫీ వచ్చింది... కల్లు యిలువ తగ్గింది

MOHANPUBLICATIONS.COM

మోహన్ పబ్లికేషన్స్, కోటగుమ్మం,రాజమండ్రి -1.

ఆధ్యాత్మిక జ్యోతిష, వాస్తు, వైద్య, మంత్రశాస్త్రాది గ్రంథములకొరకు....





సిగరెట్టొచ్చింది - పొగసుట్ట కంపుకొట్టింది
పాలకోవా పుట్టింది... జీళ్ళబేరం సచ్చింది
దానికది, దీనికిది దేనికది అయితే
ఏం చేద్దామురా పొట్టి... ఏద్దాము ఇంకో లొట్టీ... ॥తాడి॥

చ2) : ఆకులేని అడివిలోన - తోకలేని కాకి పుట్టెరా
తోకలేని కాకి కడుపున ఈకలేని కోకిల పుట్టెరా
కోకిలమ్మ గూటిలోన- కూతలేని కాకి పుట్టెరా
దానికిది దీనికది దేనికది పుడితే
ఏం చేద్దామురా పొట్టి... ఏద్దాము ఇంకో లొట్టి....

**భైరవద్వీపం** — ఎస్పిబాలసుబ్రమణ్యం

డు : శ్రీ తుంబుర నారద గానామృతంస్వరరాగ రసభావ తాళాన్వితం
సంగీతామృతపానం- ఇది స్వర సుర జగతీ సోపానం
శివుని రూపాలు భువికి దీపాలు స్వరం పదం ఇహం పరం కలిపిన

చ1) : సప్త వర్ణముల మాతృకగా సప్త వర్ణముల డోలికగా
ఏడు రంగులే తురగములై శ్వేత వర్ణరవి కిరణములై ॥శ్రీతుంబుర॥

చ2) : సంగీతారంభ సరస హేరంబ స్వర పూజలతో షడమే
శంభో కైలాస శైలూషికా నాట్య నందిత స్వరనంది రిషభమే
మురళి వనాంతాల విరియు వసంతాల
చివురించు మోహన గాంధారమే మోక్ష లక్ష్మీదేవి గోపుర శిఖరాన
కలశము హిందోళ మధ్యమమే
సరస్వతి రాగాల కుహు కుహు గీతాలు పలికిన కోయిల పంచమమే
వానజల్లుల వేళ ఆ చక్రవాకాన హర్షాతిరేకాలు దైవతమే
కల్యాణి సీతమ్మ కల్యాణ రామయ్య
కల పదముగ పాడే విషాదమే ॥శ్రీతుంబుర॥

**ప్రతీకారం** — సత్యం — ఎస్పిబాలసుబ్రమణ్యం

డు : ఇది నీదేశం - ఇది నీకోసం ఇదే మహాత్ముల సందేశం
ఇదే యువకులకు ఆదేశం త్యాగధనులు వెలుగొందిన దేశం
త్యాగధనులు వెలుగొందిన దేశం రుధిర జ్వాలలే రేగిన దేశం
మారణహోమం- మాయాలంటూ శాంతి గీతమే పాడిన దేశం- ॥ఇది

చ1) : దురాచార సంకెళ్ళు ఛేదించి వెలిగే వీరేశలింగం
మట్టికాదు దేశం మానవులని పాడె గురజాడ కంఠం
ఆంధ్ర పౌరుషం- అగ్నిగోళమని ఘర్జించెను మన ఆంధ్రకేసరీ ॥ఇది॥



చ2) : దున్నేవారికే భూమి హక్కనీ రైతులేక రాజ్యమ్మే లేదనీ
పల్లెప్రగతి- భారతి వెలుగనీ పలికినాడు మన రైతులరంగా- ॥ఇది॥
తన రామదండుతో దొరల నెదిరించాడు
తన వాక్కుతో విప్లవజ్వాల రేపాడు
ఆంధ్రరాష్ట్రానికై కలలు గన్నాడు కలలోనే తాను కన్నుమూశాడు
ఆంధ్రరత్నా- నీకుజోహార్ అమరవీరా నీకు జోహార్- ॥ఇది॥

చ3) : ఖడ్గతిక్కన కవి తిక్కన్నల కవిని తరించినది యీ సీమా
కవి కోకిలలూ ఘన ఏ.సీ లతో పరవశించినా సింహపురమ్మిది ॥ఇది॥

చ4) : తనజాతి ఏకమై నిలవాలని తనవారికొక రాష్ట్ర మివ్వాలనీ
ప్రాయోపవేశాన ప్రాణమర్పించీ ఆత్మాహుతిని జేసె శ్రీరాములు
అమరజీవీ- నీకు జోహార్ ఆంధ్రవీరా నీకు జోహార్ ॥ఇది॥

చ5) : మన నాయకుల మహోపదేశం మరువకండి మీరు
శాంతీ, సహనం, సమతాభావం పెంచుకోండి మీరు
నేటి యువకులే భావినేతలై జాతి గౌరవం నిలపండి ॥ఇది॥

**ప్రతీకారం** — సత్యం — ఎస్పిబాలసుబ్రమణ్యం

డు : నారీ- రసమాధురీ- లహరీ
అనురాగ వల్లరి- ఆనంద ఝురి... ॥నారీ॥
శరద్రాత్రిలో - చంద్రకాంతిలో విరహములోనే పరవశించగా
సుమశరుడే- సారించిన నారి వాలుకనుల వయ్యారీ.... ॥నారీ॥
అందాలన్నీ- విందులుసేయ అందెల రవళీ- సందడిసేయ
వనమయూరిలా- నాట్యమాడగా జగతి నిండహోయీ.... ॥నారీ॥

**మూగప్రేమ** — ఆత్రేయ — చక్రవర్తి — ఎస్.పి.బాలసుబ్రమణ్యం, పి.సుశీల

డు : ఈ సంధ్యలో కెంజాయలో చిరుగాలుల కెరటాలలో
ఏమల్లి మరులెల్ల ఏగబోసెనో ఏరాజు ఎదలోతు చవిచూసెనో
ఈ మేఘ మే రాగ స్వరమో ఆ రాగ మేమూగ పదమో
ఈ చెంగు ఏ వయసు పొంగో ఆ పొంగు ఆపేది ఎవరో
ఎవరో అది ఎవరో రెప రెప పులకించి ఒక కన్నె మనసు
పలికింది తొలితీపి పలుకు చిలికింది అది లేత కవిత
పొదిగింది తనలోని మమత మదిలో మమతలో
రిమ జిమ రిమ జిమ ॥ఈ సంధ్య॥
నా కళ్ళలో ఇల్లరికము నా గుండెలో రాచరికము
నీదేను నీదేను నిజము నే నుండు నీలోన
సగము, సగమె జగముగా కల కల కల కిల కిల కిల ॥ ఈసంధ్య॥

మోహన్ పబ్లికేషన్స్, కోటగుమ్మం,రాజమండ్రి -1.

MOHANPUBLICATIONS.COM

ఆధ్యాత్మిక జ్యోతిష, వాస్తు, వైద్య, మంత్రశాస్త్రాది గ్రంథములకొరకు....



**మూగప్రేమ**   **ఆత్రేయ**   **చక్రవర్తి**   **ఎస్.పి.బాలసుబ్రమణ్యం, పి.సుశీల**

మె : వెయ్ వెయ్ వెయ్ చేతిలోన చెయివెయ్
చెయ్ చెయ్ చెయ్ రేయి పగలు ఒకటి చెయ్
నువ్వు నేను వున్నన్నాళ్ళు నిన్నలన్నీ రేపుచెయ్ ॥వెయ్॥

డు : వెయ్ వెయ్ వెయ్ వెయ్ కాలిమీద కాలువెయ్
కన్నె సొమ్ము కట్నంచెయ్ ఉన్నన్నాళ్ళు
వూపిరాడని కాపురాన ఊపివెయ్
నీ కోడె ప్రాయాన- నీ కొంటె గారాన
నే నోడిపోవాలి- నిను గెలుచుకోవాలి
పరవళ్ళ పరువాన పంతాన నిలవేసి
బిగి కౌగిలింతలో పగ తీర్చుకోవాలి ॥వెయ్॥

మె : తొలిమోజు మొగ్గతో ప్రతిరోజు పుట్టాలి
నులి వెచ్చనీ రేయి పెనవేసుకోవాలి

డు : తొలిముద్దు ముద్రతో ప్రతిపొద్దు పూయాలి
పురివిప్పి సరికొత్త ప్రణయాలె విరియాలి ॥వెయ్॥

**చదువు- సంస్కారం**   **రాజశ్రీ**   **రమేష్‌నాయుడు**   **ఎస్.పి.బాలసుబ్రమణ్యం**

డు : ఆగండీ ఆగండి మన సంస్కృతికే ఇది మచ్చండీ
దేశానికి వెన్నెముకలయిన-మన విద్యార్థులకిది తగదండీ తగదండీ
ఆడపిల్లలను తోబుట్టువులా- అభిమానంతో చూడండీ

చ1) : ఎవరి చెల్లినో అల్లరిచేసి- ఆనందించావారోజు
నీ చెల్లినే అల్లరిచేసి- బాధపడేవూ ఈ రోజు
చదువు- సంస్కారం- ప్రతి మనిషికీ అవసరం
రెండూ నిండుగ ఉంటేనే- పురోగమించును సమాజం

చ2) : స్వలాభానికై స్వార్థనాయకులు చెప్పే మాటలు వినకండీ
ఉద్రేకంలో మన సంపదను- మనమే కాల్చుట వలదండీ
చూశారా- చూశారా- ఈ దగాపడిన మనతమ్ముడు
అమానుషంగా అనామకంగా ప్రాణాలను కోల్పోయాడు
ఏదో ఏదో సాధిస్తాడని- ఎన్నో ఆశలు పెట్టుకుని
పగలూ- రేయీ కష్టపడి చదివించిందీ బిడ్డను
ఈ తల్లి గోడు వినువారెవరు? మీరా? మీరా? ఆనాయకులా? ఎవరు

చ3) : మనం ఎవరిమో తెలుసుకుని మన బాధ్యత గుర్తుంచుకొని
కన్నవారి బంగారు కలలకూ రూపం దిద్దాలీ
మనను కన్నదేశాన్ని సౌభాగ్యంతో తీర్చిదిద్దాలీ



చదువూ సంస్కారం ప్రతి మనిషికీ అవసరం
రెండూ నిండుగ వుంటేనే- పురోగమించును సమాజం

**చదువు- సంస్కారం**   **సి.నారాయణరెడ్డి**   **ఎస్.పి.బాలసుబ్రమణ్యం, పి.సుశీల**

మె : వద్దూ వద్దు పెళ్ళొద్దు- నీతో నా పెళ్ళొద్దు
వద్దు వద్దు వద్దు వద్దు పెళ్ళొద్దు

డు : వద్దూ- వద్దు అనొద్దు- ఆ మాట నువ్వు అనొద్దు
వద్దు వద్దు వద్దు వద్దు అనొద్దు

మె : ఆc అంటే- ఊ అంటే ఆరా, తీస్తావు
ఏదొ ఏదొ ఏదొ సాకు చెప్పి సోదాచేస్తావు

డు : చట్టాలంటావు- దొంగను పట్టాలంటావు
పడుకున్నా- ఆ గొడవే పలవరిస్తూవుంటావు ॥వద్దువద్దు॥

డు : సూటిగా గుండెల్లో దూరి సోదాచేస్తాను
వాడి వాడి చూపులతో బేడీలు వేస్తాను
కౌగిలి చెరసాలలో నిన్ను, నిన్నే ఖైదీ చేస్తాను
కనీ వినీ యెరుగని కఠిన శిక్షవేస్తాను వద్దా... వద్దు ॥వద్దువద్దు॥

డు : ప్రేమంటే విలువైన జాతిరత్నంపెళ్ళంటే దాన్ని పొదిగే పసిడి వుంగరం
ఉంగరాన ఉంటేనే రతనానికి అందం ఇద్దరూ
ఒకటైతే, ఇద్దరూఒకటైతేనే హద్దులేని ఆనందంవద్దా వద్దు ॥వద్దువద్దు॥

మె : ఇద్దరమన్నది మనలో ఎపుడో రద్దయిపోయిందీ
అల్లరి మనసుల అల్లికలోనే పెళ్ళయిపోయిందీ
అందుకే- వద్దన్నానందుకే, వద్దన్నాగాని
అసలొద్దన్నానా ఈ నిమిషంలో పెళ్ళన్నా నే కాదంటానా

ఇద్దరు: వద్దు మనం అనొద్దు పెళ్ళొద్దనీ అనొద్దువద్దు వద్దు వద్దు వద్దు అనొద్దు

**భలే గూఢచారి**   **ఆరుద్ర**   **చక్రవర్తి**   **ఎస్.పి.బాలసుబ్రమణ్యం, పి.సుశీల**

డు : నీ వొళ్ళు నా వొళ్ళు తొక్కాలి పరవళ్ళు
నీ లాల కళ్ళల్లో ఊరాలి వువ్విళ్ళు
యీ ఎదలే మిసిమించాలి ఆహా మిలమిల మిలమిల మిలమిల

మె : నీ వొళ్ళు నా వొళ్ళు పరువాల పందిళ్ళు
ఊరించి తేలించే గారాల పొదరిళ్ళు
ఈ యదలే ఇకనవ్వాలి ఆహా కిలకిల- కిలకిల

డు : చూశాను నిన్ను కలలో పడినానే సొంపులవలతో
షోకిల్లా చిన్నదానా కరగాలే నువ్వు నాలో

మె : నీ మనసే వలచింది నా మనసే పిలిచింది కమ్మగ కమ్మగ

MOHANPUBLICATIONS.COM

మోహన్ పబ్లికేషన్స్, కోటగుమ్మం,రాజమండ్రి -1.

ఆధ్యాత్మిక జ్యోతిష, వాస్తు, వైద్య, మంత్రశాస్త్రాది గ్రంథములకొరకు....



అందాల పూల మాల హృదయాన దాచనేల
అల్లాడినాను చాలా ఇకపైనజాలమేలా
డు : నీ చేయీ నా చేయి పెనవేయి అమ్మాయి కమ్మగ కమ్మగ
దాచెయ్యకే అనురాగం- చూపించవేల ఆ స్వర్గం
మె : ప్రేమించినా నలుగురిలో ఆహచూస్తే సిగ్గేస్తాది
డు : మనసైతే తెరచాటు మనకుందే రావేమే కమ్మగ కమ్మగ

**భలేగూఢచారి ఆరుద్ర చక్రవర్తి ఎస్.పి.బాలసుబ్రమణ్యం, పి.సుశీల**

డు : లోకులంతా చూస్తారురా - నారాజాపోకిరీ పనులేచాలు చాలించరా
డు : చూడనీవే మనకేమిటే- నారాణిసొగసైన పరువాలన్నీ - దాచెయ్యకే
మె : నిన్ను కోరింది నా దోరవయసు నన్ను ఆపింది ఈ పాడు సిగ్గు
డు : వమ్ము కారాదు అర నిముషమైన రమ్ము కరగాలి కౌగిళ్ళ లోన
మె : సరాగాల ఊరించి తమి రేపకు
డు : విలాసాల వేళ వృధా చేయకు చూడు ఈ పూలు మనకొరకు పూచె
సోలి పోదాము విరిపాన్పు వీచె
మె : వలపు కెరటాలు నాలోన వేచె చిలిపి సరదాలు నన్ను ముంచివేసె
డు : సరే తేలి పోదాం తరంగాలపై
మె : ఎటో ఎగిరి పోదాం విహంగాలపై

**కాలంమారింది కొసరాజు ఎస్.రాజేశ్వరరావు- ఎస్.పి.బాలసుబ్రమణ్యం, ఎల్.ఆర్ ఈశ్వరి**

మె : ఏమిటయ్యా సరసాలు ఎందుకయ్యా జలసాలు
ఓ సోగ్గాడా ఆపవయ్యా నీ అల్లరి చిల్లర వేషాలు...
డు : ఏమిటి పిల్లా నా తప్పు ఔనో కాదో నువు చెప్పు
అదరగొట్టినా బెదరగొట్టినా వదలిపోదులే మనవలపు...
మె : ఒళ్ళు ముద్దగా తడిసిపోయి చలి చలిగా వున్నదిలే
యీ నీళ్ళలోన ఏముందో సిగ్గేస్తూ వున్నదిలే...
డు : అందులో మజా వున్నదిలే అనుభవించితే తెలుసునులే
నిండా మునిగిన వాళ్ళకు మనకు చలి ఏమున్నదిలే ॥ఏమిటయ్యా॥
మె : రంగులు మార్చే అబ్బాయిలు చదరంగపుటెత్తులు వేస్తారూ
మాయలు తెలియని అమ్మాయిలను మైకంలో ముంచేస్తారూ...
డు : ఆడవాళ్ళిలా అంటారు నాటకమాడుతూ వుంటారు...
సందుచూసుకొని ఎంతవాణ్ణైనా కొంగున ముడేసుకుంటారు ॥ఏమి॥
మె : అత్త కొడుకనీ అలుసిస్తే- యీ ఆగడమంతా ఏలా?
మావాళ్ళిప్పుడు చూశారంటే అబ్బో మిర్చిమసాలా-
డు : ఓ మామ కూతురమ్మా- అందాల ముద్దుగుమ్మా



మనకేనాడో వ్రాసినాడు ఆ మాయదారి బ్రహ్మ

**తులాభారం రాజశ్రీ సత్యం ఎస్.పి.బాలసుబ్రమణ్యం, పి.సుశీల**

మె : ఏవూరూ ఏ పేరూ ఏందెహె నీ కత చిన్నోడా
డు : నువ్వేడుంటే అది నావూరే నువ్వేదంటే అది నాపేరే
ఏ వూరో ఏపేరో ఎందుకు నీకెహె చినదానా
మె : అన్నెం పున్నెం తెలియదు నీ కని అనుకున్నా నొకనాడు
అన్నీ తెలిసిన గడసరి నువ్వని తెలిసెను నాకీనాడు
నాటకం ఆడేవులే- నా మనసంతా దోచేవులే-
డు : చిలిపిగ నవ్వే కాటుక కళ్ళూ చిలికెను వలపుల జల్లు
కులుకూ పలుకూ పొగరూ వగరూ
ముంగాళ్ళకు బంధాలూఉండనీ-నీగుండెల్లోఏడడుగులు నీతో నడవనీ
మె : పారే ఏరూ వేచే గాలి ఏమంటుందో చూడు
డు : నింగీ నేలా నిలిచేదాకా నువ్వే నాకు తోడు చేతితో చెయ్యి వెయ్యనీ
మె : ప్రతి పగలూ వెన్నెల చూడనీ

**తులాభారం ఆరుద్ర సత్యం ఎస్.పి.బాలసుబ్రమణ్యం,& కోరస్**

డు : చేరువలోనే దూరములేలా? రాధమ్మా నా చెంతరావేలనే
ఈ చింత నీ కోసమే
మె : దూరములోనే చేరువవుంది ఓ రాజా ఉన్నాను నీ నీడగా
ఉంటాను నీ తోడుగా
డు : విరహాలు నన్ను దహియించువేళ కురిపించవేల అనురాగ ధార
కులుకుల చినుకులె పన్నీటిజల్లు
మె : ఆనాటినుంచీ నీ దాననేగా ఈనాడు నీలో ఈ తొందరేలా
మనసున మమతలు నీ పూజకేలే

**భలేమోసగాడు శ్రీశ్రీ సత్యం ఎస్.పి.బాలసుబ్రమణ్యం, పి.సుశీల**

డు : ఈ హుషారులోఈ నిషాలలో ఇలా ఇలా మునిగిపోవనీ
కలలో అలనై తేలనీ
మె : ఈ హుషారులో ఈ షికారులో
ఇలా ఇలా కరిగిపోవనీయెదలో నిజమే తేలనీ
డు : నీ కన్నులలో ఏదో వింత మైకమూఆ మైకంలో దాగె వలపు లోకమూ
మె : నిజమని నమ్మనా కథయను కొందునా
డు : కథలుకాదు కలలుకాదు నీవు నేను వేరుకాదు
మె : విరితేనె ధారజాలువారు మాటలుఆ మాటలలో విరిసే వలపు తోటలు
డు : అవి మన సొంతము పద విహరింతము

MOHANPUBLICATIONS.COM

మోహన్ పబ్లికేషన్స్, కోటగుమ్మం,రాజమండ్రి -1.

ఆధ్యాత్మిక జ్యోతిష, వాస్తు, వైద్య, మంత్రశాస్త్రాది గ్రంథములకొరకు....



మె : తమాషాలు చాలు చాలు భలే మోసగాడివే

**కొరడారాణి** ఆరుద్ర సత్యం ఎస్.పి.బాలసుబ్రమణ్యం, ఎల్.ఆర్.ఈశ్వరి

డు : ఓ... కొమ్ములు తిరిగిన మిస్టరు నీ కొంటెతనాల టెంపరు
నా కులుకులుముందు ఆఖరు ఓ...మిస్టరు టెంపరు ఆఖరు ॥కొమ్ము॥
చ1) : నీవు పోకిరి- నేను టక్కరి నీటు గోటుల వాటమైనదీ రౌడీ సింగారీ
అల్లరి చిల్లర కేటుగాళ్ళను అల్లాడిస్తా కాచుకో... ॥కొమ్ము॥
చ2) : చాటు మాటుగా -చనువు దాచకు
మాటలోపల ... మనసుదాచకు వేష మెందుకురా
వేడి పఠాణి- గూడుపుఠాణి వెల్లడిచేస్తా- చూసుకో... ॥కొమ్ము॥

**ఏకవీర** సి.నారాయణరెడ్డి కె.వి.మహదేవన్ ఎస్.పి.బాలసుబ్రమణ్యం

డు : ఏపారిజాతమ్ములీయగలనో సఖీగిరి మల్లికలు తప్ప గరికపువ్వులు తప్ప
ఏ కానుకలను అందించగలనో చెలీ
గుండెలోతుల దాచుకున్న వలపులు తప్పజగతిపై నడయాడు చంచలా వల్లికా
తరుణి ఆకృతి దాల్చు శరబిందుచంద్రికా శరదిందు చంద్రికా

**ఏకవీర** సి.నారాయణరెడ్డి కె.వి.మహదేవన్ ఎస్.పి.బాలసుబ్రమణ్యం

డు : కలువపూల చెంతచేరి కైమోడుపు సేతును - నా
కలికి మిన్న కన్నులలో కలకలమని విరియాలని
మబ్బులతో ఒక్కమారు మనవిచేసికొందును నా
అంగన ఫాలాంగణమున ముంగురులై కదలాలని
చుక్కలతో ఒకసారి సూచింతును - నా ప్రేయసి
నల్లని వాల్జడ సందుల మల్లియలై మొలవాలని
పూర్ణసుధాకర బింబమ్మునకు వినతిసేతును - నా
పొలతికి ముఖబింబమై కళలు దిద్దుకోవాలని
ప్రకృతి ముందు చేతులెత్తి ప్రార్థింతును కడసారిగ- నా
రమణికి బదులుగ అకారం ధరియించాలని

**దేవుడే దిగివస్తే** దాసరథి సత్యం ఎస్.పి.బాలసుబ్రమణ్యం, పి.సుశీల

డు : లవ్ లవ్వంటే ప్రేమ లైఫ్ లైఫంటే జీవితం
ప్రేమించుటకే జీవించు జీవించుటకే ప్రేమించు
ఇది ప్రేమ తొలిపాఠము నేర్వాలి యువలోకము ॥లవ్॥
చ1) : ప్రేమయాత్రలో వెళుతూఉంటే ప్రమాదాలు వస్తాయి
సడన్ బ్రేకులే పడతాయి కంగారు పడ్డావా- ఈ పాఠాలు గోవిందా
డు : అపుడేం చేయ్యాలి
మె : పట్టు విడువకూడదు బెట్టుసడలకూడదు యిది ప్రేమ



మలి పాఠము నేర్వాలి యువలోకము ॥లవ్॥
డు : ప్రేమ అనేది ఎలాంటిదో ఈనాడె తెలిసిందిఅది నీవే నాకు నేర్పింది
నేనంటే నా ప్రేమంటే యికపైన చూపిస్తా
మె : ఏయ్ మీ నాన్న డు: యిపుడేం చెయ్యాలి
మె : ప్లేటు ఫిరాయించాలి ఫల్టీ కొట్టించాలి
యిది ప్రేమ తుది పాఠము నేర్వాలి యువ లోకము ॥లవ్॥

**దేవుడే దిగివస్తే** ఆరుద్ర సత్యం ఎస్.పి.బాలసుబ్రమణ్యం, పి.సుశీల

డు : ఓ నీలాల మేఘాలలో అందాల రా చిలుకలు
ఎగిరెగిరి పోతున్నవి గాలిలో- తేలుతూ - తేలుతూ ॥నీలాల॥
చ1) : పసికూనగా కోయిల పెరగాలి ఒక గూటిలో
వికసించితే యవ్వనం విడవాలి తన గూటినే
రెపరెపల రెక్కలతో ఎగరక ఏమవునులే
నిలుపుటకు మనమెవ్వరం మిగిలేను ఈ పంజరం ॥నీలాల॥
చ2) : ఈ చిలుక గోరింకతో కులకాలి ఒక కొమ్మపై
ఈ గువ్వ ఆ గువ్వతో ఉండాలి పొదరింటిలో
ఉడుకుదనం పడుచుదనం ఎగిరితే ఎవరడ్డము
యిపుడవదులే అర్థము తనబిడ్డ తన కడ్డము ॥నీలాల॥

**అనూరాధ** కె.వి.మహదేవన్ ఎస్.పి.బాలసుబ్రమణ్యం,పి.సుశీల

డు : ఇంతలేసి కళ్ళతో ఇంత లేత మనసుతో
చేస్తున్నావెంత వింతగారడీ - రోజూ
చూస్తున్నా కొత్తగానె వున్నది ॥ఇంతలేసి॥
మెరుపువంటి చూపుల్లో మిసమిసలూ చూస్తుంటే
తడి పెదవులు తళతళమని తడబడుతూ పిలుస్తాయి
కదలాడే పెదవులాడు కబురులేవొ వినబోతె
చెక్కిలిపై నొక్కువచ్చి చిదిమి చూడమంటుంది ॥ఇంతలేసి॥
ముందరున్న అందాన్ని మోజుతీరి చూస్తుంటే
వెనుకనున్న విరజాజులు విరిసి గుప్పుమంటాయి
వెనుకముందు లాడుతునే వెర్రెత్తి పోతూంటే
మిడిసిపడే పడుచుదనం గడుసునవ్వు నవ్వుతుంది ॥ఇంతలేసి॥

**అనూరాధ** సి.నారాయణరెడ్డి కె.వి.మహదేవన్ ఎస్.పి.బాలసుబ్రమణ్యం,ఎల్.ఆర్.ఈశ్వరి

మె : పొంగేమధువు ఏమంటుందో పూచేమనసు ఏమంటుందొవినువిను
అందరు మధువును చూస్తారు ఏకొందరో హాయిగా చవిచూస్తారు
చూస్తే చవి చూస్తే చాలదు రెండు గ్లాసులు కలిసినప్పుడు

MOHANPUBLICATIONS.COM

మోహన్ పబ్లికేషన్స్, కోటగుమ్మం,రాజమండ్రి -1.

ఆధ్యాత్మిక జ్యోతిష, వాస్తు, వైద్య, మంత్రశాస్త్రాది గ్రంథములకొరకు....



గుండెల చప్పుడు విను వినువిను
డు : నిప్పొక చోట పొగ వొకచోట నిజమును ఎరిగే దెవరు
ముచ్చటగొలిపే గుటాబిమాటున ముళ్ళను చూసే దెవరు
యీ మధువిచ్చే వేడి ఏ గుండెలమంటలదో
యీ నడిరాతిరి సందడి ఏ వేకువ గంటలదో ॥పొంగే॥
మె : ఎంత పెరిగితే యీలోకం అంతహాయిగ వుంటుంది
ఎంత జరిగితే యీరేయి అంతతీయగా వుంటుంది
డు : అందని చీకటి పరదాలు నచ్చినవారికిసరదాలు
మెరిసే రేపటి కిరణాలు తెరలను చీల్చే కొరడాలు ॥పొంగే॥

**గండర గండడు** ఎస్.పి.కోదండపాణి సి.నారాయణరెడ్డి ఎస్.పి.బాలసుబ్రమణ్యం, జానకి

డు : మనసులోన మౌన వీణ మధుర గీతం పాడనీ
పాట వినగా కోటి నాగులు పరవశించీ ఆడనీ
అందని రేడు అందిన నేడు అలలై అందాలు పొంగనీ
పొంగిన అందాలు గంగాతరంగాలై నిత్య వసంతాలు నిండించనీ ॥మ॥
అల్లరి పెదవుల అల్లన ఒదిగిన మల్లెల నవ్వులు దూయనీ
దూసిన నీచేయి దోచిన తొలిహాయి వీడని కౌగిట విరబూయనీ ॥మ॥

**సర్కార్ ఎక్స్‌ప్రెస్** సత్యం ఎస్.పిబాలసుబ్రమణ్యం,ఎల్ఆర్ఈశ్వరి

డు : కుచ్చుల కోళ్ళు చూడు చూడు పిచ్చుక గూళ్ళు చూడు చూడు
ముచ్చట గొలిపే అమ్మాయిలూ యు యు యు గర్ల్స్ షోగర్ల్స్ లౌబర్డ్స్
యు యు యు గర్ల్స్ షోగర్ల్స్ లౌబర్డ్స్
మె : టక్కరి పుంజులు చూడు చూడు కొక్కెర ఫోజులు చూడు చూడు
ఎక్కడివారో అబ్బాయిలూ
యు యు యు బోయ్స్ గేబోయ్స్ కౌబోయ్స్
యు యు యు బోయ్స్ గే బోయ్స్ కైబోయ్స్
డు : ఓ కట్ జాకెట్లు లిఫ్‌స్టిక్ సెట్లూ
నిక్కు నిక్కు జోళ్ళువేసి పిక్కలంటు జీన్సువేసి
టిక్కు టక్కు లాడు పిట్టలూ
ఏం నిగనిగలూ, ఏంధగధగలూ, ఏంజిగిబిగివగలూ
మె : ఓహిప్పొకెట్లూ బ్రఫ్ క్రూకట్లు ఫిట్టు ఫిట్టు ఫ్యాంటులున్న పొట్టపైకి
షర్టులున్న సొట్టమూతి లొట్టిపిట్టలు
మీమెరమెరలు మీగరగరలూ ఇక సావులే దొరలూ
డు : ఓ మినీ స్కర్టులు హనీ హార్టులు
బారెడంత జుట్టు మీరు జానెడంతచేసినారు



వరేవా ఏంఫేషను, మీ మూలధనం మీ ఆడతనం హోయ్ మొదటికే మోసం
మె : ఓ జెట్ రాకెట్లూ లౌ డ్యూయట్లూ
నీటుగొల్పు మీసకట్టు నేలపాలుచేసినట్టిపోటుబంటులా షేమ్ షేమ్
మీ మగతనము మీ పనితనము ఐపోయిందా జాంజాం

**గాలిపటాలు** కొసరాజు చలపతిరావు ఎస్.పి.బాలసుబ్రమణ్యం

డు : అరెరే... ఓ చిలకమ్మా
పొంచివుంది గండుపిల్లి - కాచుకో చూచుకో
అరెరే... ఓ చిలకమ్మా- అందాలా చిలకమ్మా
పొంచివుంది గండుపిల్లి చూచుకో
చూచుకో- కాచుకో దెబ్బకాచుకో- చూచుకో ॥అరెరే॥
మంచినీళ్ళు బావికాడ- నీళ్ళుతోడే చిన్నదానా
కోరలున్నాకోడెనాగు-బుసలుకొట్టు తున్నాది విషము కక్కుతున్నాది
పడగవిప్పి ఆడుతోంది కాచుకో కాచుకో- చూచుకో ॥అరెరే॥
నంగనాచి నక్కతోడు- దొంగలాగా నక్కినాడే
సందుచూచీ కళ్ళుమూసీ- సందిటేసీ నొక్కుతాడే
ఒంటిదాన్ని నిన్నుచూచి -వెంటవెంట బడతాడు
ఎంతకైనచాలినోడు- కాచుకోచూచుకో కాచుకో దెబ్బకాచుకో- చూచుకో

**అమెరికా అమ్మాయి** జి.కె. వెంకటేష్ ఎస్.పిబాలసుబ్రమణ్యం,వాణీజయరాం

డు : ఆహో... ఆ...ఆ...ఆ...ఆ...ఆ..
మె : ఆహ ....అహ....అహ...అహ...అహ..
డు : జిలిబిలి సిగ్గుల చిలకను పిలిచెను గోరింకా
అడుగులు తడబడ బెదురుచు చేరెను చిలకమ్మా
మె : ఓ...ఓ...ఓ.. బెదురుచు చేరెను చిలకమ్మా ॥జిలిబిలి॥
డు : కొండల కోనల కోయిల పాడెను సంగీతం
కొండల కోనల కోయిల పాడెను సంగీతం
మధువులు ఆనుచు మత్తుగ పాడుచు
ఇద్దరు: తెమ్మెద ఆడెను సల్లాపం...
డు : జిలిబిలి సిగ్గుల - చిలకను పిలిచెను గోరింకా
మె : అడుగులు తడబడ బెదురుచు చేరెటెను చిలకమ్మా
ఓ...ఓ...ఓ... బెదురుచు చేరెను చిలకమ్మా
మె : పచ్చనిపసరిక పానుపుపరిచెను పొదరింట్లో
వెచ్చనివలపుల ముచ్చటతీరగ
ఇద్దరు: తనువులు కరిగెను కౌగిట్లో ...ఓ...ఓ...ఓ... ॥జిలిబిలి॥

మోహన్ పబ్లికేషన్స్, కోటగుమ్మం,రాజమండ్రి -1.

ఆధ్యాత్మిక జ్యోతిష, వాస్తు, వైద్య, మంత్రశాస్త్రాది గ్రంథములకొరకు....





**ఆడజన్మ** **కొసరాజు** **మాస్టర్‌వేణు** **ఎస్.పి.బాలసుబ్రమణ్యం, ఎల్.ఆర్ఈశ్వరి**

డు : బియ్యేచదువులు చదివిననేమి ఎంఏ పరీక్ష అయితే నేమీ
లౌకికజ్ఞానం ఉండకపోతే అంతా హుళక్కిలే
చదువంతా హుళక్కిలే
మె : గొట్టాం ప్యాంటులు వేస్తేనేమీ టిప్పుటాపుగా తిరిగిననేమి
మర్యాదన్నది లేకపోతే అంతా హుళక్కిలే తెలివంతా హుళక్కిలే
డు : కొత్త ఫ్యాషనూ దిగుమతి అయితే క్యూలో నిలబడతారూ
నైలానుడ్రస్సు వేస్తారూ
మె : ..................ఛాఛా ఒళ్ళంత బైటవేస్తారూ
..................అవ్వ నాగరికపు అమ్మాయిలచూస్తే
.....................ఆc ...... చూస్తే ॥బియ్యే॥
ప్లాస్టిక్ బొమ్మల మరిపిస్తారూ
అబ్బాయిల కథ ఎరగనిదా పెళ్ళిచదువు చదివేరూ కాలేజీకెగ్గొడతారు
డు : ..................ఆహా డబ్బంతవేస్తు చేస్తారూ
................అబ్బా అమ్మాయిలు వీధిలో కనబడితే
.................ఆ ఆc..... కనబడితే ఆంబోతుల్లా వెంటబడతారు
డు : .............షేమ్ షేమ్ అహ ॥గొట్టాం॥
డు : మీసం ఉన్న మగవాళ్ళం రోషం కాస్త ఉన్నాళ్ళం ఆయ్॥మీసం॥
అమ్మాయిలు లవ్ చేస్తూవుంటే ఔననకుండా ఏంచేస్తాం
రమ్మన్నచోటికొచ్చేస్తాం చెప్పినమాటకు ఒప్పేస్తాం
మె : వీధిలో బడాయికొడతారూ ఇంట్లో కాళ్ళుపడతారూ
డు : .............హేమిటి? మేమా? ॥వీధిలో
డు : నిజమంటావా? ఓ భామా
మె : నీకు తెలియదా ఓ మామా
డు : ఆహ నిజమంటావా ఓ భామా
మె : ఆ.... నీకు తెలియదా ఓ మామా
డు : ఓ భామా ఓభామా ఓ భామా ఓభామా
ఆc..... ఓ భామా– ఓ భామా ఆc...... ఓ భామా– ఓ భామా

**మరోజన్మ** **కె.వి.మహదేవన్** **ఎస్పిబాలసుబ్రమణ్యం,యస్‌జానకి**

డు : ఇదుగో ఇదుగో ప్రపంచం ఇది ఎంతో వింత ప్రపంచం
మనిషికోసమై మనిషే చేసిన మహామంచి ప్రపంచం– ఒహొహొయ్
మాయదారి ప్రపంచం–
చ1) : కలిసిమెలసి మనిషీ పశువూ సావాసం చేసే లోకం
కళ్ళుమూసి తెరిచేలోగా జనాభాలు పెరిగే లోకం
పాపాయికి పాలో అంటే పాపానికి లాగే లోకం
రూపాయలు వెదకాలంటూ దీపాలను ఆర్పేలోకం
చిరిగిన విస్తరి మెతుకులతో ఆతుకుల బొంతల బ్రతుకులతో
పేదలకోసం ధనికులు కట్టిన మహామంచి ప్రపంచం–
చ2) : ప్రాజెక్టులు వాగ్దానాలు మిగిలేవే పునాదిరాళ్ళు
అభయానికి ఎత్తిన చెయ్యి అందరికీ నెత్తిన చెయ్యి
ధరించేది కాషాయం దూరేదే కల్లు దుకాణం
జపించేది తారక మంత్రం పీల్చేదే పేదల రక్తం
ప్రజలాశించిన సురలోకం ప్రభువులు తెచ్చిన యమలోకం
మన గాంధీజీ కమ్మని కలలే మసిచేసిన ప్రపంచం– ఒహొహొయ్
మాయదారి ప్రపంచం– ॥ఇదుగో॥
చ3) : పదవులకై ఐడిపిల్లలనే భస్మాసురులను చేసేలోకం
పంతానికి తమ సంపదనే పాడుపెట్టి మురిసే లోకం
శ్రమజీవుల వ్యవసాయంతో సోమరులే బలిసేలోకం
ధనరాసుల గుణకారంతో దారిద్ర్యం పెరిగే లోకం
ఆకసమంటే మేడలతో ఆకలిమంటల పీడలతో
ఇది ధనికులకోసం పేదలు కట్టిన
మహామంచి ప్రపంచం–ఒహొహొయ్‌మాయిదారి ప్రపంచం–॥ఇదుగో॥

**బలే ఎత్తు చివరికి చిత్తు** **కొసరాజు** **సత్యం** **ఎస్.పి.బాలసుబ్రమణ్యం**

డు : హే జమ్మడ కంజు మన పేరు గంగారాం
మా ఊరు సింగారాం మన చెయ్ దెబ్బ చూస్కోరబ్బా
దిగిరావాలి వాడెబ్బా... జమ్మడకంజు ॥మన॥
గూండాలకు తలగుండునురా రౌడీలకు రారాజునురా
మంచైతే తల వొంచేస్తాం చెడ్డైతే తల తుంచేస్తాం జమ్మడకంజు ॥మన॥
మనసైతే నేస్తం చేస్తాం ప్రాణానికి ప్రాణం ఇస్తాం
యొనకాతలగోతులుతీస్తే యమలోకంచూపిస్తాం హేజమ్మడకంజు॥మ॥
రామన్నతో పందెం కడతాం భీమన్నతో కుస్తీ పడతాం
అరె ఆవ్‌రే బేటా ఆవ్ హనుమన్నకు దణ్ణం పెడతాం
బస్తీ మే సవాలు కొడతాం... హే జమ్మడకంజు ॥మన॥

**బలేఎత్తు, చివరికి చిత్తు** **వీటూరి** **సత్యం** **ఎస్.పి.బాలసుబ్రమణ్యం, యస్.జానకి**

డు : హాయ్ సిరిసిరి మువ్వా హెయ్ సెన్నాపట్నం తారాజువ్వా
రావె రావె రంగుల రవ్వా చిక్కావె గువ్వా ॥సిరి॥



MOHANPUBLICATIONS.COM

మోహన్ పబ్లికేషన్స్, కోటగుమ్మం,రాజమండ్రి -1.

ఆధ్యాత్మిక జ్యోతిష, వాస్తు, వైద్య, మంత్రశాస్త్రాది గ్రంథములకొరకు....



మె : హాయ్ మేరె మేరె మౌలా హెయ్ మిసిలీపట్నం బిసిమిల్లా
మాట చూస్తే రసగుల్లా పోపోర గోరిల్లా
డు : గులాబి బుగ్గలిస్తే గులామునై పోతానే
జిలేబి పెదవి చూస్తే జిల్ జిల్లైపోతానే
మె : సొంపైన గులాబీ ఇంపైన జిలేబీ
తేరగా కావాలంటే దొరకవులే షరాబీ
మె : మొహరీలు రువ్విరువ్వి మొహబ్బత్తు చూస్తావా
డు : సుభా నల్లా
మె : మీసాలు దువ్వి దువ్వి మెహర్బానీ చేస్తావా
డు : చేశావె దీవానా నీమాటె ఫర్మానా
ఇస్తానె కావాలంటే నా గుండె నజరానా ॥సిరి॥

**బస్తీకిలాడీలు** **ఆరుద్ర** **ఎస్. హనుమంతరావు** **ఎస్.పి.బాలసుబ్రమణ్యం,పి.సుశీల**

డు : ఒకసారి నవ్వాలి ఓ లలనా ఓ చెలియా
కోపమా నా మీద ఓహో అహ గులాబి ఘుం ఘుం ఘుం
మె : ఒకసారి నవ్వదులే ఈ లలనా ఈ చెలియా
కోపమే నీ మీదా ఓహో అహ చలాకి ఛం ఛం ఛం
చ1) : చక్కలిగింతల టక్కరి నటన తమాష పనులే నేరములా
మె : ముసుగులో ఆటలా మోటు సరసాలా మునుపే తెలిసే దొరగారి అల్లరి
చ2) : మురిపాలు దోచబోతె తిరకాసు దాపురించే
మె : ప్రియురాలితో యివే సరాగములా
డు : జతగానిపై యివే వయ్యారములా
మె : మదిలోన ప్రేమతో అన్నానులే ఒకసారి నవ్వాలీ
కిల్లాడీ సి.ఐ.డీ కోపమా నా మీదా ఓహో అహ చలాకి ఛంఛంఛం

**సంబరాల రాంబాబు** **రాజశ్రీ** **వి.కుమార్** **ఎస్.పి.బాలసుబ్రమణ్యం**

డు : జీవితమంటే అంతులేని ఒక పోరాటం
బ్రతుకు తెరువుకై పెనుగులాడుటే ఆరాటం
కృషి చేశావంటే ఎదురీదావంటే
సాధించేవు గెలిచేవు నీదే జయం.....
చ1) : పాపను కడుపున మోసెతల్లికి పదిమాసాలూ పోరాటం
కుటుంబభారం మోసే తండ్రికి సంసారం ఒక పోరాటం
పుట్టిన పాపకు నడిచేవరకూ తప్పటడుగులే పోరాటం
విద్యార్థులకూ పరీక్షవస్తే చిత్రమైనది
క్రొత్తజంటకూ మూడు రాత్రులూ తనివి తీరనీ ఆరాటం

MOHANPUBLICATIONS.COM



ఆ తరువాతే మొదలవుతుందీ అహోరాత్రులూ పోరాటం
సంసారం ఒక పోరాటం పోరాటం
లెక్కకు మించిన పిల్లలకంటూ పోషించుటయే పోరాటం
డాబులు కొడుతూ ఓట్లను కొంటూ డబ్బు దోచుటే పోరాటం ॥పోరా॥
న్యాయానికి అన్యాయానికి అనుక్షణం ఒక పోరాటం
మంచి చెడులకూ నిజానిజాలకు యుగయుగాలుగా పోరాటం
ఇరుగూపొరుగుల క్షేమం కోరని కాపురాలకథ పోరాటం
హృదయంలేని మనుషులమధ్య కలిసి బ్రతకడం పోరాటం

**సంబరాల రాంబాబు** **రాజశ్రీ** **వి.కుమార్** **ఎస్.పి.బాలసుబ్రమణ్యం**

డు : మామా చందమామా వినవారా నాకథ
వింటే మనసువుంటే కలిసేవూ నా జత....
నీరూపము ఒకదీపము గతిలేని పేదకు
నీ కళలే సాటిలేని పాఠాలూ ప్రేమకు
నువులేక నువురాక విడలేవు కలువలూ
జాబిల్లి నీహాయీ పాపలకూ జోలలూ.... ॥మామా॥
మింటిపైన నీవు ఒంటిగాడివై
అందరికీ వెన్నెలపంచ రేయంత తిరగాలి
ఇంటిలోన నేను ఒంటిగాడినై
అందరికీ సేవలు చేయ రేయి పవలు తిరగాలి
లేరు మనకు బంధువులూ లేరు తల్లిదండ్రులూ
మనను చూసి అయ్యోపాపం అనేవారు ఎవ్వరు....

**కలెక్టర్ జానకి** **సి.నారాయణరెడ్డి** **వి.కుమార్** **ఎస్.పి.బాలసుబ్రమణ్యం**

డు : పాట ఆగిందా ఒక సీటు గోవిందా
సీటు పోయిందా ఒకరి ఆటగోవిందా
చ1) : కాసులపేరుల రవ్వలగాజుల కాంతమ్మగారు
అయ్యొరామ అంతలోనె ఔటౌపోయ్యారు
ఆరుగురమ్మలు ఉన్నారు అంగలు వేస్తూ వున్నారు
పాట వింటూవున్నారు పోటీ పడుతూవున్నారు
జీవితమే ఒక ఆల అది వెలుగు నీడల సయ్యాట ॥పాట॥
చ2) : బాబ్డ్‌హేరూ బ్రౌన్ గౌను బాలమ్మగారూ
ఓమైగాడ్ ఇంతలోనే ఔటైపోయ్యారూ
ముగ్గురు అమ్మలు వున్నారు ముందుకు దూకుతు వున్నారు
అందరు చూస్తూవున్నారు కొందరు కులుకుతు వున్నారు

ఆధ్యాత్మిక జ్యోతిష, వాస్తు, వైద్య, మంత్రశాస్త్రాది గ్రంథములకొరకు....





జీవితమే ఒక ఆట అది వెలుగు నీడల సయ్యాట ॥పాట॥
చ3) : నీలి నీలి పూల చీర చిన్నమ్మగారూ
అయ్యోపాపం ఆఖరిదశలో ఔటైపోయ్యారు
ఇద్దరు అమ్మలె వున్నారు ఒకరిని మించినవారొకరు
ఇద్దరిలో గెలుపెవ్వరిరది ఇపుడే తేలిపోతుంది
జీవితమే ఒక ఆట అది వెలుగు నీడల సయ్యాట ॥పాట॥

**ఆత్మీయులు** **దాశరథి** **ఎస్.రాజేశ్వరరావు** **ఎస్.పి.బాలసుబ్రమణ్యం, పి.సుశీల**

డు : చిలిపి నవ్వుల నినుచూడగానే వలపు పొంగేను నాలోనే
మె : ఎన్నిజన్మల పుణ్యాల ఫలమో నిన్ను నే చేరుకున్నాను
డు : చూపుల శృంగార మొలికించినావు
మాటల మధువెంతో చిలికించినావు
మె : వాడని అందాల వీడని బంధాల తోడుగ నడిచేములే ॥చిలిపి॥
మె : నేను నీదాననే- నీవు నావాడవే లేనువీడి పోలువులే....
కన్నుల ఉయ్యాల లూగింతునోయి చూడని స్వర్గాలు చూపింతునోయి
డు : తీయని సరసాల తీరని సరదాల హాయిగ తేలేములే ॥ఎన్ని॥

**శభాష్ సత్యం** **దాసరథి** **విజయాకృష్ణమూర్తి** **ఎస్.పి.బాలసుబ్రమణ్యం, పి.సుశీల**

మె : నాలో నిన్ను చూడూ నేనే నీకు తోడూ
మనలో వెచ్చని వలపులూ గులాబి పూలై
హమేషా- ఇలాగే విరియాలీ-
డు : నాలో నిన్ను చూడూ నేనే నీకు తోడూ మనలో వెచ్చని వలపులూ
గులాబీ పూలై హమేషా ఇలాగే విరియాలీ
కలే నిజమై మనం ఒకటై కుషీగా సాగాలీ
మె : ఒకే మనసు ఒకే మాట బలేగా మెలగాలీ, సరదాలా;
డు : లల్లా లల్లా మె : సరసాలా-
డు : లల్లా లల్లా రేయీ పగలూ తేలాలి- కలకాలం వెలగాలీ
మె : నాలో నిన్ను చూడూ- నేనే నీకు తోడూ
డు : మనలో వెచ్చని వలపులూ-గులాబీ పూవులై హమేషా ఇలాగే
విరియాలీ-ఇలా చూడు- అలా నవ్వు అవన్నీ నావేలే
మె : అలా పిలువు- ఇలా గెలువు ఇవన్నీ నీవేలే డు :కలనైనా
మె : లల్లా లల్లా డు:ఇలనైనా
మె : లల్లా లల్లా డు: మనదే మనదే ఆనందం- మారనిదే అనురాగం
ఇద్దరు: నాలో నిన్ను చూడూ - నేనే నీకు తోడూ
మనలో వెచ్చని వలపులూ గులాబీ పూవులై హమేషా- ఇలాగే విరియాలీ



**శభాష్‌సత్యం** **ఆత్రేయ** **ఎస్.పి.బాలసుబ్రమణ్యం, పి.సుశీల**

డు : కలలు నిజాలై- కనులు వరాలై సరాగ సరాలై- పడుచు దనాలై
పవలూ రేయీ- ఒకటే హాయీ ॥కలలు॥
మె : నీ మగసిరిలో గడుసరి నీవై నా పరువంలో నీ సరి నేనై
డు : నీ అందమే పైపందెమై నువు గెలిచి నన్నోడిపోనీ ॥కలలు॥
డు : నీ అధరంలో కెంపులు దోచీ నా ప్రణయంలో లోతులు చూచీ
మె : నులి వెచ్చగ నువు మెచ్చగ పురి విప్పి నన్నాడు కోనీ... ॥కలలు॥

**మోసగాళ్ళకు మోసగాడు** **ఆరుద్ర** **ఆదినారాయణరావు** **ఎస్.పి.బాలసుబ్రమణ్యం, పి.సుశీల**

డు : కోరినది నెరవేదినది ఓ హో కలలు నిజమాయే
మె : కోరినది దరిచేరినది ఆహా ఎదలు ఒకటాయే
ఇద్దరు: తొలివలపే మధురసము మనబతుకే పరవశము ॥కోరినది॥
మె : పూలతోటలైనా అందాలు పూసేనులే
డు : తనివితీరగ మకరందాలు గ్రోలేనులే
మె : దోచుకున్న వలపు దాచుకున్ననాడే సుఖంసుఖం సుఖం
ఇద్దరు: తోడుగా, నీడగా, సాగిపో ॥కోరినది॥
డు : రాగబంధమై పెనవేసుకున్నానులే మూగకోరిక
నే తెలుసుకున్నానులే ఊసులాడు వేళ బాసచేయువేళ ఇదే ఇదే ఇదే
ఇద్దరు: ఆడుకో ఆశలే తీర్చుకో ॥కోరినది॥

**మొనగాళ్ళకు మోసగాడు** **ఆత్రేయ** **ఆదినారాయణరావు** **ఎస్.పి.బాలసుబ్రమణ్యం,ఎల్.ఆర్.ఈశ్వరి**

డు : ఎలాగుంది ఎలాగుంది అబ్బాయా ఏడిగుందా సల్లగుందా అబ్బాయా
లొట్టలువేస్తూ రొట్టెలుతింటూ
సల్లగ మేమూ సాగుతువుంటే ఎలాగుంది ॥ఎలాగుంది॥
చ1) : అమ్మ- అబ్బ మానాన్నే తల్లి ముండమొయ్య
ఆయేల నన్ను బలే ఏడిపించావే నాయాల ఈయాల సావుయిలాగే
మె : నా ప్రేమ గుండెలలో చిచ్చుపెట్టావే
ఈ పాడు ఎండలలో మాడుతున్నావే ॥ఎలాగుంది॥
మె : నా వేడి కౌగిలిలో హాయిని వీడి ఈ యిసుకదిబ్బలపై దొర్లెదవేమి
డు : ఖర్మ అమ్మడూ వాడి ఖర్మ అమ్మడూ నేనంటే నీకు మహా చిన్నసూపులే
నీకన్నా నేనిప్పుడు గొప్పవాణ్ణిరో
గొడుగు వుందిరో మంచి గొడుగు వుందిరో ॥ఎలాగుంది॥
దిక్కూ మొక్కూలేక నువ్విక్కడ చస్తవురో
నిను నక్కలు కుక్కలుతిన్నా నా కసి తీరదురో

MOHANPUBLICATIONS.COM

మోహన్ పబ్లికేషన్స్, కోటగుమ్మం,రాజమండ్రి -1.

ఆధ్యాత్మిక జ్యోతిష, వాస్తు, వైద్య, మంత్రశాస్త్రాది గ్రంథములకొరకు....





కాకులు గద్దలు కొడకో నిను పొడుసుకు తింటయిరో
రాబందులు గుంపులు కొడకో నీ విందుకు వస్తయిరో ॥ఎలాగుంది॥

**తాత-మనవడు సుంకర రమేష్‌నాయుడు ఎస్.పి.బాలసుబ్రమణ్యం,ఎల్.ఆర్.ఈశ్వరి**

డు : సోమ, మంగళ, బుధ, గురు,శుక్ర, శని,
ఆది వీడికి పేరేది పుట్టేవాడికి చోటేది ॥సోమ॥
చ1) : పెంచేదెట్లా గంపెడుమంద పెట్టలేక మనపని గోవింద
కలిగిన చాలును వొకరూ ఇద్దరూ-
కాకుంటె ఇంకొక్కరు కాకుంటె ఇంకొక్కరు
మె : కాదు-కాదు వొకరూ, ఇద్దరు, ముగ్గురు-
కనవలసిందె ఎందరైనా - బుద్ధుడో, జవహరో,
గాంధీజీ కాకూడదా ఇందెవడైనా
డు : ఔతారౌతారౌతారు- బొచ్చెలిచ్చి బజారుకుతరిమితె
ఔతారౌతారౌతారు- బిచ్చగాళ్ళ సంఘానికి నాయకు
లౌతారౌతారౌతారు- తిండికి గుడ్డకు కరువై
కడుపుమండి విషంతిని చస్తారు-
మె : ఎగిరే పక్షికి ఎవడాధారం-పెరిగే మొక్కకు ఎవడిచ్చును సారం
దారిచూపు నందరికి వాడె-నారుపోసినవాడు నీరివ్వకపోడు
డు : ఎవరికి వారె ఇట్లనుకుంటే- ఏమైపోవును మనదేశం
ఎప్పుడుకల్గును సౌభాగ్యం- ఇంకెప్పుడుకల్గును సౌభాగ్యం
కనాలందుకే మితసంతానం- కావాలిది అందరికి ఆదర్శం
డుకొ : అయ్యా అయ్యా ఎందుకా గొయ్యి
తం : నాకొక పీడర మీతాతయ్య చావగొట్టి పాతెయ్యడానికి యీ గొయ్యి
తం : బాబూ బాబూ నీకెందుకురా ఆ గొయ్యి
కొ: నీ అయ్యకుచేసే యీమర్యాద - రేపునీకు చెయ్యాలి కదయ్యా-
తాతకు వారసుడు మనవడేగా ఎప్పటికైనా తాత మనవడు ఒకటేగాఒకటేగా
డు : పెద్దలనే సరిదిద్దేవాళ్ళు ఇలాంటి వొకరిద్దరుచాలు
కనిపెంచిన వాళ్ళు తరిస్తారు దేశానికే పేరుతెస్తారు వారే పేరుతెస్తారు

**మల్లెపూవు వేటూరి చక్రవర్తి ఎస్.పి.బాలసుబ్రమణ్యం**

డు : మల్లె పూవులా వసంతం మా తోట కొచ్చింది
మరుపురాని పాటలా మనసు తలుపు మూసినవేళ
చ1) : రాలిపోవు పూవుకూడ రాగాలు తీసింది
మధువు గ్రోలి తెమ్మెద సోలి మత్తులోన మునిగింది
మత్తులోని మధువూ మల్లెనగవూ నీకు లేవులే.....



**మల్లెపూవు వీటూరి చక్రవర్తి ఎస్.పి.బాలసుబ్రమణ్యం, పి.సుశీల**

డు : చకచక సాగే చక్కని బుల్లెమ్మా- మిసమిస లాడే వన్నెల చిలకమ్మా
నీ పేరేమిటో.... నీ ఊరేమిటో
మె : గలగల పారే ఏరే నా పేరు
పొంగులు వారే వలపే నావూరు- చినదానను నేచినదానను
చ1) : కన్నులు చేదరే వన్నెల చిలకా- నీ వయసే ఎంత?
మె : చూసే కనులకు రాసే కవులకు ఊహకు రానంత
డు : అందీ అందక ఊరించే నీ మనసు లోతెంత...?
మె : మమతే వుంటే దూరమెంతో లేదు
నా మనసే నీవెంటే నీడల్లే వుంటుంది
మె : కసి కసి చూపులు చూసే సోగ్గాడా...
ముసి ముసి నవ్వులు విసిరే మొనగాడా...
నీ పేరేమిటో నీ వూరేమిటో....?
డు : పదములు పాడే వేణువు నాపేరు...
మధువులు చిందే కవితే నావూరు... చినవాడను... నే నీవాడను
వరసలు కలిపే చినవాడా నీవలపేఎంత
మె : విలువే లేనిది వెలకే రానిది వలపే కొండంత నా వలపే జీవితమంత
మె : నిన్నే కోరిన కన్నె బ్రతుకులో వెన్నెల ఎపుడంట
డు : గుండెల గుడిలో దేవివి నీవంట- “సై” అంటే ఈనాడే నీకూ
నాకూ పెళ్ళంట
ఇద్దరు: చల్లనిగాలి సన్నాయి ఊదింది పచ్చిక వెచ్చని పానుపులేసింది
కల నిజమైనది ప్రేమ ఋజువైనది....

**మల్లెపూవు ఆరుద్ర చక్రవర్తి ఎస్.పి.బాలసుబ్రమణ్యం**

డు : ఓ ప్రియా.... మరుమల్లెయకన్నా తెల్లనిది....
మకరందం కన్నా తియ్యనిది మన ప్రణయం అనుకొని మురిసితిని
అది విషమని చివరకు తెలిసినది... ॥ఓ్రప్రియా॥
చ1) : సఖియా నీవెంతటి వంచన చేశావు
సిరిసంపద కమ్ముడు పోయావు విడనాడుట నీకు సులభం
నిను విడువదులే నాహృదయం..... ॥ఓ్రప్రియా॥
చ2) : తొలిప్రేమకు ఫలితం కన్నీరు విరహానికి ఫలితం నిట్టూర్పు
చెలిచేసిన గాయం మానదులే, చెలరేగే జ్వాల ఆరదులే ॥ఓ్రప్రియా॥

**మల్లెపూవు ఆరుద్ర చక్రవర్తి ఎస్.పి.బాలసుబ్రమణ్యం, పి.సుశీల**

డు : ఓహో లలితా నా ప్రేమ కవితా నా ప్రేమ కవితా

MOHANPUBLICATIONS.COM

మోహన్ పబ్లికేషన్స్, కోటగుమ్మం,రాజమండ్రి -1.

ఆధ్యాత్మిక జ్యోతిష, వాస్తు, వైద్య, మంత్రశాస్త్రాది గ్రంథములకొరకు....



గగన వీణ సరిగమలు పాడగా- నీ జఘనసీమ స్వరజతులనాడగా
తళత్తళలతో తరుణ కిరణ సం- చలిత లలిత శృంగార తటిల్లత
కదలగా కనులు చెదరగా- కదలిరా కవితలా వలపుకే వరదలా
చ1) : మల్లెపూవులో మధువు పొంగులా వెల్లువైన కవితా
నీ కన్నె వయసు నా ఇంద్రధనుస్సుగా కదలిరావె నా లలితా
మె : గున్నమావిలా కన్నెమోవి సన్నాయి పాట వినిపించగా
కవి మనస్సులో తొలి ఉషస్సు నా నుదుట తిలకమే వుంచగా
డు : నీ అందాలే మకరందాలై మల్లెసుగంధం నాలో విరిసే
మె : సిగమల్లె పిలుపులే అందుకో
డు : సిరిమల్లె తీగవై అల్లుకో
మె : ఈ మల్లె పూవె నీసొంతము ॥కదలిరా॥
చ2) : వయసు తోటలో మనసు పాటలా వెల్లివిరిసేలే నీకథ
నాఅణువు అణువు నీ వలపు వేణువై జల్లుమన్నది నా ఎద
డు : తెలుగు పాటలే జిలుగు పైటలై పరువాలై పలకించగా
పూల ఋతువు నీ లేత పెదవిలో పున్నములై పులకించగా
మె : నీ ఊహలలోనే ఊర్వశినై నీ కౌగిలికే నే జాబిలినై
డు : నీ కాలిమువ్వ నా కవితగా
మె : నా దారిదివ్వె నీ మమతగా
డు : ఈ మల్లెపూవే నా లలితగా- ॥కదలిరా॥

**మల్లెపూవు** **వీటూరి** **చక్రవర్తి** **ఎస్.పి.బాలసుబ్రమణ్యం**

డు : ఎవరికి తెలుసు చితికిన మనసు చితిగా రగులునని - ఆ
చితిమంటల చిటపటలే- నాలో పలికే కవితలని.... ॥ఎవరికి॥
చ1) : మనసుకు మనసే కరువైతే మనిషికి బ్రతుకే బరువని
చీకటి మూగిన వాకిట తోడుగ వీడైన దరి నిలువదని
జగతికి హృదయం లేదని ఈ జగతికి హృదయం లేదని
నా జన్మకు ఉదయం లేనే లేదని ।ఎవరికి॥
చ2) : గుండెలు పగిలే ఆవేదనలో శృతి తప్పినదీ జీవితం
నిప్పులు చెరిగే నా గీతంలో నిట్టూరుపులేసంగీతం
ప్రేమకు మరణం లేదనినా ప్రేమకు మరణం లేదని
నా తోటకు మల్లిక లేనే లేదని.... ॥ఎవరికి॥

**మల్లెపూవు** **చక్రవర్తి** **ఎస్.పి.బాలసుబ్రమణ్యం,పిసుశీల**

డు : ఎవ్వరో...? ఎవ్వరో ఈ నేరాలడిగే వారెవ్వరో
ఈ పాపం కడిగే దిక్కెవ్వరో - ఎవ్వరో వారెవ్వరో



చ1) : అందెలు సందడి చేసిన జాతరలో ఆకలేసి ఏడ్చిన పసికందులు
అందం అంగడి కెక్కిన సందులలో అంగలార్చి ఆడిన రాబందులు
ఎందుకో యీ చిందులు ఎవరికో యీవిందులు?
ఏమిటో ఏమిటో- ఏ ధర్మం ఇది న్యాయం అంటుందో
ఏ కర్మం యీగాయం చేసిందో- ఏమిటో ఆ ధర్మం ఏమిటో
చ2) : శీలానికి శిలువలు కామానికి కొలువులు-
కన్నీటి కలువలు ఈ చెలువలు
కదులుతున్న ఈ శవాలు రగులుతున్న శ్మశానాలు మదమెక్కిన
మతి తప్పిన నరజాతికి నందనాలు
ఎప్పుడో ఎప్పుడో ఈ జాతికి మోక్షం ఇంకెప్పుడో ఎప్పుడో
మోక్షం ఇంకెప్పుడో- ఈ గాధలుముగిసే దింకెన్నడో ఎన్నడో
చ3) : అత్తరు చల్లిన నెత్తురు జలతారులలో
మైలు పడిన మల్లెలు యీ నవ్వులు
కుక్కలు చింపిన విస్తరి తీరులలో
ముక్కలైన బ్రతుకులు యీ పువ్వులు
ఎందరికో ఈ కౌగిళ్ళు ఎన్నాళ్ళో యీ కన్నీళ్ళు
ఎక్కడ ఎక్కడ ఏ వేదం యిదిఘోరం అన్నదో- ఏవాదం
ఇది నేరం అన్నదో ఎక్కడో ఆవేదం ఎక్కడో....
చ4) : ఈ మల్లెల దుకాణాలూ, యీగానా భజానాలూ
వెదజల్లిన కాగితాలు- వెలకట్టిన జీవితాలూ
వల్లకాటి వసంతాలు- చస్తున్నా స్వాగతాలు
గట్లు తెగిన దాహాలకు- తూట్లుపడిన దేహాలు
ఎక్కడో ఎక్కడో యీ రాధల బృందావన మెక్కడో
ఈ బాధకు వేణుగాన మెన్నడో- ఎన్నడో? ఎక్కడో? ఎప్పుడో

**పాలమనసులు** **సి.నారాయణరెడ్డి** **సత్యం** **ఎస్.పి.బాలసుబ్రమణ్యం, ఎల్.ఆర్. ఈశ్వరి**

డు : హో
మె : అయ్యో
డు : ఆపలేని తాపమాయె ఆపలేని తాపమాయె అయ్యయ్యయ్యో
నీ అబ్బాయిచ్చిన శాపమాయె అమ్మమ్మమ్మో
మె : ఆపలేని తాపమాయె అయ్యయ్యయ్యో
ఆదేవుడిచ్చిన శాపమాయె అమ్మమ్మమ్మో
డు : క్షణమాకాదు ఒక దినమాకాదూ
మె : వారం కాదూ పోనీ మాసంకాదూ

MOHANPUBLICATIONS.COM

ఆధ్యాత్మిక జ్యోతిష, వాస్తు, వైద్య, మంత్రశాస్త్రాది గ్రంథములకొరకు....



డు : ఎప్పుడువచ్చునో మార్చి ముప్పైయియొకటీ ఇంకెటుల ఆరునో
గుండెలమీద కుంపటీ ॥కుంపటీ॥
ఆపలేని తాపమాయె ఆపలేని తాపమాయె అయ్యయ్యయ్యో
మె : ఆ దేవుడిచ్చిన శాపమాయె అమ్మమ్మమ్మో
డు : ఆహా మంచినీళ్ళే మరిగిపోయెను ఓహోయ్
మంచిగంధం చిట్లిపోయెను ఓహోయ్
మె : హోయ్ దూదివెన్నెలలు సూదులాయెను ఓ హోయ్
ఆహా పట్టెమంచమే పకపక నవ్వెను ఓ హోయ్
డు : మంగలంలో పేలాల మాదిరి మనసూతగవూ పేలిపోయెనూ ॥పేలి॥
ఆపలేని తాపమాయె ఆపలేని తాపమాయె అయ్యయ్యయ్యో
మె : ఆ దేవుడిచ్చిన శాపమాయె అమ్మమ్మమ్మో
లాటరీలో డబ్బంతా తగలెట్టావూ
కోటి దేవులకు కొబ్బరికాయలు కొట్టావూ
డు : ఔను కొట్టాను ఎందుకు?
అప్పుచేసి పప్పుకూడు తిందామనుకున్నాను
నీ అబ్బ దెబ్బతో జబ్బులుజారి ఆవురుమన్నాను బావురుమన్నాను
ఆపలేని తాపమాయె ఆపలేని తాపమాయె అయ్యయ్యయ్యో
నీ అబ్బయిచ్చిన శాపమాయె అమ్మమ్మమ్మో
మె : ఆపలేని తాపమాయె ఆపలేని తాపమాయె అయ్యయ్యయ్యో
ఆదేవుడిచ్చిన శాపమాయె అమ్మమ్మమ్మో

**రామరాజ్యం సి.నారాయణరెడ్డి ఘంటసాల ఎస్.పి.బాలసుబ్రమణ్యం,పి.సుశీల**

మె : ఏమండి లేతబుగ్గల లాయర్‌గారూ
ఎందుకండి ఇంతలోనే కంగారు
అయ్యో రామా అయ్యోరామా
డు : గుళ్లోనీ మాట వింటె అమ్మాయిగారూ
గుండెల్లో గుబులేసింది బొమ్మాయ్‌గారూ
అయ్యో రామా...అయ్యోరామా
మె : పిల్లా పాపా కలగాలనీ చల్లని దీవెన వినలేదా ఆ-
దీవెన వింటూ ఔనంటూ కోవెల గంటలు అనలేదా
డు : పిల్లలు వద్దంటానా ఈ పిల్లను కాదంటానా ఆ
పెళ్ళికానిదే ఎలాగనీ తల్లకిందు లౌతున్నానమ్మీ ॥ఏమండీ॥
మె : మొన్నటి కలలో పిలిచావు ముద్దులు యిమ్మని అడిగావు మరి
తోడుగ సాగే ఈవేళ ఆడపిల్లలా బెదిరేవు



డు : ముద్దులు వద్దంటానా ఆ ముచ్చట కాదంటానా మన
పెద్దల తీర్పువినాలనీ ఒద్దికగా వేచి వున్నానమ్మీ ॥ఏమండి॥
మె : ఏమండి లేత బుగ్గల లాయర్‌గారూ
డు : ఎందుకమ్మ ఇంతలోనె కంగారు
ఇద్దరు: అయ్యోరామా... అయ్యోరామా

**రామరాజ్యం ఘంటసాల ఎస్.పి.బాలసుబ్రహ్మణ్యం,సుశీల**

డు : ఏఏఏ కన్నెబేబీ..ఓగులాబీ హుష్ నన్ను రానీ...హుష్ అందుకోనీ
ఏమైనగానీ ...నువ్వే నారాణీ
మె : అప్పుడేనా ఆగు ఆగు... అమ్మబాబో...గుండె గుబులు...
డు : ఎక్కడా .... ఇక్కడా నువ్వెక్కడా... నేనిక్కడా...
ఎక్కడా ... యింకెక్కడా...ఇదుగో ఈ పొదలో....
డు : పొదలో దాగుమల్లీ ఈ అదనే రాదు మళ్ళీ
మె : కానీ ముందు పెళ్ళి ఆపైన ఆపైన... ఆపైన
డు : ఆపైన? అఅఅఅఅ.....
మె : గిలిగిలి ఆ ఆ....గిలిగిలి ఇ ఈ....
గిలిగిలి ఉఊ గిలిగిలి ఎ ఏ.... ॥ఏఏఏ॥
డు : ఓ ప్రియా...
మె : ఓ ప్రియా
డు : ఓహో ప్రియా...ఓ నా ప్రియా...
ముద్దాడినా నీ పెదవిపై
ముసిముసి నవ్వునై
మె : ఒదగనా నీ కౌగిలిలో పూల చెండునై
డు : అలాగే...
మె : అఅఅఅ ...ఆఆఆ..
డు : గిలిగిలి ఆ ఆ ...గిలిగిలి ఇ ఈ....
గిలిగిలి ఉ ఊ...గిలిగిలి ఎ ఏ....

**మళ్ళీపెళ్ళి అప్పారావు కె.వి.మహదేవన్ ఎస్.పి.బాలసుబ్రమణ్యం,పి.సుశీల**

డు : జీవితం ఎంతో తియ్యనిది-అది అంతా నీలో వున్నది
ఒక్కక్షణం వదలకు ఒంటరిగా ఉండకు ॥జీవితం॥
చ1 : ఆలుమగల ఆనందం అందమైన నందనం
మనసుతీర ఆడుకో మధుర గీతం పాడుకో ॥జీవితం॥
చ2) : గది తలుపులు మూసినా మది తలుపులు మూయవు
అఅమరికలు ఎందుకు చిఱునవ్వులు దాచకు

MOHANPUBLICATIONS.COM

మోహన్ పబ్లికేషన్స్, కోటగుమ్మం,రాజమండ్రి -1.

ఆధ్యాత్మిక జ్యోతిష, వాస్తు, వైద్య, మంత్రశాస్త్రాది గ్రంథములకొరకు....



అనుబంధం పెంచుకో అనురాగం పంచుకో
ఒక్కక్షణం వొదలకు ఒంటరిగ వుండకు ॥జీవితం॥

**మళ్ళీపెళ్ళి ఆరుద్ర కె.వి.మహదేవన్ ఎస్.పి.బాలసుబ్రమణ్యం, పి.సుశీల**

డు : ఆగమంటే ఆగలేను జాగుచేస్తే ఊరుకోను
అడిగింది యివ్వకుంటే అరగడియ ఓపలేను
మె : ముట్టుకుంటే కందిపోతా పట్టబోతే పారిపోతా
పందిట్లో తాళి కడితే తొందర్లో సొంత మౌతా
డు : నా కోసము పూచిన పువ్వు పొదమాటున దాచకు నువ్వు
మె : పూచిన పుష్పాలు తోటకు అందాలు పొరబడి తుంచకు నువ్వు
డు : నీ ఘుమ ఘుమలు నా తహతహలు ఇంక కువ కువలు కావాలి నేడు
మె : నీ ఆశలు నాకూఉన్నా నను సిగ్గుల సంకెళ్ళు కలవు
డు : సంకెళ్ళు తెంచాలి ఉవ్విళ్ళు పెంచాలి కౌగిళ్ళ కరగాలి మనము
మె : ఈ సిగ్గులనే విరిమొగ్గలను నీకు కానుక యిస్తాను రేపు

**కథానాయిక మొల్ల దాసరథి ఎస్.పి.కోదండపాణి ఎస్.పి.బాలసుబ్రమణ్యం**

డు : మనిషికి మట్టికి బంధమున్నదిరా
మట్టిలోఎంతెంతో మహిమ వున్నదిరా
మనిషిని బ్రహ్మయ్య మట్టితో చేసెనయా
ఆడించుతున్నాడు బొమ్మలాగ
నిజం తెలుసుకు మెలగాలి మనిషిలాగా
చ1) : దేవుడి కోవెలలో దివ్వెగా పేదల గంజినీళ్ళ ముంతగా
పాలకు దాకగా మధువుకు పాత్రగా రూపం ఏదైనా మన్నొకటేరా ॥మని
చ2) : రాజులు రైతులనీ భేదమేలాజగాన నరులంతా ఒక్కటేరా
ఎందుకు రోషాలు? దేనికి ద్వేషాలు? అంతా ఒకటైతే మంచిదిరా
దేవుని నమ్ముకుని సాగిపోరా ॥మనిషిని॥
చ3) : నీటి బుడగేరా జీవితమూ జగతిని కాదేదీశాశ్వతమూ
దీనుల సేవించీ మంచిగ జీవించీమనిషే దేవుడుగా మారాలిరా
మనకూ మిగిలేది మంచొకటేరా ॥మనిషిని॥

**అల్లుడే మేనల్లుడు కొసరాజు బి.శంకర్ ఎస్.పి.బాలసుబ్రమణ్యం, ఎల్.ఆర్.ఈశ్వరి**

డు : సుక్కు...సుక్కు... సుక్కు...సుక్కు...
సుక్కు...సుక్కు...సుక్కు... ఓ సుక్కమ్మో సుక్కమ్మో
చూస్కో మన జోరు సుక్కమ్మా ఇపుడేమంటావు?
మె : ఓహో తగ్గు ఓహో హోం ఓహోహోం ఓ సందూ
ఏమిటి -ఈ ఇసురు- ఓ సందూ ఎందుకు నీ ఇసురు



డు : పై చెయ్యి నీదని ఒప్పేసుకుంట మనలో మనకు ఎందుకే తంట
మె : ఓయబ్బో...
డు : పై చెయ్యి నీదని ఒప్పేసుకుంట- మనలో మనకు ఎందుకే తంట
ఇకనైన పెళ్ళికి ఒప్పుకో
మె : అహహహ...
డు : అంటా... ఇకనైన పెళ్ళికి ఒప్పుకోమంట-
కాదంటె ఎగరేసుకెళతానె గుంట
మె : ఏయ్...ఉల్లిపాయలాగా ఎగిరేవు ఉడత వూపులు వూపేవుమొగాడివైతే
డు : ఆఁ...
మె : నువు మొనగాడివైతే మా అయ్యదగ్గర చూపించోయి
నీ జోరు... నీజోరు... నీ జోరు
ఓ ఒహోహోం ... ఒహోహోం ...ఓ సందూ
ఏమిటి యీ ఇసురు ఓ సందూ ఎందుకు నీ ఇసురు?
డు : ఊఁ ... అంటే ఆఁ....అంటే అయ్యంటావు
కస్సంటు బుస్సంటు గంతులేస్తావు
నే పెళ్ళాడబోయేది నిన్నా? నీయబ్బనా?
ఎందుకే యింకా యీగానా బజానా? గానా బజానా? గానాబజానా?
మె : ఏ సంతలో కొంటి వీ ధైర్యం- చాల్లే చాల్లే నీసంబడం-
డు : నువు కాస్త సందిస్తే ఊఁ.... నువు కాస్తసందిస్తే చూడవేజోడీ
తాళిబొట్టుతో నేను రెడీ రెడీ-
మె : మా అయ్య నీ చెంప ఛెడేల్.. ఛెడేల్
డు : తాళిబొట్టుతో రెడీ రెడీ-
మె : అహహ
డు : తాళిబొట్టుతో రెడీ రెడీ
మె : వద్దు వద్దు
డు : తాళిబొట్టుతో రెడీ రెడీ......

**రక్తసంబంధాలు సత్యం సి.నారాయణరెడ్డి ఎస్.పి.బాలసుబ్రమణ్యం, పి.సుశీల**

మె : ఎవరో నీవు ఎవరో నేను అంతా మాయరా
హరి ఓం...హరి ఓం హరి ఓం పాడరా ॥ఎవరో॥
నీలో వున్నదీ నాలో వున్నదీ నేను నీవేరా
నీళ్ళల్లో వున్నదీ పాలల్లో వున్నదీ పాలూ నీళ్ళేరా
ఎగాదిగా నిగావేస్తే ఏముందిరా ॥ఎవరో॥
అంతంత కొండ అద్దంలో చూడరా ఇంతింత అయిపోవురా

MOHANPUBLICATIONS.COM

మోహన్ పబ్లికేషన్స్, కోటగుమ్మం,రాజమండ్రి -1.

ఆధ్యాత్మిక జ్యోతిష, వాస్తు, వైద్య, మంత్రశాస్త్రాది గ్రంథములకొరకు....





ఇంతింత విత్తనం అంతంత వృక్షమై ఎంతో ఎదిగేనురా
వేమన్న తానన్న వింత ఇదేరా ॥ఎవరో॥
గుళ్ళోని దేవుడు గుళ్ళోనలేడు కళ్ళల్లో వున్నాడురా
ఓ మూఢా కళ్ళు మూసేసిచూడు ముందే వున్నాడురా
ఒరే ఒరే ఇదే ఇదే పరమ నిజంరా ॥ఎవరో॥

**రక్తసంబంధాలు** **ఆరుద్ర** **సత్యం** **ఎస్.పి.బాలసుబ్రమణ్యం, రమోలా**

డు : ఇలారా మిఠారి భలేమార్ కఠారి
అరె మాకీ మీకీ మంచి జోడా కలవాలా
మత్తులోన మనసుతీరా కులకాల
పటికబెల్లంలా మనసు వూరిస్తావ్
మామిడిల్లంలా మనసు లాగేస్తావ్
ఇలా నవ్విస్తే కవ్విస్తే హాయ్ తమాషా
మరీ ఉడికిస్తే చూపిస్తానా తడాఖా హేయ్ ॥ఇలారా॥
అల్లీ బిల్లీ ఆడపిల్ల రావాల- నువ్వు
మళ్ళీ మళ్ళీ మాతో సరస మాడాల
మీకీ సొగసుంటే మాకీ షోకుందీ
మీకీ వగరుంటే మాకీ పొగరుందీ ॥ఇలారా॥
ఖుషీ సజరానా ఇవ్వాల ఓ హసీనా
నిషా పెరగాల ఏలాల నయా జమానా
వానా మబ్బూ సూసి నెమలి ఆడాల
మాకీ గానా హింటే బుల్ బుల్ పిట్ట వాలాల ॥ఎలారా॥

**రక్తసంబంధాలు** **ఆరుద్ర** **సత్యం** **ఎస్.పి.బాలసుబ్రమణ్యం, పి.సుశీల**

డు : చినదాని చెవులను చూడు తెలరాళ్ళ కమ్మల జోడు
మెరిసింది దాని ధగధగ ఎందుకో ॥చినదాని॥
చ1) : కట్టింది చెంగావి చీర అహ తొడిగింది సరిగంచు రైక
దాని బిగువుల పిటపిటలన్నీ దాని నగవుల చటపటలన్నీ
అలరించే మొనగాడు ఎవరో ॥చినదాని॥
చ2) : మురిసింది వగలాడి రూపు- ఇంకా పడలేదు మగవాడి చూపు
దాని కులుకుల ఘుమ ఘుమలన్నీ దాని తలపుల తహతహలన్నీ
విరబూసి పండేది ఎప్పుడో ॥చినదాని॥

**భక్తతుకారం** **ఆత్రేయ** **ఆదినారాయణరావు** **ఎస్.పి.బాలసుబ్రమణ్యం, బృందం**

డు : కలియుగం కలియుగం కలుషాలకు ఇది నిలయం
అసలైన భక్తులకు అడుగడుగునసంకటం ॥కలి॥



హరేరామ హరేరామ రామరామ హరేహరే
హరేకృష్ణ, హరేకృష్ణ, కృష్ణకృష్ణ హరేహరే
చ1) : కూడుగడ్డలేనివాళ్ళు అవుతారా భక్తులు
కోవెలలో దేవెడెలా వుంటాడు పస్తులు
ఉన్నవారు యివ్వాలి కానుకలు
ఊరికి ఉపకారం చెయ్యాలి ఉత్తములు
మాలాంటి ఉత్తములు
హరెరామ హరేరామ రామరామ హరేహరే
హరెకృష్ణ, హరేకృష్ణ, కృష్ణకృష్ణ హరేహరే
చ2) : కాంతా కనకాలెకదా పాపాలకు మూలము
ఆ రెండూ మాకు వదలిచేసుకోండి పుణ్యము
శివుడు మింగె హలాహలం జగతికోసము
మీరిచ్చేదంత మింగుతాము మీ కోసము
క్రిందనున్న వారినెల్ల పైకితెచ్చి
కిటుకు చెప్పి చూపుతాము స్వర్గము
హరేరామ హరేరామ

**నిజరూపాలు** **రాజశ్రీ** **ఎస్.హనుమంతరావు** **ఎస్.పి.బాలసుబ్రమణ్యం, పి.సుశీల**

మె : రాజరాజశ్రీ దొరగారూ కాబోయే మా శ్రీవారూ
మనసులు పొంగే ఈవేళా తథాస్తు పలికెను దేవతలు
డు : చిరంజీవి సౌభాగ్యవతి కాబోయే నా శ్రీమతి
మనసులు పొంగే ఈ వేళా మనకెందుకులే దేవతలు
చ1)డు పువ్వులు మనకథ పాడేను విను... వినూ
ప్రకృతియే దీవించేనూ... నిన్ను...నన్నూ
తీయనైన స్నేహం చెరిగిపోని బంధం
మె : అదేకదా దైవం రచించిన వేదం ॥రాజరాజశ్రీ॥
చ2)మె నీ వడిలో నిదురించాలీ ఇలా... ఇలా
నీ గుండెలలో నిలవాలీ సదా...సదా
దైవ సన్నిధానంలో మనకు పెళ్ళి జరగాలీ
డు : మనసుంటే చాలూ మనిషేగా దైవం ॥చిరంజీవి॥
చ3)మె చూడ నా కళ్లల్లో నీ రూపు చూడ
డు : నేడు...మన కలలన్నీ పండేను నేడు
మె : నీ వెంట నేను వుంటాను నీడగా
డు : ఏనాటికీ నీ తోడుగా

MOHANPUBLICATIONS.COM

మోహన్ పబ్లికేషన్స్, కోటగుమ్మం,రాజమండ్రి -1.

ఆధ్యాత్మిక జ్యోతిష, వాస్తు, వైద్య, మంత్రశాస్త్రాది గ్రంథములకొరకు....



ఇద్దరు: మనకింక ప్రతిరోజు ఒక పండుగ ॥రాజరాజశ్రీ॥

**నిజరూపాలు** **దాశరథి** **ఎస్.పి.బాలసుబ్రమణ్యం, వసంత**

డు : సింగపూరు లేడీ నీ అందమైన బాడీ
నా సొంతమైతే యెంత హాయిలే
కానివాళ్ళు చూస్తే నీమీద కన్నువేస్తే
నే గుండె పగిలి కూలిపోదునే
సింగపూరు లేడీ నా జోడీ

చ1)డు బేధింగ్ బ్యూటీ నీబాబు నాకు మామలే
ఓమై బేబీ ఈ బుచ్చి నీకు బావలే
లవ్‌లీ డార్లింగ్ నీమీద నాకు ప్రేమలే
ఓ మై స్వీటీ నీ చనువు కోరుకొంటినే
రానా ఇకరానా నీ చెంత చేరనా
కలసి యిాది అలసి సొలసి తేలిపోదునా ॥సింగ॥

మె : ఓ నాటీ బాయ్ ఓ సిల్లీ గై
చలాకి రాజా కిలాడి బాబూ
బలేగ తిక్క కుదిరెలే... ॥ఓనాటీ॥

చ2) : కోతలు కోశారూ బావగారూ
గోతిలో పడ్డారూ లేవలేరూ
నను బుట్టలోన వేయడం వట్టిమాటలే
లేనిపోని ఆశలన్ని పెంచుకోకులే

చ3)డు ఓ మైలవ్ బర్డ్ నీ మనసులోకి దూరనీ
ఓ మై ప్యారెట్ నీ వలపు లోతు చూడనీ

మె : ఓ మై లవ్‌బాయ్ ఆ లోతు చూడలేవులే
ఓ మై కౌవ్ బాయ్ నాతోటి ఈదలేవులే

డు : చూస్తా ట్రై చేస్తా నా స్పీడు చూపుతా

మె : చేస్తే విన్‌చేస్తే నీ చేతికందుతా

డు : తప్పకుండ నిన్ను నేను గెల్చి తీరుతా ॥సింగ॥

**కూతురు కోడలు** **కొసరాజు** **కె.వి.మహదేవన్** **ఎస్.పి.బాలసుబ్రమణ్యం**

డు : వింత వింత లోకంలో ఎంతెంతో తిరిగానూ
కళ్ళు తెరిచి చూచానూ నిజం తెలుసుకున్నాను

చ1) : నాదన్నది ఏమీ లేదూ నా అనువారెవరూ లేరూ
నా దేశమే నాయిల్లూ మనుషులంతా నా వాళ్ళూ
కళ్ళుతెరచి చూచానూ- నిజం తెలుసుకున్నాను ॥వింత॥



చ2) : బ్రతుకు బాటలో ఎన్నో ఎన్నో ఎదురుదెబ్బలు తిన్నానూ
అదరక వున్నానూ బెదరక వున్నానూ
ధీమాగా ఉన్నాను కష్టమంటే కలవరపడను
సుఖమొస్తే సంబరపడను అంతా నా మంచికని
అడుగు ముందుకేస్తానూ కళ్ళు తెరచి చూచానూ-
నిజంతెలుసుకున్నాను ॥వింత॥

చ3) : ఉన్నవాడు తనకున్నది చాలక దోపిడిచేస్తూవున్నాడు
జలసాలతో వున్నాడు సరదాలతో వున్నాడు
కన్నుగానకున్నాడు కలవాళ్ళకు ఆశలు మెండు
నిరుపేదకు బాధలు మెండు రోజులిప్పుడు మారాయి
మనుషులింకా మారాలి కళ్ళుతెరచి చూచానూ-
నిజం తెలుసుకున్నాను ॥వింత॥

**కూతురు కోడలు** **దాశరథి** **ఎస్.పి.బాలసుబ్రమణ్యం,వసంత**

MOHANPUBLICATIONS.COM

డు : గాజులు ఘల్లనగానే జాజులు ఝుమ్మనగానే
నీవే అనుకున్నాలే అది నీవే అనుకున్నాలే
గాజులు ఘల్ ఘల్లనగానే జాజులు ఘుమ్ ఘుమ్మనగానే
నీవేఅనుకున్నాలే అది నీవే అనుకున్నాలే

మె : తుమ్మెద ఝుమ్మనగానే తుమ్మెద ఝుమ్మనగానే
నీవే అనుకున్నానులే అది నీవే అనుకున్నానులే
తుమ్మెద ఝుమ్‌ఝుమ్మనగానే తెమ్మెర రారమ్మనగానే
నీవే అనుకున్నాలే అది నీవే అనుకున్నానులే

డు : నీ కాటుక కన్నుల సొగసు నీ చెంగునదూకే వయసు
నన్నెంతో తొందరచేసే నీ కౌగిట బందీచేసే
వెచ్చని వెన్నెలలోన విచ్చిన కలువనుచూసి
నీవే అనుకున్నాలే అది నీవే అనుకున్నాలే

మె : నీకదిలే పెదవులు చూసి నా మెరిసే చెక్కిలి మురిసె
నీ వెచ్చని వొడిలోచేరి నామనసే పొంగెను నేడే
కోయిల కోయనగానే- కొమ్మల వోయనగానే
నీవే అనుకున్నాలే అది నీవేఅనుకున్నాలే

డు : నలనల్లని ఆకాశంలో తెలతెల్లని మేఘంలాగా
నీ నీలికురులలో విరిసే మరుమల్లెలు నావేనావే

మె : నీ హృదయపు పందిరిమీద పెనవేసిన మమతల తీగ 2సార్లు
విరబూసిన వలపుల పూలే ఏనాటికి నావేనావే ॥గాజులు॥

మోహన్ పబ్లికేషన్స్, కోటగుమ్మం,రాజమండ్రి -1.

ఆధ్యాత్మిక జ్యోతిష, వాస్తు, వైద్య, మంత్రశాస్త్రాది గ్రంథములకొరకు....





**బంగారుపంజరం** దేవులపల్లి కృష్ణశాస్త్రి ఎస్.రాజేశ్వరరావు ఎస్.పి.బాలసుబ్రమణ్యం

డు : పైరుగాలీ పడుసుపైట పడగలేసీ ఆడేను
గుండెపైని గుళ్ళ పేరు వుండలేక వూగేను
ఆగలేక రాస కొడకా- సైగ చేసేవెందుకు?
సైగెందుకు?
గట్టుకాడ ఎవరో ! సెట్టునీడ ఎవరో !
నల్ల కనుల నాగస్వరము ఊదేరు ఎవరో...

**బంగారుపంజరం** ఎస్.రాజేశ్వరరావు ఎస్.పి.బాలసుబ్రమణ్యం,జానకి

మె : శ్రీగిరి శిఖర విమాన విహారీ
శ్రీశివ మూర్తి దేవేరీ
బౌనని సెలవిమ్మా
తల్లీ- అవునని సెలవిమ్మా

**బంగారుపంజరం** దేవులపల్లికృష్ణశాస్త్రి ఎస్.రాజేశ్వరరావు ఎస్.పి.బాలసుబ్రమణ్యం,జానకి

డు : మనిషే మారేరా రాజా మనసే మారేరా
మనసులో- నా మనసులో సరికొత్త మమత లూరేరా ॥మనిషే॥
ఏచోట దాగేనో ఇన్నాళ్ళూ ఈ సొగసు
ఆ తోట పువ్వులేనా అలనాటి లతలేనా ॥మనిషే॥
ప్రతి పొదలో ప్రతి లతలో
పచ్చనాకుల గూడేరా
గూట గూట దాగుండి కొత్త గువ్వపాడేరా ॥మనిషే॥
డు : అడుగడుగున జగమంతా అనురాగపు కనులకు
కులుకుతూ కొత్తపెళ్ళి కూతురిలా తోచెనే
ఆనాటివె పువ్వులైనా- అలనాటివె లతలైనా
మనసే మారేనే రాణీ మనసే మారేనే ॥మనిషే॥

**మంచిమిత్రులు** సి.నారాయణరెడ్డి ఎస్.పి.కోదండపాణి ఎస్.పి.బాలసుబ్రమణ్యం, పి.సుశీల

మె : నాలుగువైపుల గిరిగీసి ఆపై సన్నని తెరవేసీ
ఎదురు ఎదురుగా ఆడేఆట ఎదలు పొంగగా ఎగిరే ఆట-
ఉయ్యాల జంపాలలూగించు సయ్యాట
చ1) : లేడికళ్ళు మెరిసిపోగా -లేతకళ్ళు అలసిపోగా
నడుములు చేయగ నాట్యాలు నుదుటను జారగ ముత్యాలు
చిలిపిగ ఆడే లలన ఆట
చెలరేగు పరువాల బులిపించు చెలగాట ॥నాలుగు॥



డు : కన్నె వయసే బంతి ఆట కడమ వయసే వింత ఆట
ఇపుడు ఆడును చరణాలు అపుడు ఆడును హృదయాలు
అనుభవసారం చెప్పాడమ్మా ఘన సన్మానం చెయ్యాలమ్మా
నాలుగువైపుల పెనవేసి
ఆ పై తలపై తెరవేసీ ఎదురు ఎదురుగ నిలవండమ్మా
తనివి తీరగా కొలవండమ్మా
వచ్చాడు- వచ్చాడు మొనగాడు అమ్మమ్మ ॥నాలుగు॥

**మంచిమిత్రులు** ఎస్.పి.కోదండపాణి ఎస్.పి.బాలసుబ్రమణ్యం,పి.సుశీల

డు : ఓరచూపులు చూడకముందే ఒళ్ళు ఎందుకే ఝల్లుమనె
చేత్తో యిలాగ తాకకముందే చెక్కిలి ఎందుకే ఎర్రబడె?
మె : చేరదీసి చేసే చేతలు తెలిసిన చెక్కిలి చెమరించె
ఎర్రని పెదిమలు ఎర్రని బుగ్గలు ఏకం అవునని పులకించె
డు : పండుగచేసే పరువాలెందుకు పైటచాటున దాగినవి
మె : దాగుడుమూతలు ఆగుటవలనే మూగకోరికలు పెరిగినవి
డు : నీలో రేగిన చిలిపి ఊహలూ నాలో ఎందుకు పొంగినవీ
డు : నేనూ నువ్వూ ఒకటేకనుక మేనులు కలసి కరిగినవి ॥ఓర॥
మె : నవనవలాడే నవ్వులు ఏమని చెవిలో గుసగుసలాడినవి
డు : ముద్దుల మూటలు కట్టేమదిలో కొద్దిగ చోటు అడిగినవి
మె : తామరకన్నులు కోమలి ఆశలు తనువు నేలపెనవేసినవి
డు : తనివితీర చెలికాని మోవిపై తన్మయ మధువులు గ్రోలమని ॥ఓర॥

**పుట్టినిల్లు- మెట్టినిల్లు** సత్యం ఎస్.పి.బాలసుబ్రమణ్యం

డు : ఇదే పాట ప్రతీచోటా ఇలాగే పాడుకుంటాను
పలుకలేని వలపులన్నీ పాటలో దాచుకుంటాను ॥ఇదే॥
నువు బాటలో నడయాడగా నాపాట నీడను సాగను
నువు నీటిలో తిరుగాడగా నాపాట అలగా మారును
ఆ పాటయే నీపైటతో సయ్యాటలేవో- ఆడును
సయ్యాటలేవో- ఆడును వెంటాడును- వేటాడును ॥ఇదే॥

**పుట్టినిల్లు- మెట్టినిల్లు** సి.నారాయణరెడ్డి సత్యం ఎస్.పి.బాలసుబ్రమణ్యం

డు : బోల్తా పడ్డావే పిల్లదానా చెమ్కీ తిన్నావే చిన్నదానా
ఇలా చూడు బలే జోడు కోరినోడు కూడినాడు
చ1) : నీ మీదే నా పంచప్రాణాలూ- ఇక చేద్దామా సరిగంగ స్నానాలూ
ఏమి అలకా? రామచిలకా ఉలికి పడకే వలపుమొలకా? ॥బోల్తా॥

MOHANPUBLICATIONS.COM

మోహన్ పబ్లికేషన్స్, కోటగుమ్మం,రాజమండ్రి -1.

ఆధ్యాత్మిక జ్యోతిష, వాస్తు, వైద్య, మంత్రశాస్త్రాది గ్రంథములకొరకు....



చ2) : అందాల నీ నడుమూ ఊగింది అమ్మమ్మొ నాగుండె ఆగింది
హల్లో హల్లో పడుచుపిల్లో పెళ్ళి గుళ్ళో తాళి మెళ్ళో ॥బోల్తా॥

**పుట్టినిల్లు- మెట్టినిల్లు** **సి.నారాయణరెడ్డి** **ఎస్.పి.బాలసుబ్రమణ్యం**

డు : ఇదే పాట- ప్రతీ చోటా ఇలాగే పాడుకుంటాను
పలుకలేని వలపులన్నీ పాటలో దాచుకుంటాను ॥ఇదే॥
చ1) : నాపాట విని మురిశావు- ఆపైన నను వలచావు
కలలాగ నను కలిశావు- లతలాగ పెనవేశావు
ఒక గానమై ఒక ప్రాణమై జతగూడి మనమున్నాము
ఉన్నాము- ఉన్నాము ॥ఇదే॥
చ2) : నాదేమి ఉందని భ్రమసేవు నేదేమి లేదని విడిచేవు
ఆ మూడుముళ్ళను మరిచేవు నా పాల మనసును విరిచేవు
ఈ నాడు నను విడినాడినా ఏ నాటికైనా కలిసేవు
నువు కలిసేవు- నను కలిసేవు ॥ఇదే॥

**అత్తలూ- కోడళ్లు** **ఆత్రేయ** **కె.వి.మహదేవన్** **ఎస్.పి.బాలసుబ్రమణ్యం,పి.సుశీల**

MOHANPUBLICATIONS.COM

డు : పాలపిట్ట పాలపిట్ట పరుగులెందుకు నీకు
వరసైన బావతోటి వాదులెందుకూ?
మె : పాలపిట్ట వెంట నీకు పరుగులెందుకు? అంత
వరసైన బావవైతే వాదులెందుకూ?
డు : టెక్కులు నిక్కులు ఎన్నాళ్ళూ నీకు
ముక్కుతాడేసిన మూన్నాళ్ళే
మె : గీరలు జోరులు ఎన్నాళ్ళూ నాగాలి తగిలితే రెన్నాళ్లే ॥పాలపిట్ట॥
మె : గాజుల గలగల వింటేచాలు రాతిరి నిద్దురపోలేవు
డు : పక్కన నేను వుంటేచాలు పగలే కలలు కంటావు
కాపురమంటూ ఏర్పడితే నా ఆకలి నీకే తెలియాలీ
మె : దీపం పెడుతూ నేనుంటే నా ఆశలు నువ్వే తీర్చాలి ॥పాలపిట్ట॥

**అత్తలూ- కోడళ్ళు** **ఆత్రేయ** **ఎస్.పి.బాలసుబ్రమణ్యం,పి.సుశీల**

డు : చీరకు రవికందమా? రవికకు చీరందమా?
చిలకమ్మా ఒక్కమాట చెప్పమ్మా-
మె : పైటకొంగు చుట్టచుట్టి పైటన్నం గంపనెట్టి
డు : కోక కాస్త ఎత్తికట్టి గట్టుమీద నడుస్తుంటె
నడక అందమా? ఆ నడుము అందమా?
మె : చీరకు రవికందమా? రవికకు చీరందమా?
చిలకమ్మా ఒక్కమాట అడుగమ్మా



డు : పైరగాలి వీస్తుంటే పంటచేలు వూగుతుంటే
మె : ముందు ముందు పంట తలచి మురిసిపోతు నువ్వుంటే
నువ్వు అందమా? నీ గర్వమందమా?
డు : చీరకు రవికందమా? రవికకు చీరందమా?
చిలకమ్మా ఒక్కమాట చెప్పమ్మా
మె : ముద్దను పెడుతుంటూ- నా మొగం నువ్వు చూస్తుంటే
డు : ముద్ద ముద్దకొక ముద్దు కొసరినేను కోరుతుంటే
కోరికందమా నీ కోపమందమా?

**అత్తలూ- కోడళ్ళూ** **అప్పలాచార్య** **ఎస్.పి.బాలసుబ్రమణ్యం, స్వర్ణలత**

డు : బలె బలె బలె బావయ్యో గబ గబ గబ రావయ్యో
పట్టుగా గట్టిగా సూటిగా ఎక్కిఎక్కి యాతాము తొక్కవయ్యా
మె : బలె బలె బలె అమ్మాయీ గబ గబ గబ రాలేనే
పట్టుగా గట్టిగా సూటిగా ఎక్కి ఎక్కి యాతాము తొక్కలేనే
డు : పంచె ఎగా కట్టుకోనీ- తలపాగా చుట్టుకొని
ఊతకర్ర పట్టుకొనీ తొక్కాలి- జరుకుండ తొక్కాలీ
మె : కాళ్ళు వణుకుతున్నాయీ- కళ్ళు తిరుగుతున్నాయీ
గుండెలదురుతున్నాయీ - అమ్మాయీ
డు : యాతాము తొక్కకుంటె యాపారం సాగదయ్యా
యాపారం సాగకుంటే- మన కడుపులు మాడునయ్యా
మె : కూటిదిగులు నీకేలా- కోటివిద్యలున్నాయీ
బస్తీకి చేరుకుంటే -బతకలేకపోతామా ॥బలెబలె॥
డు : డబ్బులున్న బాబులకే- జబ్బులున్న బాబాయిలకే బస్తీబతుకులు కావాలీ
మనకొద్దయ్యో ఆబడాయి మనకొద్దయ్యో
అవకాశమేకలిసొస్తే అందలమే ఎక్కేద్దాం
కలిసి రాకపోతేనూ- ముంచేస్తా నీ టక్కరిబాబును ముంచేస్తా ॥బలె॥

**దేశమంటేమనుషులోయ్** **సి.నారాయణరెడ్డి** **ఎస్.రాజేశ్వరరావు** **ఎస్.పి.బాలసుబ్రమణ్యం,పి.సుశీల**

డు : నాలో నేడేల ఈ గిలిగింతలు
ఏనాడు కానరాని వింతలు- ఈ వింతలు
డు : నీలో- ఈనాటి పులకింతలు
నాకోసం దాచుకున్న వింతలు- కవ్వింతలు
మె : సూటిగ నీవంక చూడగలేను
చూడనిదే యింక నిలువగలేను
డు : దాచిన దాగని పాట- వేసెను ప్రేమకు బాట

మోహన్ పబ్లికేషన్స్, కోటగుమ్మం,రాజమండ్రి -1.

నీ పయ్యెద సయ్యాట- నాయెదలో చెలగాట
కమ్మని వలపే కానుక కాగా కౌగిట కరిగించే తరుణం కాదా
మె : పచ్చల పల్లకి రానీ- పందిట పెళ్ళి కానీ
ముద్దులు కురిసే రేయి- ముందున్నది లేవోయ్ ॥నాలో॥
డు : నీలో- ఈనాటి ఈ పులకింతలు
నా కోసం దాచుకున్న వింతలు- కవ్వింతలు ॥నాలో॥

**దేశమంటే మనుషులోయ్ శ్రీశ్రీ ఎస్.రాజేశ్వరరావు ఎస్.పి.బాలసుబ్రమణ్యం, సుశీల**

డు : బంగరు పండిన- భాగ్యం నిండిన మంగళ భారతదేశం
ప) : బంగరు పండిన- భాగ్యం నిండిన
మంగళ భారతదేశం - మంగళ భారతదేశం
నీతిని కొలిచిన- జాతిగ నిలిచిన
భూతలస్వర్గ నివేశం- పవిత్ర భారతదేశం
వెనుకటి గాధలు తలచిన ఫలమేమి నేటి పరిస్థితి సూటిగ కనరేమి
మంచిని త్రుంచిన- వంచన పెంచిన
స్వార్ధపరులదీ దేశం- వేదన నిండిన
బాధలు పొంగిన- పేదల నరక నివాసం
ఇది మనభారతదేశం - ఇది మన భారత దేశం
దేశమంతటా సంపద పెంచే సాధనాలు తమ సొంతం చేసుకొని
ధన స్వామ్యమ్ పెరిగింది- ధన స్వామ్యమ్ పెరిగింది
దానవ శక్తిగ మారింది- మనిషిని బానిస చేసింది
మనిషిని బానిస చేసింది
ధనిక స్వాములదాస్యం చేసీ- ఆకలితో అల్లాడే వాళ్ళకు
యంత్ర భూతములకోరలు తోమీ చీకటిలో మసిబారిన వాళ్ళకు
శ్రమపడి పెంచిన సంపద- పరుల ఖజానా నింపగ
అట్టడుగున అణగారిన వాళ్లకు
లేదా యింక విముక్తి కాపాడే ఘనశక్తి
పతితులారా భ్రష్టులారా - బాధాసర్ప ద్రుష్టులార
దగాపడిన తమ్ములార- ఏడవకండేడవకండీ నేనున్నా! నేనున్నాను!
మీ కోసం నడుంకట్టి- నా ప్రాణం పణం పెట్టి
స్వార్ధగుణం పరిమార్చగ- సమధర్మం స్థాపించగ
నేనున్నా! నేనున్నా! నేనున్నాను! నేనున్నాను!
కన్నులు తెరిచెను కార్మికలోకం - పీడకులారా పోపొండి
పిడికెళ్ళెత్తెను శ్రామికవర్గం- వంచకులారా చావండి



జనస్వామ్యమ్ గెలిచింది- ధనస్వామ్యమ్ ముగిసింది
సమస్త సంపద ప్రజలకు దక్కగ - సమానత్వమే వెలసింది
సమానత్వమే వెలసింది- నేడే పండుగ ఈనాడే పండుగ
కార్మిక జాతి ఆశాజ్యోతి ఆకాశాలే నిండగ- ఆడీపాడే పండుగ
నేడే పండుగ ! ఈనాడే పండుగ!

**దేశమంటేమనుషులోయ్ శ్రీశ్రీ ఎస్.పి.బాలసుబ్రమణ్యం,పి.సుశీల**

డు : సిరులు పండే జీవగడ్డని- మోసపోయిన తమ్ముడా
దేశమంటే మట్టికాదోయ్- దేశమంటే మనుషులోయ్
దేశమంటే మనుషులోయ్
గాలికి ధూళికి పెరిగే పాపలు- జాతికి తీరని అవమానం
కడుపులు మాడే పసివాళ్ళేనా- గాంధీ నెహ్రూ సంతానం
ఈసురోమని బాలలుంటే- దేశ మేగతి బాగుపడునోయ్
దేశమంటే మట్టికాదోయ్ - దేశమంటే మనుషులోయ్
తల్లిగ చెల్లిగ కల్పవల్లిగా - తరుణికి గౌరవమిచ్చిన దేశం
కూటికి గుడ్డకు దూరం చేసి- పడతుల పరువే తీసిందా
స్త్రీల శోకం ఘోర శాపం- ఆరిపోవని అగ్నికణమోయ్
పదులూ వందల కుటుంబాలూ- సంపద గుట్టలు వేసిన దేశం
వేలూ లక్షల కూలి జనాలను- వీధుల్లోనికి తోసిందా
నిజం తెలిసీ భుజం కలిపీ- ప్రజలకోసం కలిసిరావోయ్
దేశమంటే మట్టికాదోయ్- దేశమంటే మనుషులోయ్

**రాజయోగం వీటూరి సత్యం ఎస్.పి.బాలసుబ్రమణ్యం**

డు : ఏలోకాన- ఎవరైనా జవదాటలేరు- విధివ్రాత
ఏ నిముసాన- ఏమేమి జరుగునో
తెలియజాలము-విధివిలాసము ॥ఏలోకాన॥
ప్రజలను నడిపే యువరాజు- తాపడవను నడిపేనా
అతి సుకుమారి రాజకుమారి- కాలికిగజ్జెలు కట్టేనా
దిక్కూ మొక్కూలేని అభాగ్యుడు- దివ్యభోగములు పొందేనా
పతినెడబాసి- బ్రతుకేరోసి- పిల్లలకై విలపించేనా
పిల్లలకే విలపించేనా ॥ఏలోకాన॥
ఏలోకా ఎవరైనా జవదాటలేరు- విధిరాత
ఏ నిముషాన - ఏమేమి జరుగునో తెలియజాలము విధివిలాసము
చేయనినేరం తలపైమోసి - చెల్లికితోడై నిలచేనా
విధినెదిరించి సకలమువిడిచి మతివిహీనుడై తిరిగేనా

MOHANPUBLICATIONS.COM

ఆధ్యాత్మిక జ్యోతిష, వాస్తు, వైద్య, మంత్రశాస్త్రాది గ్రంథములకొరకు....





అన్నపూర్ణగా- అలరినతల్లి- అయ్యోదాసిగ బ్రతికేనా
ఎందుకు ఈ పరిశోధనా- ఏనాడు కలుగునో నీకరుణా
ఏనాడు కలుగునో నీ కరుణా ॥ఏలోకాన॥

**రాజయోగం** వేటూరి సత్యం ఎస్.పి.బాలసుబ్రమణ్యం, యస్.జానకి

మె : కాదులే -కలకాదులే ఔనులే నిజమౌనులే
నీవు నారాజువే... నేను నీదాననే....
దరిచేరగా- తమిదీరగా ఏ మే మో -కావాలి
డు : విరహాలలో - కెరటాలపై తీరాలు చేరాలి
మె : మరుమల్లె వాన- పూ పొదరింటిలోన మైమరచి పోవాలి
డు : అపురూపమైన నీ అణువణువులోన అందాల శిఖరాలు చూడాలి ॥కాదులే॥
డు : ప్రణయానికే - జయమౌననీ లోకాన చాటాలి
మె : గగనానికీ - ఈభూమికీ వంతెనలు- వేయాలి
డు : ప్రియమైనయోగం తీయని తేనెభోగం వరమేను- అనురాగం
మె : మనసారవలచి - తావలపించుకొనుటే ఇలలోన- ఘనరాజయోగం ॥కాదులే॥

**రాజయోగం** ఎస్.పి.బాలసుబ్రమణ్యం,పి.సుశీల

మె : సురచిర సుందరహాసా సుమధుర గానవిలాసా
రారా రసికావతంసా నా మానసరాజ హంసా
డు : రావేలా రసకేళీలోలా రారా తీయనివేళా
మె : నామదిలో- వసంతాలు పూచే కోరికలూ- తరంగాలు లేచే
నీతలపే- నీ పిలుపే కవ్వించి- నవ్వించి- ఆడించే? ॥రారా॥
మె : సాగెనురా- సరాగాల జోలా ఆగదురా- ఈ విరహాలజ్వాలా
ఆగదురా- ఈ విరహాలజ్వాలాబాలసురా- బేలసురా-
జాగేల- ఈ వేళ- గోపాలా ॥రారా॥

**నేనంటేనేనే** కొసరాజు కోదండపాణి త ఎస్.పి.బాలసుబ్రమణ్యం

డు : ఓ చిన్నదాన నన్ను విడిచి పోతావటే- పక్క
నున్న వాడిమీద నీకు దయరాదటే
ఒక్కసారి యిటు చూడు మనసు విప్పి మాటాడు
నిజం చెప్పవలె నంటే నీకు నాకు సరిజోడు
గుంతలకిడి గుమ్మ గుంతలకిడి గుమ్మ 2సార్లు
చ1) : నే చూడని జాణలేదు భూలోకంలో పిల్లా
నను మెచ్చని రాణిలేదు పైలోకంలో



కంటికి నచ్చావే చెంతకు వచ్చానే 2సార్లు
నిలవకుండ పరుగుతీస్తే నీవె చింత పడతావె ॥గుంత॥
చ2) : బెదిరి బెదిరి లేడిలాగ గంతులెయ్యకే
చేయిబట్టి అడిగినపుడు బిగువు చెయ్యకే 2సార్లు
రంగుచీర లిస్తానే 2సార్లు
రవల కమ్మ లేస్తానే
దాగుడు మూతలు వదలి కౌగిలి యిమ్మంటానే ॥గుంత॥
నీ నడుము బట్టి హంసలాగ నాట్యం చేస్తా
చ3) : నీ కౌగిటలో గుంగుమ్ముగ రాగం తీస్తాం
కారులో యెక్కిస్తా 2సార్లు
జోర్జోరుగ నడిపేస్తా
చెంప చెంప రాసుకుంలూ జలసాగా గడిపేస్తా పిపీ...పిపీ...

**నేనంటేనేనే** ఆరుద్ర ఎస్.పి.బాలసుబ్రమణ్యం,పి.సుశీల

MOHANPUBLICATIONS.COM

మె : ఒకే ఒక గులాబికై వాలిన తెమ్మెద లెన్నెన్నో
డు : ఒకే ఒక కోరిక రేపిన వింతలు యెన్నెన్నో
క్వాక్....క్వాక్....క్వాక్....
మె : సిరికోరి నసుచేరి తెరచాటున
చెలికాడు ఆడేను దోబూచులే
డు : కన్నులకు తెలియనిది కమ్మని మనసుకు తెలియనులే
అల్లరిలో ఆటలలో చల్లని మనసే దాగెనులే
డు : కోనేట కలహంస ఎటు ఈదినా తీరాన నాచెంత చేరాలిలే
మె : తళతళలు దక్కవులే దారినపోయే దానయ్యా
వెలలేని మక్కువలు నోచినవాని దనమయ్యా

**నేనంటే నేనే** తిప్పలాచార్య ఎస్.పి. కోదండపాణి ఎస్.పి.బాలసుబ్రమణ్యం, కౌసల్య

డు : రేయ్ బలె బలె బలె బలె
నరసింగ సామినిరా- నిన్నూ సలసక తింటారా
బలె బలె బలె బలె బలె బలె
హిరణ్యకసిపుడరా నిన్నూ యిరసక తింటారా ధమ ధమ ధమ ధమ
పిస్టలు వీరునిరా- ఇక నీయిష్టము సాగదురా కట కట కట కట
చచ్చినా వాడినిరా నీకై మళ్ళీ బ్రతికారా
మె : మామా మామా మామా పట్టుకుంటే కందిపొయ్యే
పువ్వులాంటి బిడ్డనలా నీళ్లలోకి నెడ్తావు మతిలేదా
నిన్ను తన్నకుండా విడిచిపెడ్తే తప్పుకాదా

మోహన్ పబ్లికేషన్స్, కోటగుమ్మం,రాజమండ్రి -1.

ఆధ్యాత్మిక జ్యోతిష, వాస్తు, వైద్య, మంత్రశాస్త్రాది గ్రంథములకొరకు....



మామా...మామా మామా మామా
డు : నెత్తిమీద గుడ్డవేసి చెత్త మొహందాచుకున్న సోమారీ
ఒరే... ఒరే....ఒరే....ఒరే... సోంబేరీ
పందికొక్కులాగ బలిసి పాడుపన్లు నేర్చుకున్న ఏబ్రాసీ
ఒరే ఒరే ఒరే ఒరే ఒరే సన్నాసీ
ఇద్దరు: దున్నపోతా బేబి నివ్వు తిండిపోతా బేబినివ్వు
తాగుబోతా బేబినివ్వు
మె : నీ బంగారు చేతులు కందేను పాపం
యెందుకు ఆ రాయి టక్కరిదానా... నిన్నొదులుతానా
డు : అనుకున్నదొకటి అయ్యేదొకటి
బోల్తాకొడ్తావులే బుల్ బుల్ పిట్టా
కత్తి గుండెల్లో దిగబోదులే ఉత్త డ్రామాల సరుకేనులే
ఏమారి పోతివి చాలా నా మీద కోపమదేలా
మె : నీమూతి మీసం కాలా ఏ మాత్రమూ నిన్ను విడజాలా
ఇద్దరు: హేండ్సప్ హేండ్సప్

**నేనంటేనేనే** దాశరథి ఎస్.పి.బాలసుబ్రమణ్యం,పి.సుశీల

డు : చాలదా యీ చోటు... రాదులే యేలోటు 2సార్లు
మె : ఎందులోను లేని సుఖం పొందులోనే ఉంది నిజం 2సార్లు
మె : కనులూ కనులూ కలుపుటకూ మనసులోనిది తెలుపుటకూ
డు : వలపుల ఊయల లూగుటకు కలల కడలిలో తేలుటకు
మె : అందరాని స్వర్గమేదో ఇందులోనే అందుటకు 2సార్లు
డు : వానకు తడిసిన మేనిలో వెచ్చని కోరికలూరగా
మె : ఎన్నడు తీరని ఆశలూ అన్నీ నేడే తీరగా
డు : కానరాని అందమంతా కనుల ముందు నిలువగా ॥చాలదా॥
మె : చెక్కిలి చెక్కిలి చేరగా ఏదో గుసగుస లాడగా
డు : ఉరుముల మెరుపుల జోరులో హృదయాలొకటై సోలగా
మె : మనకు తెలియని మైకంలోన మనసు ఒకటై పోవగా

**మట్టిలో మాణిక్యం** సత్యం రాజశ్రీ ఎస్.పి.బాలసుబ్రమణ్యం,బృందం

డు : హే ఎద్దుబండిచూడు ఒంటెద్దుబండిచూడు
ఆహఁ ఎద్దు మొద్దు అవతారం బండి తోలుతున్నాడు
పల్లెటూరి బైతుగాడు డియ్యాలో... అహఁ డియ్యాలో
దిష్ఠి బొమ్మలాగ వున్నాడు డియ్యాలో....
తుర్రుబుర్రుకారు... యిది డబ్బారేకుకారు....



టైరు పగిలిపోయిందా కారుపని గోవిందా
బస్తీ దొరసానులూ డియ్యాలో ఒహోఁ డియ్యాలో
బుట్ట బొమ్మల్లా వున్నారు డియ్యాలో ...
రివ్వురివ్వున సాగే గువ్వలాంటి కారు
ఎంతదూరమైనా యిది చిటికిలోన చేరూ
ఆఁ ఎవ్వరూపలేరు యిది ఇంగ్లీషుకారు
మా కారుముందు నీ బండి బలాదూర్ ॥పల్లె॥
పరుగెత్తే వరకే కారుజోరు చెల్లు.. కుంటు
పడిందంటే యినపకొట్టుకెళ్ళు...
మీ బోటు కారు కంటే
మా నాటు బండిమేలు... ఏ గట్టుపుట్టలడ్డున్నా
నెట్టుకుంటూ పోతుంది ॥బస్తీ॥
పల్లెటూరి బైతుగాడు డియ్యాలో
అహ డియ్యాలో దిష్ఠి బొమ్మలాగ వున్నాడు డియ్యాలో
లా ల్లల...లల లాల్లల...లల

**మట్టిలో మాణిక్యం** సి.నారాయణరెడ్డి ఎస్.పి.బాలసుబ్రమణ్యం

డు : రింజింమ్ రింజిమ్ హైదరాబాద్
రిక్షావాలా జిందాబాద్
మూడుచక్రములు గిరగిర తిరిగితే
మోటారు కారు బలాదూర్ ॥రిం॥
చ1) : అటు చూస్తే చార్మినారూ యిటు చూస్తే జుమ్మా మసీదు
ఆవంక అసెంబ్లీహాలు ఈవంక జూబ్లిహాలు తళ తళ మెరిసే.....
తళ తళ మెరిసే హుసేను సాగరు దాటితే సికింద్రాబాదూ ॥రిం॥
చ2) : ఒక తలపై రూమీ టోపి ఒకతలపై గాంధీ టోపీ
క్యా భాయ్ అని అంటాడొకడు ఏమోయ్ అని అంటాడొకడు
మతాలు భాషలు వేరైనా మనమంతా భాయి భాయీ ॥రిం॥
చ3) : ఉన్నవాడికి తింటే అరుగదు లేని వాడికి తిండే దొరుకదు
పరుపులున్నా పట్టదు నిదుర కరకు నేలను గురకలు వినరా
హెచ్చుతగ్గులు తొలిగే రోజు ఎప్పుడొస్తుందో ఏమో ॥రిం॥

**మట్టిలోమాణిక్యం** ఆత్రేయ ఎస్.పి.బాలసుబ్రమణ్యం

డు : నా మాటే నీ మాటై చదవాలి
నేనంటే నువ్వంటూ రాయాలి
అ ఆ.... ఇ ఈ... ఉ ఊ.... ఎ ఏ

MOHANPUBLICATIONS.COM

మోహన్ పబ్లికేషన్స్, కోటగుమ్మం,రాజమండ్రి -1.

ఆధ్యాత్మిక జ్యోతిష, వాస్తు, వైద్య, మంత్రశాస్త్రాది గ్రంథములకొరకు....





అ ఆ....ఇ ఈ....ఉ ఊ.....ఎ ఏ
చ1) : మట్టిలో రాసిన రాతలు గాలికి కొట్టుకుపోతే
ఎట్లాగా... ఎట్లాగా...
మె : మనసున రాసి మననం చేస్తే
జీవితమంతా వుంటాయి.... నిలుచుంటాయి
డు : ఆమాటే నిజమైతే నేర్పమ్మా
మనసంతా రాసేస్తాకోకమ్మా ॥నామా॥
పడవా... కడవా.. చిలకా... పలకా....
డు : కొండలు కోనలు ఏ చదివాయి
కో అంటె అవి కో అంటాయి...కో అంటాయి
హృదయాలుండి కదిలాయంటే
చదువులు చదవకే వస్తాయి... బదులిస్తాయి
ఆ చదువే నేనింకా చదవాలి ఆ చదువె నీనుంచీ రావాలి
అహఁ... అహఁ... హఁ... హఁ...ఓహోఁ... ఓహోఁ...ఓహోఁ...హో....

**జేబుదొంగ** ఆరుద్ర చక్రవర్తి ఎస్.పి.బాలసుబ్రమణ్యం,పి.సుశీల

డు : రాధా అందించు నీ లేత పెదవి
యెహే లాలించి తీరాలి తనివి
మె : గోపీ నాలోని అందాలు నీవి ఓహో నీ రాగబంధాలు నావి
సరె- పద- ఇటు మనసు పొంగినది మధువులూరినవి
మమత గుండెలో నిండిపోయినది ॥రాధా॥

చ1) : చెంపల్లోన కెంపులున్నవి- వంపుల్లోన వలపులున్నవి
ఇంపూ సొంపూ మధుర మధురమాయె
నీ పేరే తీయనై నది నీ రూపే కమ్మనైనది
నీ మనసే చల్లనైనది నీ తోడే వెచ్చనైనది
యెహే సొగసు ఉయ్యాల లూగింది
ఓహో వయసు వయ్యార మొలికింది ॥రాధా॥

చ2) : మేనూ మేనూ వీణలైనవి మెల్లగ చేతులు మీటుచున్నవి
ఏదో గానం మోగుతున్నదోయీ
చెలరేగే చిలిపి వూహలు పులకించే పడుచుగుండెలు
చిగురించే కొత్త ఆశలు పెనవేసే రెండు తనువులు
ఓహో వలపు కెరటాల మునగాలి
అహ మధుర ప్రణయాల తేలాలి ॥రాధా॥



**జేబుదొంగ** ఆత్రేయ ఎస్.పి.బాలసుబ్రమణ్యం

డు : గోవిందో గోవిందా గుట్టు కాస్తా గోవిందా
లడ్డులాంటి పడుచుపిల్ల అర్ధరాత్రి దొరికిందంటే
అంతకన్నా షోకుందా ఇంతకన్నా ఛాన్సుందా
మె : గోవిందో గోవిందా కుఱ్ఱవాడూ గోవిందా
పిల్లగాలికి గుబులురేగి పిచ్చి పిచ్చి వేషాలేస్తే
గూబ గుయ్యిమంటుందోయి జలుబు వదిలిపోతుందోయి
చ1) : దాచేస్తే దాగేదికాదు అందం మార్చేస్తే మారేదికాదు రూపం
దోచుకోను దొరికేదికాదు అందం మెచ్చుకుంటే లొంగేదికాదు రూపం
ఆడపిల్లలింతేలే అడుగుతుంటే బెట్టేలే మెల్లంగ మెత్తబడి పోతారులే
కొంటె కుఱ్ఱాళ్ళింతేలే వెంటబడి వస్తార్లే
సైఁ అంటే వెఱ్ఱిముఖం వేస్తారులే
అయ్ ఒక్కసారి సఁయ్యని చూడు- గోవిందా
అహఁ వచ్చాడయ్యా మొనగాడు గోవిందా ॥గోవిందా॥
చ2) : ఇమ్మంటే ఇచ్చేదికాదు మనసు
రమ్మంటే వచ్చేదికాదు వయసు
వద్దంటే ఉరికింది నాలో వయసు
వదలొద్దు అంటుంది నిన్నే మనసు
చల్లగాలి వేస్తుంది చలిముంచుకొస్తుంది
వేడెక్కిపోతుంది లోలోన
లోపలున్న చలిచలికి పైనవున్న వేడికి
జత కుదిరిపోతుంది మనలోన
ఇంతకన్నా ఏం చెప్పేది- గోవిందా
అహఁ ఎందుకింత నేనాగేది- గోవిందా ॥గోవిందా॥

**జేబుదొంగ** ఆరుద్ర ఎస్.పి.బాలసుబ్రమణ్యం,పి.సుశీల

డు : రేగాడు రేగాడు కుఱ్ఱాడు ఇంక ఆగమన్న ఆగేట్టు లేడు
ఆగాడు ఆగాడు ఇన్నాళ్ళు ఇంక ఆగలేక రేగాడు యీనాడు ॥రేగాడు॥
పరువాన వున్నాడు పదునెక్కి వున్నాడు
పగబట్టి వచ్చాడు అమ్మో ప్రాణాలు తీస్తాడు ॥రేగాడు॥
బిగువైన అందాలు పిలిచి కవ్విస్తుంటే
మగశిరికి రోషాలు చెలరేగుతుంటే
ఏలాగు ఆగేది తస్సదియ్య
యీ రోజెట్టా గడిచేది తస్సదియ్య ॥ఆగాడు॥

MOHANPUBLICATIONS.COM

మోహన్ పబ్లికేషన్స్, కోటగుమ్మం,రాజమండ్రి -1.

ఆధ్యాత్మిక జ్యోతిష, వాస్తు, వైద్య, మంత్రశాస్త్రాది గ్రంథములకొరకు....



చ1) : ఆ కొన్న నీకళ్ళు బాకుల్లా దూస్తుంటే
ఆకల్లే నావళ్ళు అల్లాడిపోతుంటే
పగలొక్క యుగమైంది అమ్మమ్మె
సొగసేమో సెగలైంది- ఆయ్ ॥రేగాడు॥
నీ నడుములోవుంది నెరజాన్ పూవు
నీ నడకలోవుంది వగలాడి పొగరు
కసిపుట్టు కొస్తుంది తస్సదియ్య
నీ కథ తేల్చమంటుంది తస్సదియ్య ॥ఆగాడు॥

**జేబుదొంగ** **ఆరుద్ర** **ఎస్.పి.బాలసుబ్రమణ్యం,పి.సుశీల**

దు : రామలింగం సోమలింగం శంభులింగం బోడిలింగం
చూశారా పిల్లదాన్ని షోకైన కుఱ్ఱదాన్ని
తోసింది ఒక్కతోపు పడ్డాను ప్రేమలో
శంకరమ్మ వెంకటమ్మ సుందరమ్మ అప్పలమ్మ
వచ్చాడు పిల్లగాడు వాడుత్త పిచ్చివాడు
తిరిగాడు నా వెంట పడ్డాడు- ప్రేమలో
చూసింది చూపు అబ్బ- ఆ చూపు లాఠీదెబ్బ
ఒళ్ళంత వేడెక్కెరో అయ్యయ్యొయ్యొ
నా కొంప మునిగిందిరో ॥రామ॥
నా కొంగు లాగుతాడు నా బుగ్గ గిల్లుతాడు
పైపైన పడతాడమ్మొ చాటొద్దా మాటొద్దా సరసానికి ॥శంకర॥
సరసాలు ఆడనంటే పడతాను ఏటిలోన
అబ్బబ్బ చావొద్దురా నీ ముద్దు యీ పొద్దు తీరేనురా ॥రామ॥

**జేబుదొంగ** **ఆత్రేయ** **ఎస్.పి.బాలసుబ్రమణ్యం,పి.సుశీల**

దు : నీలాల నింగిలో మేఘాల తేరులో ఆవాలుపుంతలో నీ కౌగిలింతలో
నిలువెల్లా కరిగిపోనా నీలోన కలిసిపోనా
ఆ నింగికి నీలం నీవై యీ నేలకు పచ్చన నేనై
రెండూ కలిసిన అంచులలో రేపూ మాపుల సంధ్యలలో
ఎఱ్ఱని పెదవుల ముద్దులుగా నల్లని కన్నుల సుద్దులుగా
మెల్లగ చల్లగ మెత్తగ మత్తుగ హత్తుకుపోయి
నిలువెల్లా కరిగిపోనా నీ లోన కలిసిపోనా ॥నీలాల॥
నా హిమగిరి శిఖరం నీవై నీ మమతల మంచును నేనై
ఆశలు కాచే వేసవిలో తీరని కోర్కెల తాపంలో
శివపార్వతుల సంబరమై గంగా యమునల సంగమమై



ఉరకల పరుగుల పరువములోన ప్రణయములోన
నిలువెల్లా కరిగిపోనా నీలోన కలిసిపోనా ॥నీలాల॥

**ముద్దమందారం** **జంధ్యాల రమేష్‌నాయుడు** **ఎస్.పి.బాలసుబ్రమణ్యం**

దు : మందారం - ముద్దమందారం
మందారం- ముద్దమందారం
ప) : ముద్దుకే ముద్దొచ్చే మువ్వకే నవ్వొచ్చే
ముద్దుకే ముద్దొచ్చే మందారం
మువ్వల్లే నవ్వింది సింగారం
ముద్దమందారం ముగ్ధశృంగారం 2సార్లు
చ1) : అడుగులా అష్టపదులా నడకలా జీవనదులా
పరువాల పరవళ్ళు పరికిణీ కుచ్చిళ్ళు విరివాలు జడకుచ్చుల సందళ్ళు
కన్నెపిల్లాకాదు కళల కాణాచి కలువ కన్నులా కలల దోబూచి
చ2) : పలుకులా రాచిలకలా అలకలా ప్రేమమొలకలా
మలిసంజ వెలుగుల్లో నారింజ రంగుల్లో కురిసేటి పగడాల వడగళ్ళు
మల్లె పువ్వా కాదు- మరులమారాణి
బంతి పువ్వా పసుపు- తానుపారాణి

**ముద్దమందారం** **జంధ్యాల- రమేష్‌నాయుడు** **ఎస్.పి.బాలసుబ్రమణ్యం**

దు : షోలాపూర్ చెప్పులు పోయాయి
నా షోలాపూర్ చెప్పులు పెళ్ళిలో పోయాయి
అవి కొత్తవి మెత్తవి కాలికి హత్తుకుపోయేవీ
ఇది షోలాపూరు లెదరు- యాజులైటు యాజు ఫెదరు
సూటెట్టు ఎనీ లెదరూ- దీని తొడిగి చూడు బ్రదరూ
అని మురిపించి మురిపించి కొనిపించాడా కొట్టోడూ
జత నెంబరేమో ఆరు- వెలచూస్తే ఇరవై ఆరు
తొడిగేను ఒక్కమారు- వెళ్ళేను పాతవూరూ
ఒక్కసారైనా పాలిషు కొట్టందె- కొట్టేశాడెవడో

**ముద్దమందారం** **జంధ్యాల-రమేష్‌నాయుడు** **2ఎస్.పి.బాలసుబ్రమణ్యం**

దు : అలివేణి ఆణిముత్యమా నీ కంట నీటిముత్యమా
ఆవిరి చిగురో ఇది ఊపిరి కబురో
స్వాతివానా లేత ఎండలో జాలి నవ్వా జాజిదండలో
మె : అలివేణీ ఆణిముత్యమా- నాపరువాలా ప్రాణముత్యమా
జాబిలి చలువో ఇది వెన్నెల కొలువో
స్వాతివానా లేత ఎండలో- జాజి మల్లీ పూల మేడలో

MOHANPUBLICATIONS.COM

ఆధ్యాత్మిక జ్యోతిష, వాస్తు, వైద్య, మంత్రశాస్త్రాది గ్రంథములకొరకు....





డు : కుదురైన బొమ్మకీ కులుకు మల్లెరెమ్మకీ
నుదుట ముద్దుపెట్టనా బొట్టుగా
మె : ఒద్దంటే ఒట్టుగా
డు : అందాల అమ్మకీ కుందనాల కొమ్మకీ
అడుగు మడుగులొత్తనా మెత్తగా
మె : అవునంటే తప్పుగా
మె : పొగడలేని ప్రేమకీ పొన్నచెట్టు నీడకీ
పొగడ దండలల్లుకోనా పూజగా
డు : పులకింతల పూజగా
మె : తొలి జన్మల నోముకీ దొర నవ్వుల స్వామికి
చెలిమై నేనుండిపోనా నీడగా
డు : మరుమల్లెలు చల్లగా

**ముద్దమందారం** ఎస్పిబాలసుబ్రహ్మణ్యం

డు : నీలాలూ కారేనా కాలాలూ మారేనా
నీ జాలి నేపంచుకోనా- నీలాలి నే పాడలేనా
జాజీ పూసేవేళ జాబిల్లి వేళ- పూలా డోలా నేను కానా
ఈ గాలిలో తేలి వెతలను మరిచేవేళలో
కలికీ వెన్నెల్లో కలలా కనుల్లా కలతారి పోవాలిలే
ఆ తారలే తేరి తళ తళ మెరిసేరేయిలో
ఒడిలో నువ్వుంటే ఒదిగిపోతుంటే కడతేరి పోవాలిలే
సూరీడు నెలరేడు సిరిగల దొరలే కారులే
పూరీ గుడిసెల్లో పేదమనసుల్లో- వెలిగేటి దీపాలులే
ఆ నింగీ ఈ నేలా కొనగల సిరులే లేవులే
కలిమీ లేముల్లో- కరిగే ప్రేమల్లో- నిరుపేద లొగిళ్ళులే

**ఇంద్రధనుస్సు** ఆత్రేయ కె.వి. మహదేవన్ ఎస్.పి.బాలసుబ్రమణ్యం

డు : మూసుకో మూసుకో తలుపులన్నీ మూసుకో
గడియలన్నీ వేసుకో - సొగసులన భద్రంగా దాచుకో
నాచూపులెలా దూసుకొస్తాయో చూసుకో ॥మూసుకో॥
చ1) : చూసి మెచ్చేవాళ్ళుంటేనే సోయగాలను మోయగలవు
దాచుకుంటూ దోచుకొమ్మని దారి నువ్వే చూపుతావు ॥మూసుకో॥
చ2) : దేవుడిచ్చిన సొగసులకు- దేనికమ్మా సిగ్గుపడతావ్
లేనివాళ్ళెటూ లేనివాళ్ళే ఉన్నదానికి వులుకెందుకే ॥మూసుకో॥
చ3) : ఎప్పుడో ఒకనాడనై ఇద్దరం గదిలోన వుంటాము



అప్పుడేనా తప్పదు అది తప్పుగా నీకనిపించదు ॥మూసుకో॥

**ఇంద్రధనుస్సు** ఆత్రేయ కె.వి.మహదేవన్ -ఎస్.పి.బాలసుబ్రమణ్యం,పి.సుశీల

డు : ఇది మైకమా బింకమా ఇదే ఇదే నీకు అందమా
మె : ఇది స్వప్నమా.. సత్యమా ఇదే ఇదే పూర్వపుణ్యమా
డు : పూలదండకే ఇంత పులకరింతా చల్లగాలికే ఇంత జలదరింత
మె : కళ్ళు తెరుచుకున్నా కలవరింతా కలలు రాకపోయినా పలవరింతా
॥ఇదిమైకమా॥
డు : పరిచింది నీ నవ్వు పాలపుంత పాకింది బుగ్గలోన జేవురింత
మె : కాచుకుంది ఒంటరిగా కౌగిలింత కానుకయిస్తుంది కన్నె వయసునంత
॥ఇది మైకమా॥
డు : నా చూపే వస్తుంది నీ వెంట నీ రూపే వుంటుంది నాచెంత
మె : నీతోనే నిండింది హృదయమంత నాతోడై వుండాలి కాలమంత
॥ఇదిమైకమా॥

MOHANPUBLICATIONS.COM

**ఇంద్రధనుస్సు** ఆత్రేయ కె.వి.మహదేవన్ ఎస్.పి.బాలసుబ్రమణ్యం

డు : ప్రేమకు మరణంలేదు- దానికి ఓటమి లేనేలేదు ఓడి
గెలుచుకుంటుంది అది చావులోన బ్రతికివుంటుంది ॥ప్రేమకు॥
చ1) : తపస్సువంటిది పవిత్రప్రేమ తపించి కోరే వరమే ప్రేమ
తనువుతోటి పనిలేనిది ప్రేమ మనసు విడిచి మనలేనిది ప్రేమ ॥ప్రేమకు॥
చ2) : తీయని బాధగా పెరుగుతుంది
అది వ్రాయని గాథగ మిగులుతుంది
గుండె పగిలినా నిండి వుంటుంది
కోటి జన్మలకు వుండిపోతుంది ॥ప్రేమకు॥

**ఇంద్రధనుస్సు** ఆత్రేయ ఎస్.పి.బాలసుబ్రమణ్యం

డు : నేనొక ప్రేమ పిపాసిని నీ వొక ఆశ్రమ వాసివి
నా దాహం తీరనిది నీహృదయం కదలనిది ॥నేనొక॥
చ1) : తలుపు మూసిన తలవాకిటనే పగలు రేయి నిలుచున్నా
పిలిచి పిలిచి బదులేరాక అలసి తిరిగి వెళుతున్నా ॥నేనొక॥
చ2) : పూట పూట నీ పూజ కోసమని పూలుతెచ్చాను
ప్రేమ భిక్షనూ పెట్టగలవని దోసిలి వొగ్గాను
నీ అడుగులకు మడుగులొత్తగ ఎదదనుపరిచాను
నీవు రాకనే అడుగు పడకనే నలిగిపోయాను
చ3) : పగటికి రేయీ రేయికి పగలు పలికె వీడ్కోలు
సెగరేగిన గుండెకు చెబుతాన్నా నీ చెవిన బడితేచాలు

మోహన్ పబ్లికేషన్స్, కోటగుమ్మం,రాజమండ్రి -1.

ఆధ్యాత్మిక జ్యోతిష, వాస్తు, వైద్య, మంత్రశాస్త్రాది గ్రంథములకొరకు....





నీ జ్ఞాపకాల నీడలలో నన్నెపుడో చూస్తావు
నను వలచావని తెలిసేలోగా నివ్వురైపోతాను ॥నేనొక॥

**మనవూరి పాండవులు కె.వి.మహదేవన్ ఆరుద్ర ఎస్.పి.బాలసుబ్రమణ్యం**

డు : సిత్రాలు సేయరో శివుడో శివుడో
శివమెత్తి పాడరో నరుడో నరుడా
నువ్ సిందేసి ఆడరోయ్‌నరుడో నరుడా–
అండ పిండ బెమ్మాండమంతా శివుడే శివుడే
అందులోన– నలిగేది అయ్యో నరుడే నరుడే
ఏపకాయకన్న ఇసం ఎ2ర్రి పుచ్చకాయరా–
పాడుబుద్ధి దొరగోరు పాముకన్న ఇసమురా
నమ్మించే దగాకోరు నాభికన్న ఇసమురా
ఇన్ని ఇసాల్ దిగిమింగే ఎర్రోడే గొప్పరా ॥సిత్రాలు॥
కాని పనులు సేసినోడు బూవిఁ నేలుతున్నాడూ
మంచి బుద్ధులున్నోళ్ళో మట్టి కరుస్తున్నారు–
నిన్నే బుకాయించినోణ్ణి సీమైనా కుట్టదేం?
శివుడో –నిన్నే
మతిపోయిన పిచ్చితల్లి– మాదివరికే పట్టదేం
సిత్రం... సిత్రాలు సెయ్యరో...

**మనవూరి పాండవులు ఆరుద్ర కె.వి.మహదేవన్ ఎస్.పి.బాలసుబ్రమణ్యం**

డు : ఒరే ఒరే పిచ్చిసన్నాసీ – ఒరే పిరికి సన్నాసీ
ఇలా చూడు ఇలా చూడు ఇటుకేసి–
ఉన్నవూరు కన్నతల్లి ఒరే ఒరే మరవకురా
నమ్ముకున్న సొంతవూరు వెన్నులోన పొడవకురా–
ముక్కుమీద కోపంతో– ముక్కు కోసుకుంటారా
ఏలుమీద కురుపుందని కాలు కోసుకుంటారా?
ఆవేశం నీ తెలివిని చంపుతుందిరా–
ఆలోచన నీ బలాన్ని పెంచుతుందిరా
ఒరే కుర్రసన్నాసీ– చూసుకో ఒక్కసారి నీకేసీ
ఈ నీరు ఈగాలి ఈనేలా నీదిరా–
ఊరిలోని పెతి ఒకరూ నీ సుట్టం నేస్తంరా–
ఆశపెట్టుకున్నోళ్ళకు అన్నాయం సెయ్యకురా
అన్నాయం సేసినోడి ఆటలు కట్టించరా
మమత తెంచుకున్నవోడు– మడిసి కాదురా



మడిసైతే దేనికైనా జడిసిపోడురా
అయిదు వేళ్ళు కలిసున్న చేతిదెబ్బ గట్టిదిరా
పిడికిలి బిగియించరా పిడుగులు కురిపించరా– రా... రారా..రా

**మనవూరి పాండవులు ఆరుద్ర ఎస్.పి.బాలసుబ్రమణ్యం**

డు : మంచికి చెడ్డకిపోరాటం మల్లా ఇదిగో ఆరంభం
దుండగీడు ఆ హిరణ్యకసిపుని చెండాడునురా నరసింగం
చీల్చి చెండాడునురా నరసింగం అరణ్యవాసం చేసేవాళ్ళు
తిరిగి ఇంటికి వస్తారు అప్పుడు రాజు, శకుని, గికుని వాళ్ళు
తుడిచి పెట్టుకుని పోతారు గట్టిగ పేనితే మోకురా
మోకు తాడుతో కట్టి పడేస్తే మొనగాడైనా బందీరా ॥మంచి॥
గుప్పిటిలోన ఎన్నాళ్ళు నిప్పులు నువ్వు మూస్తావు
బోనులోనికి ఎన్నాళ్ళు పులులను నువ్వుతోస్తావు
ఘీంకరించెరో గున్న ఏనుగు జూలు దులుపెరో పోతు సింగము
పంజా విప్పి పయన పడిందో పటా పంచలై పోతాడు ॥మంచి॥
కారు మబ్బులే మూయవా కూకటి వేళ్ళు కదలవా
నరుడే కదిలి నటరాజై నాట్యం చేసే ఆ రోజు
మూడో కన్ను తెరిచాడంటే బూడిదపాలై పోతారు ॥మంచి॥

**మనవూరి పాండవులు ఆరుద్ర ఎస్.పి.బాలసుబ్రమణ్యం**

డు : పిరికిమందు తాగి ఊరు నిదరోయింది
గురక పెడుతూ మా వాడ నిదరోయింది
పిచ్చిగాలీ నువ్వు అరవకే వెర్రి నేలా గోడు పెట్టవే
ఊరుకో– ఊరుకో – ఊరుకో
చ1) : కండగల మంచోళ్ళు కాలిపోతే పోనీ
గాలిలో తమ్ముళ్ళు కలిసిపోతే పోనీ
కన్నీరుగా ఏరు పారకే నీ హోరుతో మమ్మల్ని లేపకే
చ2) : మిన్ను విరిగి క్రింద పడనీ మాకేం–?
మన్ను కుతకుతలాడిపోనీ మాకేం–?
సూరీడా– ఇక నువ్వు పొడవకు
శోధించి మా గుండె తడపకు తడపకు

**పాడిపంటలు ఆత్రేయ కె.వి.మహదేవన్ ఎస్.పి.బాలసుబ్రమణ్యం,పి.సుశీల**

డు : ఇరుసులేని బండి ఈశ్వరుని బండి చిరతలే లేనిది చిన్నోడి బండి
ఆఁ... తొట్టిలో ఉన్నాడు జగమొండి
వాడి దూకుడికి ఆగలేరు తప్పుకోండి

MOHANPUBLICATIONS.COM

మోహన్ పబ్లికేషన్స్, కోటగుమ్మం,రాజమండ్రి -1.

ఆధ్యాత్మిక జ్యోతిష, వాస్తు, వైద్య, మంత్రశాస్త్రాది గ్రంథములకొరకు....



చ1) : వయసులోనే ఉన్నది దూకుడన్నదిదాన్ని ఎగదోసే చిన్నది పక్కనున్నది
చిన్నదాని చేతిలో చిరతలున్నవి ఎంత చెలరేగినా నీకు హద్దులున్నవి
హద్దులన్ని సద్దులేని ముద్దులతో చెరిగిపోతవి
తందానా తాననాన తందనాన 2సార్లు॥ఇరుసులేని॥

చ2) : ఎగిరెగిరిపడుతున్న కోడెగిత్తలు అవి ఏనాడు మోయాలి మోపెడంతలు
ఎత్తుపల్లం చూస్తేనే ఇన్నిగంతులు
మనది మెత్తనైన దారైతే ఏల పంతాలు
పగ్గాలు లేనినాడు పంతాలు గెలవలేవు
దసరిగరిసనిద దదద సనిసరిసని దప పపప ॥ఇరుసులేని॥

చ3) : పచ్చని వరిచేను పరువంలో వున్నది
పైరగాలి తగలగానే పులకరించుచున్నది
పులక పులకలో వలపు గిలిగింత ఉన్నది
వలపుపంట ఎప్పుడని కలలు గుంటున్నది
సంకురేత్రి పండుగకే సంబరాలు కాసుకున్నవి హోయ్ ॥ఇరుసులేని॥

**పాడిపంటలు మోదుకూరి జాన్సన్ కె.వి.మహదేవన్ ఎస్.పి.బాలసుబ్రమణ్యం**

డు : మన జన్మభూమి- బంగరుభూమి
పాడిపంటలతో- పసిడిరాసులతో కళకళలాడేజననీ ॥మన॥

చ1) : రైతులేనిదే- రాజ్యం లేదని ఎద్దులు గంటలు మ్రోగినప్పుడె
నీలాకాశం నుదిటిన తిలకం నిండుగ దిద్దుకుంటుంది
రైతు పాదమే- రామపాదమై పిల్లగాలులు- పాడినంతనే
అణువు అణువూ- అన్నపూర్ణయై ప్రేమతో పులకరిస్తుంది
మమతల మాగాణి - మన జననీ ॥మన॥

చ2) : నాగలితో- నమస్కరించి పారలతో- ప్రణమిల్లి
గుండె -గుప్పెట బట్టి గుప్పెడు ప్రాణం చల్లితే
గంగ, యమున, గోదావరి, కృష్ణలే పాలపొంగులై ప్రవహించి
కుప్ప తెప్పలుగ- పురులు పొర్లగ ప్రాణం పంటగ ప్రసరించే జననీ
పచ్చిబాలింతరాలు - మన జననీ ॥మన॥

చ3) : నల్లనిరాముని- అల్లరికృష్ణుని పాదాలతో - చల్లబడిన
నల్లరేగడభూమీ భోసు, భగత్‌సింగ్, బాపూ, నెహ్రూ త్యాగాలతో
ఊపిరి పీల్చిన భూమీ అల్లూరి సీతారామరాజు రక్తంతో
వీరరక్తంతో తడిసి తరించి రత్నగర్భగా- రాణకెక్కిన జననీ
రతనాల గన్నజననీ భాష ఏదైనా- వేషమేదైనా
భారతీయులందరు- ఒకటేనంటూ



బిడ్డలందరికి ఒకే బావుటా నీడగ నిల్చిన జననీ
విశ్వనివాళులందిన జననీ మాతలకు మాత మన భారతమాత ॥మన॥

**పాడిపంటలు సి.నారాయణరెడ్డి కె.వి.మహదేవన్ ఎస్.పి.బాలసుబ్రమణ్యం**

డు : నీతి న్యాయం మంచీ మమత నీటిమీది రాతలురా
అనురాగాలు అనుబంధాలు అన్నీ గాలిమూటలురా ॥నీతి॥

చ1) : రతనాలను పండించిన హృదయం
రాళ్ళలోన నిట్టూర్చింది అనుబంధాలను తెంచిన స్వార్థం
అందలాలపై ఊరేగింది తెల్లని వెలుగూ చీకటి రొదలో
తల్లడిల్లిపోతున్నది నల్లని చీకటి నడిబజారులో
ఒళ్ళు విరుచుకొని తిరుగుతున్నది ॥నీతీ॥

చ2) : పిల్లికి బిచ్చం వేయని లోభి ఇల్లంతా సిరిమూల్గింది
లేదనకుండా పెట్టేతల్లి లోగిలి బావురుమంటుంది
కొమ్మా గూడూ కోరిన చిలకమ్మ తుమ్మ ముళ్ళపై నిలిచింది
మనసేలేని వయ్యారి బొమ్మ మల్లెపూలపై నడిచింది

చ3) : మట్టికి ఉండే సహనగుణం మనసులోన లేదురా
పశువులకుండే విశ్వాసం మనుషులలో కనరాదురా
కమ్మని మమతలు పంచేవారికి కడకు దొరికేది చేదురా
ఆత్మబలముంటే ఆ చేదైనా అమృతం కాకపోదురా ॥నీతీ॥

**పాడిపంటలు శ్రీశ్రీ కె.వి.మహదేవన్ ఎస్.పి.బాలసుబ్రమణ్యం**

డు : పనిచేసే రైతన్నా పాటుబడే కూలన్నా
రండోయ్- రారండోయ్ మనకలలు పండే రోజొచ్చింది
॥రారండోయ్॥

చ1) : చేతినిండ పని వుంది చేతుల్లో బలం వుంది
కొండల్నే పిండిచేసి వరదలకూ కరువులకూ
ఆనకట్ట కట్టేద్దాం జలాలతో పొలాలనే పండిద్దాం
జనాలలో ఆనందం నింపిద్దాం ॥పనిచేసే॥

చ2) : నేలమనది నింగి మనది గాలి, నీరు, వెలుగు మనవి
అదును చూసి పదును చేసి అన్నిటిని అదుపు చేసి
మనదారికి మళ్ళిద్దాం తరుగులేని సంపదలే కురిపిద్దాం
చెరిగిపోని చరిత్రనే సృష్టిద్దాం ॥పనిచేసే॥

**యమగోల వేటూరి చక్రవర్తి ఎస్.పి.బాలసుబ్రమణ్యం,పి.సుశీల**

డు : ఓలమ్మీ తిక్కరేగిందా ఒళ్ళంతా తిమ్మిరెక్కిందా
తిక్కరేగి తిమ్మిరెక్కి పైరగాలి పైటదీసి పందిరేసి చిందులేసిందా

మోహన్ పబ్లికేషన్స్, కోటగుమ్మం,రాజమండ్రి -1.

ఆధ్యాత్మిక జ్యోతిష, వాస్తు, వైద్య, మంత్రశాస్త్రాది గ్రంథములకొరకు....



మె : ఓరబ్బీ తిక్కరేగిందా ఒళ్ళంతా తిమ్మిరెక్కిందా
తిక్కరేగి తిమ్మిరెక్కి పిల్లగాలి చిచ్చురేపి రెచ్చగొట్టిందా
కొత్తపిచ్చి పట్టిందా
డు : కాలు కురచ కన్నెపిల్ల కన్నుచెదిరిందా
మూర తక్కువ చీర నీకు నిలువనంటుందా
బక్కపలచ ఉడుకు నీలో బలిసిపోయిందా
ముట్టుకుంటే ముద్దులై నే పట్టుకుంటే
జారిపోయే సిగ్గువలపు మొగ్గలేసిందా
మె : ॥ ఓరబ్బీ తిక్కరేగిందా॥
రంగుదేలి గిత్తపొగరు రంకె వేసిందా
గంగడోలు తాకితేనే కాలు దువ్విందా
కోడెవయసు రొమ్ము విరిచి కొమ్ము విరిసిందా
పట్టపగలే చుక్కపొడిచి పంటచేను గట్టుమీద
బంతిపూల పక్కవేసిందా
డు : ॥ఓలమ్మీ తిక్కరేగిందా॥
మె : పక్కకొస్తే పడుచునెందుకు అలుసు చేస్తావు
డు : చల్లకొచ్చి ముంత ఎందుకు దాచుకుంటావు
మె : పంట విడిచి పరిగలెందుకు ఏరుకుంటావు
డు : కంచె నేనై చేనుమేస్తే కంగుతింటావు
మె : వలపులోన కలుపుతీస్తే పదును చూస్తావు
డు : ఆరుబయట అందమంతా ఆరబోసి కస్సుమంటూ
కన్నెమోజు కట్టుతప్పిందా

**యమగోల** సి.నారాయణరెడ్డి చక్రవర్తి ఎస్.పి.బాలసుబ్రమణ్యం

డు : వయసు ముసురు కొస్తున్నది వానమబ్బులా
సొగసు దూసుకొస్తున్నది సూది మెరుపులా
మె : అయ్యబాబోయ్ ఆగలేను ఆ ముసురూ
ఈ విసురూ ఆపలేనూ ॥వయసు॥
డు : కన్నుల తెరతీసి వెన్నెల వలవేసి ప్రాణం లాగేసి పోతే ఎలా
మె : ఏటికాడ కన్నుకొట్టి తోటకాడ చెయ్యిపట్టి
నాపైట ఈ పూట నాజూకుగా లాగిపట్టి
మెలికేస్తే ఎలా ఎలా పెనవేస్తే ఎలా ఎలా ॥అయ్యబాబోయ్॥
మె : చెంపలు నిమిరేసి సిగ్గులు- కాజేసి- నిప్పులు చెరిగేసి పోతే ఎలా
డు : నిన్న కలలో వెన్ను తట్టి మొన్న కలలో ముద్దు పెట్టి



ఆపైన నాలోన తీపి సెగలే రగులబెట్టి
ఊరుకుంటే ఎలా ఎలా జారుకుంటే ఎలా ఎలా ॥అయ్యబాబోయ్॥

**యమగోల** వేటూరి చక్రవర్తి ఎస్.పి.బాలసుబ్రమణ్యం,పి.సుశీల

డు : ఆడవె అందాల సుర భామినీ పాడవే కళలన్ని ఒకటేననీ
గానమేదైన స్వరము లొక్కటే నాట్యమేదైన నడక ఒక్కటే
భాషేదైన భావమొక్కటే అన్ని కళల పరమార్ధమొక్కటే
అందరినీ రంజింప చేయుటే ॥ఆడవె॥
ఓహో రంభా సకల కళానికురంభా రాళ్ళనైనా మురిపించె జాణవట
అందానికి రాణివట ఏదీ నీ హావభావ విన్యాసం
ఏదీ నీ నాట్యకళా చాతుర్యం
మె : అరువది నాలుగు కళలందు మేటిని అమర నాధునికి ప్రియవధూటిని
నరసాలలో ఈ సురశాలలో సాటిలేని శృంగార వాటిని
నిత్యనూతన రాగస్రవంతిని రసివంతిని జయ జయ వంతిని ॥ఆడవె॥
డు : ఓహో ఊర్వశీ అపురూప సౌందర్య రాశీ
ఏదీ నీ నయన మనోహర నవరస లాస్యం
ఏదీ నీ త్రిభువన మోహన రూప విలాసం
మె : మదనుని పిలుపే నా నాదము స్మర కదన శాస్త్రమే నా వేదము
కనువిందుగా- కరుగని పొందుగా
కోటి స్వర్గాలు చూపించు నా స్నేహము అంతులేని శృంగార పిపాసిని
తరతరాల మీ ప్రేయసినీ- చారుకేశిని ॥ఆడవె॥
డు : ఓహో మేనకా మదన మయూఖా
సాగించు నీ రాసలీలా చూపించు శృంగార హేలా
మె : నగవులతో మేని బిగువులతో
వగలొలికించు వయ్యారి నెరజాణను
ఏ చోట తాకినా- ఏ గోట మీటినా
మధువులొలికించి- మరులు చిలికించు
మధురమైన రసవీణను
రతిరాజు కళా ప్రవీణను- సారంగలోచనను ॥ఆడవె॥

**యమగోల** శ్రీశ్రీ 2చక్రవర్తి ఎస్.పి.బాలసుబ్రమణ్యం

డు : సమరానికి నేడే ప్రారంభం యమరాజుకు మూడెను ప్రారబ్ధం
నరలోకమున కార్మిక శక్తికి తిరుగే లేదని చాటిద్దాం
ఇంక్విలాబ్- జిందాబాద్
కార్మిక సంఘం జిందాబాద్ లెఫ్ట్- రైట్ -లెఫ్ట్ రైట్

MOHANPUBLICATIONS.COM

మోహన్ పబ్లికేషన్స్, కోటగుమ్మం,రాజమండ్రి -1.

ఆధ్యాత్మిక జ్యోతిష, వాస్తు, వైద్య, మంత్రశాస్త్రాది గ్రంథములకొరకు....



డు : యముడి నిరంకుశ పాలన వద్దు యమ అర్జెన్సీ ఇకపై రద్దు
వెట్టిచాకిరీకి తలపై మెట్టు వెయ్యండర్రా అందరు ఒట్టు
ఒట్టు ఒట్టు ఒట్టు ఒట్టు భూలోకమె మన పుణ్యతీర్థమని
నరుడే గురుడని పూజిద్దాం ॥సమరాని॥
కోరలు కొమ్ములు మీకిక వద్దు రంగుల తేడా లసలే వద్దు
జనతకు సమతకు సాధించాలి చట్టం మార్చే ఓటుండాలి
ప్రజాస్వామ్యమును గన సౌధానికి పునాది రాళ్ళను పరిచేద్దాం ॥సమ॥

**యమగోల** **వేటూరి** **చక్రవర్తి** **ఎస్.పి.బాలసుబ్రమణ్యం**

డు : చికట కొట్టుడు కొడితే చిన్నదానా
పలకమారి పోతావే పడుచుదానా
మె : రాటుదేలి పోయావు నీటుగాడా- నీ
నాటు సరసం చాలులే పోటుగాడా ॥చిలక॥
డు : మాపటేళ ఆకలేసి మంచెకాడ కౌగిలిస్తే
అబ్బా నీ సోకుమాడ - అబ్బో... ఓయబ్బో
దబ్బా పండంటిదాన- అమ్మో- ఒలమ్మో
జబ్బాల నినుపుజూడ వేడెక్కి డీడిక్కి అంటుందిలే
మె : అల్లిబిల్లి తీగలల్లే అల్లుకుంటే జల్లుమంటే
ఊరి పోలిమేరకాడ అయ్యో ఓరయ్యో
ఊరించు కళ్ళలోన అమ్మో ఓలమ్మో
కవ్వించు నీలినీడ కైపెక్కి తైతక్కలాడిందిలే
వలపు వాగు పొంగుతుంటే వాడిచూపు వంతెనేసి
సంపంగి చెట్టుకాడ అయ్యో ఓరయ్యో
వంపులో సొంపులాడ అమ్మో ఓలమ్మో
చెంపల్లో కెంపులన్ని ముద్దుచ్చి మూటగట్టుకో
డు : కోరికంతా కోకజుట్టి కొంగులోన పొంగుదాచి
ముంత మామిడి గున్న అమ్మో ఓలమ్మో
రమణి ముద్దుల గుమ్మ అమ్మో అమ్మమ్మో
విరబూసి నవ్వింది నవ్వులన్ని పువ్వులెట్టుకో ॥చికల॥

**అడవిరాముడు** **వేటూరి** **కె.వి.మహదేవన్** **ఎస్.పి.బాలసుబ్రమణ్యం**

డు : మనిషై పుట్టినవాడు కారాదు మట్టిబొమ్మ
పట్టుదలే ఉంటే కాగలడు మరో బ్రహ్మ
ప : కృషివుంటే మనుషులు ఋషులవుతారు మహా పురుషులవుతారు
తరతరాలకీ తరగని వెలుగవుతారు ఇలవేలుపులవుతారు



చ1) : అడుగో అతడే వాల్మీకి బ్రతుకు వేట అతనికి
అతిభయంకరుడు యమకింకరుడు అడవి జంతువుల పాలిట
అడుగో అతడే వాల్మీకి పాలపిట్టల జంట- పలపుతేనెల పంట
పండించుకొని పరవశించిపోయేవేళ ఆ పక్షుల జంటకు గురిపెట్టాడు
ఒక పక్షిని నేలకూల్చాడు జంట బాసిన పక్షి కంట పొంగిన గంగ
తన కంటిలో పొంగ మనసు కరగంగ
అశోకంలో ఒక శ్లోకం పలికె ఆ చీకటి ఎదలో దీపం వెలిగె
కరకు బోయడె అంతరించగా కవిగా అతడు అవతరించగా
మనిషి అతనిలో మేల్కొన్నాడు కడకు మహర్షే అయినాడు ॥కృషి॥
చ2) : నవరస భరితం రాముని చరితం
జగతికి అతడు పంచిన అమృతం
ఆ వాల్మీకి మీవాడు- మీలోనే వున్నాడు
అక్షరమై మీ మనసు వెలిగితే- మీలోనే ఉంటాడు
అందుకే.... ॥కృషి॥
చ3) : ఏకలవ్యుడంటేనే ఎదురులేని బాణం
తిరుగులేని దీక్ష అతడి ప్రాణం కులం తక్కువని విద్యనేర్పని
గురువు బొమ్మగా మిగిలాడు బొమ్మ గురుతుగా చేసుకొని
బాణ విద్యలో పెరిగాడు హుటా హుటిని ద్రోణుడపుడు
తటాలుమని తరలివచ్చి పక్షపాత బుద్ధితో దక్షిణ యిమ్మన్నాడు
ఎదుట నిలిచిన గురుని పదమంటి ఏమివ్వగలవాడనని ఏకలవ్యుడు
బొటన వ్రేలివ్వమనె కపటి ఆ ద్రోణుడు
వల్లెయనె శిష్యుడు-చెల్లె ద్రోణుని ముడుపు
ఎరుకలవాడు అయితే నేమి గురికలవాడే మొనగాడు
వేలునిచ్చి తన విల్లును విడిచి వేలుపుగా ఇలవెలిగాడు
అందుకే.... ॥కృషి॥
శబరీ: ఇంతకాలము వేచినది ఈ పిలుపుకె శబరి
ఆశపరువిడి- అడుగు తడబడి రామ పాదము కన్నది
వంగిపోయిన నడుముతో నగుమోము చూడగలేక అపుడు
కనుల నీరిడి- ఆ రామపాదము
కడిగినది శబరి- పదముల ఒరిగినది శబరి
ప్రేమ మీరగ రాము డప్పుడు శబరితల్లి కనులు తుడిచి
కోరికోరి శబరి కొరికిన దోరపండ్లను ఆరగించె
ఆమె ఎంగిలి గంగకన్నా మిన్నగా భావించిన రఘు

MOHANPUBLICATIONS.COM

మోహన్ పబ్లికేషన్స్, కోటగుమ్మం,రాజమండ్రి -1.

ఆధ్యాత్మిక జ్యోతిష, వాస్తు, వైద్య, మంత్రశాస్త్రాది గ్రంథములకొరకు....



రాముడెంతటి ధన్యుడో- ఆ శబరి దెంతటి పుణ్యమో
ఆమె ఎవ్వరో కాదు సుమా ఆడపడుచు మీ జాతికి
జాతి రత్నములు ఎందరెందరో మీలో కలరీ నాటికి
అడవినపుట్టి పెరిగిన కథలే అఖిల భారతికి హారతులు
నాగరికతలో సాగు చరితలో మీరే మాకు సారథులు
అందుకే.... ॥కృషి॥

**అడవిరాముడు వేటూరి కె.వి.మహదేవన్ ఎస్.పి.బాలసుబ్రమణ్యం,పి.సుశీల,ఎస్.జానకి**

మె : అమ్మతోడు అబ్బతోడు నాతోడు నీతోడు అన్నిటికి నువ్వే నాతోడు
ఇంకెన్నటికీ నేనే నీతోడు ॥అమ్మ॥
ఆకలన్నదె లేదు హరాహరా
డు : రామరామ
మె : అన్నమె రుచికాదు శివశివా
డు : కృష్ణ కృష్ణ
మె : వెన్నెలొస్తే వేడిరా నా దొరా- ఆ వేడిలోనే చలేసిందిరా
డు : ఆకలన్నదే నీకు లేకపోతే- ఈ కేకలెందుకె- రాకపోకలెందుకే
ఒట్టిమాటలింక నీవు కట్టిపెట్టు నీ ఒట్టుదీసి గట్టుమీద అట్టిపెట్టు
మె : ఆహహా
మె : అమ్మతోడు అబ్బతోడు నాతోడు నీతోడు అన్నిటికి నువ్వే నాతోడు
ఇంకెన్నటికీ నేనే నీతోడు
కన్నూ కాయలు కాచె హరా హరా- ఈశ్వరా
నిన్నూ చూడక మాకు శివశివా- శ్రీహరీ
పొద్దే గడవదు మాకు ఓదొరా నిద్దరన్నదే లేదురా
డు : నిద్దరన్నదే నీకు లేకపోతే ఈ పిలుపులెందుకే- ఆ కొలుపులెందుకే
గుట్టు బైట పెట్టుకుంటే పెద్ద ఒట్టు గట్టుమీద చిలకవింటె గుట్టు రట్టు
మె : ఆ శివుడే వరమిచ్చాడే - ఆదిరిపడకే అడవిజింకా
అంబపలికె జగదాంబ పలికెనే ఆశవదులుకో నీవింకా
మె : భోళాశంకరుడైనా నిన్ను బోల్తాకొట్టించాడమ్మా
చిత్తయిపోయావమ్మా- ఓ జిత్తుల దొరసానమ్మా
తెల్లారె తల్లో పూలు పెట్టుకు రమ్మన్నాడు
తెల్లారకనే తలస్నానం చేసిరమ్మన్నాడు
చిటికెడు విబూది ఇచ్చాడు
పిడికెడు నాకు యిచ్చాడు
అమ్మతోడు అందాలరాముడు నావాడన్నాడు



నా అన్నవాడు అడవిరాముడు మా తోడన్నాడు
అందుకే వాడు నావాడు
కాదు కాదు కాలేదు
అమ్మతోడు అబ్బతోడు నా తోడు మీతోడు
అన్నిటికి మీరే నాతోడు ఇంకెన్నటికి నేనే మీతోడు
ఇంతటితో ఆపండి మీగోడు

**అడవిరాముడు వేటూరి కె.వి.మహదేవన్ ఎస్.పి.బాలసుబ్రమణ్యం**

డు : ఆరేసుకోబోయి పారేసుకున్నాను అరె అరె అరె అరె అరె
కోకెత్తు కెళ్ళింది కొండగాలి- నువ్వు
కొంటెచూపు చూస్తేనే చలిచలి చలిచలి చలిచలి
డు : పారేసుకోవాల నారేసుకున్నావు అరె అరె అరె అరె
నీ ఎత్తు తెలిపింది కొండగాలీ- నాకు
ఉడుకెత్తిపోతుంది హరి హరి- హరి హరి హరిహరి
మె : నాలోని అందాలు నీ కన్నులా ఆరేసుకోనీ సందెవేళ
డు : నా పాట ఈపూట నీపైటలా దాచేసుకోనీ తొలి పొంగులా
మె : నీ చూపు సోకాలి
డు : నా ఊపిరాడాలి-
మె : నీజంట నా తీపి చలిమంట కావాలి
డు : నీ వింత కవ్వింతకే కాగిపోవాలి
మె : నీ కౌగిలింతలోనే దాగిపోవాలి ॥ఆరేసు॥
డు : నీ ఒంపులో సొంపులే హరివిల్లు నీ చూపులో రాపులే విరిజల్లు
మె : నీరాక నా వలపు ఏరువాక నిను తాక నీలిమబ్బు నాకోక
డు : నే రేగి పోవాలి
మె : నే నూగి పోవాలి
డు : చెలరేగి ఊహల్లో ఊరేగిరావాలి
మె : ఈ జోడు పులకింతలే నాపాట కావాలి
డు : ఆ పాట పూబాటగా నినుచేరుకోవాలి ॥ఆరేసు॥

**అడవిరాముడు వేటూరి కె.వి.మహదేవన్ ఎస్.పి.బాలసుబ్రమణ్యం,పి.సుశీల,జానకి**

డు : ఎన్నాళ్ళ కెన్నాళ్ళ కెన్నాళ్ళకు ఎన్నెల్లు తిరిగొచ్చె మా కళ్ళకు
గోరువంక పిలిచింది తిరునాళ్ళకు నెలవంక పొడిచింది శానాళ్ళకు
మె : ఎన్నా చిలికె మనసు- ఎన్నే లొలికె సొగసు
కదిలొస్తే కానుకలు ఉయ్యాలలో
కనుమంతా పండుగలు ఇయ్యాలలో

MOHANPUBLICATIONS.COM

మోహన్ పబ్లికేషన్స్, కోటగుమ్మం,రాజమండ్రి -1.

ఆధ్యాత్మిక జ్యోతిష, వాస్తు, వైద్య, మంత్రశాస్త్రాది గ్రంథములకొరకు....





మె : వంక జాబిలి నువ్వు వాలుసూపులు రువ్వు
వన్నెలాడు దరికొస్తే ఉయ్యాలో
కన్నెలేడి గంతులేసె ఇయ్యాలో
డు : ముద్దులగుమ్మా కులికె- మువ్వలబొమ్మా పలికె
పగలే వెన్నెల కాసే- పలుకే తేనెలు కురిసె
మె : మా రాముడొస్తుంటే ఉయ్యాలో- ఉయ్యాలో- ఉయ్యాలో
కోరస్ ఉయ్యాలో- ఉయ్యాలో
మె : మా నోములే పండె ఇయ్యాలో- ఇయ్యాల్లో
కోరస్: ఇయ్యాలో- ఇయ్యాలో ॥ఎన్నాళ్ళ॥
డు : రెమ్మా కొమ్మా రేపు మాపు
ఝుమ్మని పాడే ఏలేలో ఏలేలో
కోరస్: ఏలేలో- ఏలేలో
మె : కమ్మని తేనెలు తెమ్మని పాడే
తుమ్మెదలాడే వాలాలో- వాలాలో వాలాలో
కోరస్: వాలాలో వాలాలో
డు : కొండా పలికె- కోనా పలికె
గుండె పలికె ఎలేలో ఎలేలో ఏలేలో
కోరస్: ఏలేలో- ఏలేలో
మె : కొండవు నీవై కోనకు వచ్చిన పండగ సందడి కోలాలో కోలాలో
కోరస్: కోలాలో
డు : పారే ఏటికి నీరు పండగ పాడే నోటికి పాట పండగ
మీ పాటలే ఈ పూట పండగ
మె : నీ పాటలోమా బ్రతుకు పండగ ॥ఎన్నాళ్ళ॥
ఎదిగి వచ్చినవాడు ఎవ్వడే చిలకా
నీ ఎదనున్న రాముడే ఓ రామ చిలక
పలికితేనె చాలు పులకేమి చిలకా
పలుకు తేనెల సీత పలికింది గనక
డు : ఈ అడవిన గాచిన వెన్నెలలే ఆ రామచంద్రుని వెలుగులు
ఈ కోనల పలికిన కోయిల కోదండ రాముని కోవెల
మనిషి ఎదిగితే రాముడని మనసు వెలిగితే దేవుడని
మీ ఒడిలోనే నాకు తెలిసింది నా గుడి మీ ఒడిలోనే వెలిసింది
॥ఎన్నాళ్ళ॥



**అడవిరాముడు** **వేటూరి** **కె.వి.మహదేవన్** **ఎస్.పి.బాలసుబ్రమణ్యం,పి.సుశీల**

డు : కుకు...కుకు...
కోకిలమ్మ పెళ్ళికి కోనంతా పందిరి
చిగురాకుల తోరణాలు- చిరుగాలి సన్నాయి
మె : డుండుం- డుడుం
వసంతుడే పెళ్ళికొడుకు- వనమంతా సందడి
పూలన్నీ తలంబ్రాలు- పున్నమీ తొలిరేయి-
డు : తుళ్ళి తుళ్ళి నిన్న మొన్న తూనీగల్లే ఎగిరిన
పిల్లదాని కొచ్చిందీ కళా- పెళ్ళికళా
మె : తలపులన్ని వలపులైన చూపులు విరితూపులైన
పెళ్ళికొడుకు నవ్వితే- కళ తళతళ
డు : పూలగాలితో రేగిన పుప్పొడి పారాణిగా
మె : చిలకపాట నెమలి ఆట కలిసి మేజువాణిగా
డు : అందమైన పెళ్ళికి అందరూ పేరంటాలే
మె : అడవిలోని వాగులన్నీ ఆనందపు కెరటాలే ॥కుకు॥
మె : కన్ను కన్ను కలుపుకున్న కన్నెమనసు తెలుసుకున్న
కనుల నీలినీడలే కథాప్రేమకథా
డు : బుగ్గలలో నిగ్గుదీసి సిగ్గులలో చిలకరించు
మొగ్గవలపువిచ్చితే కథా- పెళ్ళి కథా
మె : ఇరు మనసుల కొక తనువై- ఇరు తనువుల కొక మనువై
డు : మనసులోని వలపులన్నీ- మల్లెల విరిపానుపులై
మె : కలిసి వున్న నూరేళ్ళు కలలుగన్న వెయ్యేళ్ళు
డు : మూడు ముళ్ళు పడిననాడు- ఎదలు పూలు పొదరిళ్ళు ॥కుకు॥

**గూడుపుఠాణి** **ఆరుద్ర** **ఎస్.పి.కోదండపాణి** **ఎస్.పి.బాలసుబ్రమణ్యం**

డు : పగలూ రేయీ పండుగ జలసా సరదా వేడుక
చీకు చింతా లేదుర నీకై నీవు బతకర ఆడరా పాడరా ॥పగలూ॥
చ1) : ఈ పువ్వు తేనెలు ఈక్షణము ఆ పువ్వు మధువులు మరుక్షణము
తాగుటె తుమ్మెద సహజగుణం అలాగె ఎగురుటే మన విధము
అపుడే హాయి- అపుడే సుఖము ॥పగలూ॥
చ2) : నీ మనసెవరికి చెప్పకు నీ మనసెవ్వరికివ్వకు
నువుకోరేది మాత్రం వదలకు అది లభియించు దాకా విడవకు
నువ్వేలోకం- ఒకటే మైకం ॥పగలూ॥

MOHANPUBLICATIONS.COM

ఆధ్యాత్మిక జ్యోతిష, వాస్తు, వైద్య, మంత్రశాస్త్రాది గ్రంథములకొరకు....





**గూడుపుఠాణి** **అప్పలాచారి ఎస్.పి.కోదండపాణి** **ఎస్.పి.బాలసుబ్రమణ్యం**

డు : విరివిగా కన్నాలు వేసిన మొనగాడు మాతాత కత్తుల మాధవయ్య
సడనుగా మనిషిని చంపగల్గిన మేటి మీతాత ఎత్తుల పోతరాజు
బస్టాండులో పొంచి పర్సులు కొట్టాడు నా తండ్రి జిత్తుల సత్తిరాజు
కల్లుపాకను సొంత ఇల్లుగా భావించు రసికుడు నీభర్త రవ్వలయ్య
అట్టివంశాన బుట్టిన యట్టిమనము ఎట్టి గట్టితాళమునైన ఇట్టె తెరచి
పెట్టెలో సొమ్ము నేర్పుగా కొట్టగలము
భయము నీకేల పిన్నమ్మ బాధపడకు

**గూడుపుఠాణి** **అప్పలాచారి** **ఎస్.పి.బాలసుబ్రమణ్యం**

డు : ఓమాయా ముదర ముగ్గిన బొప్పాస కాయా
తేరా మెహబూబ్ ఆయా
ప్రేమ మిఠాయి లాయా ఆవో ఖావో రాకపోయినావో
నాటు సారా బుడ్డి నీటుగా చేబట్టి
దగ్గుతూ పాడతా జగమే మాయా మాయా బ్రతుకే ఖోయా

**గూడుపుఠాణి** **అప్పలాచారి** **ఎస్.పి.బాలసుబ్రమణ్యం**

డు : హాండ్సప్పు హాండ్సప్పు నా ఎదుట కూర్చొనుట తప్పు
ఈ ఇంటికి నే అల్లుడను నేను గొప్ప మల్లుడను
మర్యాదగా లేవకుంటే మెదడు చెదరకొట్టుతా- తిట్టుతా- నెట్టుతా
కత్తితోటి గుచ్చుతా- గుచ్చుతా ఆ గుచ్చుతా అమ్మా

**గూడుపుఠాణి** **అప్పలాచారి** **ఎస్.పి.బాలసుబ్రమణ్యం**

డు : ఓసీ మాయా పిచ్చి అరటికాయా టైటు
ఫోగ్రాము నాకున్న టైము చూసి
దున్నపోతుతో సేతువా దొంగప్రేమ
గూఢచారినినేను నీగుట్టు తెలిసె
గుచ్చి చంపుదు వంకాయ గుత్తితోడ

**గూడుపుఠాణి** **దాశరథి** **ఎస్.పి.కోదండపాణి** **ఎస్.పి.బాలసుబ్రమణ్యం,పి.సుశీల**

డు : తనివి తీరలేదే నా మనసు నిండలేదే
యేనాటి బంధమీ అనురాగం చెలియా ఓ చెలియా
చ1) : యెన్నో వసంత వేళలలో వలపుల ఊయెల లూగామే
యెన్నో పున్నమి రాత్రులలో వెన్నెల జలకాలాడామే
అందని అందాలా అంచుకే చేరినను విరిసిన పరువాల
లోతులే చూసినను ॥పల్లవి॥



చ2) : యెప్పుడు నీవే నాతోవుంటే యెన్ని వసంతాలైతేనేమి
కన్నుల నీవే కనపడుతుంటే యెన్ని పున్నమలు వస్తేనేమి
వెచ్చనీ కౌగిలిలో హాయిగా కరిగించినను తీయని హృదయంలో
తేనెలే కురిపించినను ప్రియతమా ఓ ప్రియతమా

**గూడుపుఠాణి** **కొసరాజు** **ఎస్.పి.బాలసుబ్రమణ్యం,పి.సుశీల**

డు : వెయ్యకూ ఓయ్ మామా చెయ్యి వెయ్యకూ
చెయ్యిమీద చెయ్యేయ్యొద్దూ చెంతజేరీ కవ్వించొద్దూ
చలిచలిగా వున్నది రోరయ్యో బుల్లోడా
సమయంగానీ సమయం రోరయ్యో పిల్లోడా ॥వెయ్యకూ॥
డు : తగిలించకూ ఓ పిల్లా- నీ పైటకొంగు తగిలించకూ
పైటకొంగు తగిలిస్తుంటే చిలిపి చూపుల ఉలికిస్తుంటే
సమయం దేవుడు ఎరుగునులే ఓ లమ్మో బుల్లెమ్మో
చేతులు ముందుకు జరుగునులె ఓ శమ్మో చిట్టిమ్మో ॥తగిలిం॥
చ1) : చిలిపి చేతుల హద్దులొవుంచూ దొంగచూపుల కట్టేశుంచూ
కొంటెవయసూ అదుపుతప్పితే ఎగిరి పైబడ చూస్తుందీ
అది ఎంతపనైనా చేస్తుంది ॥వెయ్యకూ॥
కొత్తకోకా కట్టూకోనీ గుత్తమైనా రైకా తొడిగీ
రంభలాగా పక్కనవుంటే వయసు ఊరక వుంటుందా
నావల్లకాదు పొమ్మంటుందా ॥తగిలిం॥

**గూడుపుఠాణి** **దాశరథి** **ఎస్.పి.బాలసుబ్రమణ్యం**

డు : కన్నులైనా తెరవనీ ఓ చిన్నిపాపా స్వాగతం
ఊహలింకా తెలియనీ నా చిట్టిపాపా స్వాగతం
ఈ జగానికి స్వాగతం- స్వాగతం- స్వాగతం
చ1) : లోకమంతా శాంతి చిందిన లేగులాబీ లేదులే
మానవతకై ప్రాణమిచ్చిన బోసినవ్వే లేదులే
పూల మాదిరి మెరిసిపోయే ముళ్ళ బాటలే మిగిలెనే
నవ్వు చాటున బుసలు కొట్టే నాగుబాములె మిగిలెనే
నేటి లోకం అసలు రూపం
నీవు చూసే దెప్పుడో నీకు తెలిసే దెన్నడో ॥కన్ను॥
చ2) : జాతికోసం బలైపోయిన నేత నేడిక లేదులే
జగతిలో మనకీర్తి పెంచిన విశ్వకవి లేడేయెనే
సొంత లాభం కొరకు దేశం గొంతు నులిమేధీరులు
మంచి చేసిన వారి ముంచే మనుషులెందరో కలరులే

MOHANPUBLICATIONS.COM

ఆధ్యాత్మిక జ్యోతిష, వాస్తు, వైద్య, మంత్రశాస్త్రాది గ్రంథములకొరకు....





నేటిలోకం- అసలు రూపం
నీవు చూసే దెప్పుడో నీకు తెలిసే దెన్నడో ॥కన్ను॥

**చెల్లెలికాపురం** సి.నారాయణరెడ్డి కె.వి.మహదేవన్ ఎస్.పి.బాలసుబ్రమణ్యం

డు : పిల్లగాలి ఊదింది పిల్లనగ్రోవి పల్లవించి ఊగింది గున్నమావి
మా పల్లె మారింది వ్రేపల్లెగా మనసేమొ పొంగింది పాలవెల్లిగా

**చెల్లెలికాపురం** సి.నారాయణరెడ్డి కె.వి.మహదేవన్ ఎస్.పి.బాలసుబ్రమణ్యం

డు : చెలువ పంపిన పూలరేకులు చిలిపి బాసల మూగలేఖలు
మరల మరలా చదువుకొందును మనసునిండా పొదుగు కొందును
పరిమళాలె పల్లవులుగా ప్రణయ గీతములల్లుకొందును
బ్రతుకు పాటగ పాడుకొందును

**చెల్లెలికాపురం** సి.నారాయణరెడ్డి కె.వి.మహదేవన్ ఎస్.పి.బాలసుబ్రమణ్యం

డు : విరహమోపగలేక వెన్నెల్లో పడుకుంటె
పండు వెన్నెలలేమొ చంద్రనిప్పులె ఆయె
మరులు సైపగలేక మల్లెలను దూయగా
మల్లియలు సైతము పల్లేరులైపోయె
ఇక సైపగాలేను ఈ మధుర బాధ
ప్రియసఖీ నా పైన దయచూపరాదా

**చెల్లెలికాపురం** సి.నారాయణరెడ్డి కె.వి.మహదేవన్ ఎస్.పి.బాలసుబ్రమణ్యం

డు : ఎవరికోసం రాధ ఏతెంచెనో ఎదురు పడగాలేక ఎట పొంచెనో
తలుపుచాటున దాగి తిలకించెనో తిలకించి లోలోన పులకించెనో
చిలిపి కృష్ణుడు అంత చెంగు చేపట్టగా నిలువెల్ల ఉలికిపడి తలవాల్చెనో

**చెల్లెలికాపురం** సి.నారాయణరెడ్డి కె.వి.మహదేవన్ ఎస్.పి.బాలసుబ్రమణ్యం

డు : పరిమళించు వెన్నెల నీవే పలకరించు మల్లిక నీవే
నా జీవన బృందావనిలో నడయాడే రాధిక నీవే
ప) : కనులముందు నీవుంటే కవిత పొంగి పారదా మె :ఊ
డు : తొలి చిగురుల చూడగానే కలకోకిల కూయదా ॥కనుల॥
డు : అలనాటి జనకుని కొలువులో మె: ఊ
డు : తొలిసిగ్గుల మేలి ముసుగులో రాముని చూసిన జానకివై-
అభిరాముని వలపుల కానుకవై వాల్మీకి కావ్యవాటిక వెలసిన
వసంతమూర్తిని నీవే ॥కనుల॥
మె : తొలి చిగురుల చూడగానే కలకోకిల కూయదా
డు : అలనాటి సుందర వనములో మె:వనములో



డు : ఎల ప్రాయము పొంగిన క్షణములో రాజును గనిన శకుంతలవై
రతిరాజు భ్రమించిన చంచలవై కాళిదాసు కల్పనలో మెరిసిన
కమనీయ మూర్తినీవే
డు : కనులముందు నీ వుంటె
మె : కవిత పొంగి పారదా
డు : తొలి చిగురుల చూడగానే
మె : కలకోకిల కూయదా
డు : అజంతా చిత్ర సుందరివై ఎల్లోరా శిల్ప మంజరివై
రామప్ప గుడిమోమున విరిసిన రాగిణివై నాగినివై
అమర శిల్పులకు ఊపిరులూదిన అమృతమూర్తివి నీవే
ఇద్దరు: కనులముందు నీవుంటె కవిత పొంగి పారదా
తొలి చిగురుల చూడగానే కలకోకిల కూయదా

**చెల్లెలికాపురం** సి.నారాయణరెడ్డి కె.వి.మహదేవన్ ఎస్.పి.బాలసుబ్రమణ్యం

డు : చరణ కింకిణులు ఘల్లు ఘల్లుమన కరకంకణములు గలగలలాడగ
అడుగులందు కలహంసలాడగా నడుములో తరంగమ్ములూగగా
వినీల కచభర విలాస బంధుర తనూలతిక చంచలించిపోగా
ఆడవే మయూరీ- నటన మాడవే మయూరీ
నీ కులుకునుగని నా పలుకు విరియ
నీ నటననుగని నవ కవిత- వెలయగా ఆడవే మయూరీ
డు : అది యమునా సుందర తీరము అది రమణీయ బృందావనము
అది విరిసిన పున్నమి వెన్నెల
అది వీచిన తెమ్మెర ఊయెల, అది చల్లని సైకత వేదిక
అట సాగెను విరహిణి రాధిక, అది రాధ మనసులో మాధవుడూదిన
రసమయ మురళీ గీతిక ఆడవే మయూరీ నటన మాడవే మయూరీ
నా పలుకుల కెనయగు కులుకు చూపి నా కవితకు సరియగు
నటన చూపి ఇక- ఆడవే మయూరీ

**నిజం నిరూపిస్తా** ఆరుద్ర సత్యం ఎస్.పి.బాలసుబ్రమణ్యం

డు : పదరా బాటసారి కనరా బతుకుదారి వెదకాలి నువ్వు మల్లెపూలదారి
అది చేరేదాక ఆపవోయి స్వారి
చ1) : మంచికోసం జీవించువాడే జగమందున మానవుడు
పొంచి చూసి వంచించువాడే నరరూపున దానవుడు
చేయవోయ్ సహాయములు జీవితం మనోహరము ॥పదరా॥
చ2) : కోడె వయసే పెంకి గుర్రం అది లొంగదు ఎవ్వరికి

MOHANPUBLICATIONS.COM

మోహన్ పబ్లికేషన్స్, కోటగుమ్మం,రాజమండ్రి -1.

ఆధ్యాత్మిక జ్యోతిష, వాస్తు, వైద్య, మంత్రశాస్త్రాది గ్రంథములకొరకు....



లాగు కళ్ళెం వెయ్యాలి పగ్గం అనుబంధమే చిరబంధం
అదుపులో నిలుపుకో హాయిగా సాగిపో- ॥పదరా॥

**నిజం నిరూపిస్తా** ఆరుద్ర సత్యం ఎస్.పి.బాలసుబ్రమణ్యం

డు : నిజం నిరూపిస్తా నిజం నిరూపిస్తా
సవాలు చేశావు భళారె జగాలు గాలించు జయాన్ని సాధించు
ఓ మొగాడ ఓ మొనగాడ నీ నిజం నిరూపించు నీ నిజం నిరూపించు
చ1) : పిశాచి మూకలురా హుషారుగా ఉండు
ఘోరాలు చేస్తారు జనాల ప్రాణాలు తీస్తారు
మానాన్ని దోస్తారు ఓ మొగాడ ఓ మొనగాడ
అహజం నిరోధించు నీ నిజం నిరూపించు
మొగాన ముసుగులతో మృగాలు చెలరేగె
మదించి ఉన్నారోయ్ నిజాన్నే వధించ నున్నారోయ్
నిఘాతో సాగాలోయ్ ఓ మొగాడ ఓ మొనగాడ
నీ బలాన్ని చూపించు నీనిజం నిరూపించు

**నిజం నిరూపిస్తా** ఆరుద్ర సత్యం ఎస్.పి.బాలసుబ్రమణ్యం,రమోలా

డు : బంతిలాంటి పిల్ల బాకులాంటి కళ్ళు
గువ్వలాగ నవ్వుతుంది దేగలాగ వాలుతుంది
భళారె- ఈ పిల్లకెంత పొగరు భళారె- ఆ పొగరు చాల వగరు
సుందరిఎందుకో-నీమీదకన్నేసెరాచాటుగా మాటుగాదాగున్నా లాగేనురా
పుట్టలోని జెర్రిపోతు పట్టగలదు పాముపిల్లరంగా- నారంగా- నారంగా
బింకముపొంకము సంకెళ్ళువేయిస్తారా చిన్నదిపంతముచెల్లించు కుంటుందిరా
ఎవ్వరైనా దీనిముందు తీసికట్టు ఆటకట్టు

**బంగారుబొమ్మలు** ఆత్రేయ కె.వి.మహదేవన్ ఎస్.పి.బాలసుబ్రమణ్యం

డు : హే... హే... హే... హే... హే
సుబ్బయ్య... సూరయ్య... ఎల్లయ్య... మల్లయ్య
I Love You ...You ...You ... All of Yoo
Love is grate Love is sweet
Love is God's gift ...Love is life's must I Love
Yoo... You...You...You.. all of Yoo... ॥హే॥
నిరుపేదలనీ మహారాజులనీ నా ప్రేమకు తెలియవు తేడాలు
ఇది స్వంతమనీ ఇది స్వార్ధమనీ నా మనసుకు వుండవు బంధాలు॥హే
ఈ సంపదలు ఈ తాహతులు ఎన్నాళ్ళో వుండవు నేస్తాలూ
మనిషనుకుంటే మనసే వుంటే ప్రేమించూ జీవించాలంటే ॥హే



ప్రేమ కోసమే జీవిస్తాను ప్రేమ కోసమే మరణిస్తాను
ప్రేమ కోసమే మళ్ళీ పుట్టి ప్రేమగానే మిగిలుంటాను ॥హే

**బంగారుబొమ్మలు** ఆత్రేయ కె.వి.మహదేవన్ ఎస్.పి.బాలసుబ్రమణ్యం

డు : అరె రెరే రెరెరే ఇది పొగరుబోతు పోట్ల గిత్తరోయ్
తస్సచెక్క ముక్కుతాడు వెయ్యాలిరోయ్
దీన్ తస్సచెక్క ముక్కుతాడు వేయ్యాలిరోయ్
మె : ఆఁ.... ఇది ముట్టెపొగరు మకురు గొడ్డురోయ్
తస్స చెక్క ముక్కుపాలు పిండాలిరోయ్ ॥ఇది॥
మె : ఆఁ... ఓయమ్మో పట్టణం పిలగాడూ.... పల్లె దెబ్బ ఎరగనోడూ...
పోటీకి వచ్చాడు...పొడిచేస్తా నంటాడు...
పట్టణం పిలగాడు- పల్లెదెబ్బ ఎరగనోడు
పోటీకి వచ్చాడు- పొడిచేస్తానంటాడు
డు : ఆఁ... ఓయబ్బో...పల్లెటూరి కుర్రదీ ఒళ్ళు బలిసి ఉన్నదీ
జబ్బ చరిచి పిలిచిందీ... దెబ్బ కెగిరిపోతుందీ
పల్లెటూరి కుర్రది- ఒళ్ళు బలిసి వున్నది
జబ్బ చరిచి పిలిచింది- దెబ్బ కెగిరిపోతుందీ ॥పొగరు॥
డు : పడుచుదనం వగలు చూచి పడిపోతాననుకోకు
మిడిసిపడే సొగసులన్ని మూణ్ణాళ్ళని తెలుసునాకు ॥పడుచు॥
మె : మీస మున్నదని వూర్కే- మెలివేస్తే జడవనూ
రొయ్యకున్న మీసానికి- రోషమెంతో తెలుసునూ ॥మీసమున్న॥
డు : ఆటలో చూస్తున్నా...అహ...ఆనదుము పడేపాట్లూ
మె : అవి నడుముపడే పాట్లుకావు... నా నడకలోని సొంపులూ
డు : ఆహ్హహ్హ... ఆటరాని అమ్మాయికి ఓటి దంట మద్దెల
మె : ఓటిమోత అబ్బాయికి- ఉత్పత్తి నోటిదూలా
డు : ఆయ్......తీ తకతోం ......తకతకతోం......తకతకతోం.....
తక..తక... తకతోం... తక తకతోం.... తక తకతోం...
మె : తకతకతోం...తక తకతోం... తక తకతోం... తక తక తక
తక తకతోం... తక తకతోం... తక తకతోం... తకతోం
డు : రిప పమ మగగిరి- రిస సరి సనినిసా
మె : రిప పమ మగ గరి- రిస సరి సని నిసా
డు : అ... పసరి కొసరి- కొసరి
మె : పసరి కొసరి - పసరి కొసరి డు: తకతోం తకతోం
డు : తక తకతోం... తక తకతోం మె:తక తకతోం ... తక తకతోం

MOHANPUBLICATIONS.COM

మోహన్ పబ్లికేషన్స్, కోటగుమ్మం,రాజమండ్రి -1.

ఆధ్యాత్మిక జ్యోతిష, వాస్తు, వైద్య, మంత్రశాస్త్రాది గ్రంథములకొరకు....



డు : తక తక తకతోం... తక తక తకతోం
మె: తక తక తకతోం... తక తక తకతోం
డు : తక తక తకతోం... తక తకతక తోం
మె : తక తక తకతోం... తక తక తకతోం
డు : తక తక తక - తక తక తక తక తక తక - తక తక తక
తక తక తక - తక తక తక తక తక తక - తక తక తక
తక తక తక - తక తక తక తక - తక తక తక ...తకతోం...
మె : తోం... తోం...తోం... తోం...

**జరుగుతున్నకథ** **సత్యం** **ఆరుద్ర** **ఎస్.పి.బాలసుబ్రమణ్యం,పి.సుశీల**

డు : తేనెకన్న తీయనైన- వానకన్న చల్లనైన తెలుగుభాష ఇష్టమే మాష్టారూ
వేపకాయకన్న చేదు- కరక్కాయకన్న కసరు
సిస్టమే కష్టమండి మాష్టారు- మీ సిస్టమే కష్టమండి మాష్టారు
ఖర్మరా దేవుడా- మా ఖర్మరా దేవుడా
చ1) : తిక్కన.... పోతన... రాసిన మంచి పద్యాలు
తల తిక్కన్న- మేకపోతన్న
చెబితే ఒంటికి పట్టేనా
సినిమా పాటలా రంజుగా ఉంటే
నోటికి పాఠం వస్తుంది... హోయ్ నోటికి పాఠం వస్తుంది ॥తేనె॥
చ2) : గ్రామరు- గ్రామరు- అంటూ గోలపెడతారు
మీ గ్రామరు కాదు గ్లామరు మీ సందంటే మాకు రంధి
చేతకానిపొడుం పట్టు మాచేత పట్టిస్తే
తుమ్ములే ఫలితమండి మాష్టారు... హాచ్
తుమ్ములే ఫలితమండి మాష్టారు హాచ్...హాచ్...హాచ్...హాచ్ ॥తేనె॥

**జరుగుతున్నకథ** **దాశరథి** **సత్యం** **ఎస్.పి.బాలసుబ్రమణ్యం,పి.సుశీల**

డు : చెలరేగే గాలినేనై- విరబూసే పూవు నీవై
అనురాగంతో కలకాలం- ఉందామా జంటగా ఉందామా జంటగా
మె : చెలరేగే గాలినీవై - విరబూసే పూవు నేనై
అనురాగంతో కలకాలం ఉందామా జంటగా ఉందామా జంటగా
మె : కెరటాల ఊయలలోన విడిపోని కౌగిలిలోన
డు : పొదరింటి లోగిలిలోన పరువాల పందిరిలోన
మె : మైమరచి డు:మనసిచ్చి
ఇద్దరు: మమతలు పంచుకుందామా ॥చెలరేగే॥
డు : కనరాని కోరికలేవో- కనిపించె నేటికి నీలో



మె : వింతైన రాగాలేవో- వినిపించె నేటికి నీలో
డు : పగలైనా మె:రేయైనా
ఇద్దరు: వలపులు పంచుకుందామా ॥చెలరేగే॥

**జరుగుతున్నకథ** **ఆరుద్ర** **సత్యం** **ఎస్.పి.బాలసుబ్రమణ్యం,పి.సుశీల**

కోరస్: చెమ్మచెక్క చెమ్మచెక్క చేరడేసి మొగ్గ ఆడవే ఎంచక్కా
అమ్మదొంగ అమ్మదొంగ చక్కనిచుక్క ఇయ్యవే ఆకు వక్క
మె : చెమ్మచెక్క చెమ్మచెక్క చేరడేసి మొగ్గ ఆడవే ఎంచక్కా
డు : అమ్మదొంగ అమ్మదొంగ చక్కనిచుక్క ఇయ్యవే ఆకువక్క
మె : ముద్దబంతి పూలజడతో- మురిపాల హంసనడకతో
ముద్దరాలువద్దకు వస్తేనే మగవాడి కళ్ళే చెదరవా ఓహోహో- ఆహాహా
డు : ఉంగరాల వేళ్ళతోటి బంగారు మేను మీటి
వన్నెకాడు సరసాలాడితే కన్నెలేడి ఒళ్ళో వాలదా ॥చెమ్మచెక్క॥
డు : చల్లగాలి అల్లరిచేస్తే - చందమామ మంచుకురిస్తే
కోడెకాని వెచ్చని కౌగిలికై- ఆడపిల్ల తోడే కోరదాఓహోహో-అహాహా
మె : నచ్చినోడి ఓరచూపు వెచ్చగానె వుంటుందంట
చెలి నిన్ను విడిచేపోదులే చలి అన్నది రానే రాదులే ॥చెమ్మచెక్క॥

**సతీ అనసూయ** **సి.నారాయణరెడ్డి** **ఎస్.పి.బాలసుబ్రమణ్యం**

డు : ఆహా ఏమందు ఆదైవలీల ఊహాతీతము కాదా॥
వరములు కురిసే కరుణాంతరంగ కలుషములన్నీ కడిగే గంగ
పాప పిశాచాల పాలాయెనౌరా

**సతీఅనసూయ** **ఎస్.పి.బాలసుబ్రమణ్యం**

డు : సకలావనినే నడిపినవారే సతులను తమలో నిలిపినవారే
భార్యావశులము కాదన్నారే నారదయాగం నడిపేది వారే
ఆహా ఏమందు ఆ దైవలీల ఊహాతీతము కాదా

**సతీఅనసూయ** **ఎస్.పి.బాలసుబ్రమణ్యం**

డు : ముల్లోకములకు కన్నతల్లులు మునులకు సురలకు కల్పవల్లులు
తగని అసూయకు తలపడినారే ఎంతెంతవారైనా ఇంతే అయారే
ఆహా ఏమందు ఆదైవలీల ఊహాతీతము కాదా

**సతీఅనసూయ** **ఎస్.పి.బాలసుబ్రమణ్యం**

డు : ముద్దుల భార్యల ముచ్చటతీరముమ్వురుమూర్తులు ఒకటైనారా
భార్యావశులో భక్తాధీనులో విదితము సేయగ వెళుతున్నారా
ఆహా ఏమందు ఆ దైవలీల ఊహాతీతముకాదా

MOHANPUBLICATIONS.COM

మోహన్ పబ్లికేషన్స్, కోటగుమ్మం,రాజమండ్రి -1.

ఆధ్యాత్మిక జ్యోతిష, వాస్తు, వైద్య, మంత్రశాస్త్రాది గ్రంథములకొరకు....



**దేవుడమ్మ** **రాజశ్రీ** **సత్యం** **ఎస్.పి.బాలసుబ్రమణ్యం,పి.సుశీల**

డు : ఎక్కడో దూరాన కూర్చున్నావు స్వామీ
ఇక్కడి మా తలరాతలు రాస్తున్నావు
చిత్రమైన గారడీ చేస్తున్నావు తమాష చూస్తున్నావు స్వామీ ॥ఎక్క॥
చ1) : పెరుగుతుంది వయసనీ అనుకుంటాము- కాని
తరుగుతుంది- ఆయువనీ తెలుసుకోము
కళ్ళు తెరచి నిజమేదో తెలిసేలోగా- మా
కళ్ళమీద మాయతెరలు కప్పేస్తావు ॥ఎక్క॥
చ2) : లేనిపోని భ్రమలెన్నె కలిగిస్తావు- మమ్ము
తోలు బొమ్మలను చేసి ఆడిస్తావు
అంతా మాస్వంతమని అనిపిస్తావు
అది మూడునాళ్ళ ముచ్చటగా చేసేస్తావు ॥ఎక్క॥

**దేవుడమ్మ** **రాజశ్రీ** **సత్యం** **ఎస్.పి.బాలసుబ్రమణ్యం,పి.సుశీల**

MOHANPUBLICATIONS.COM

డు : తల్లీ తండ్రీ నీవే ఓరి నరసింహా
మాతోడు నీడా నీవే ఓరోరి నరిసింహా
అహ నమ్మినవాళ్ళని కాచేవాడా ముల్లోకాలను ఏలువాడా ॥తల్లీ॥
సోలో: అంతర్వేదిని వెలిసితివయ్యా లక్ష్మీనరిసింహా
కోరస్: లక్ష్మీ నరిసింహా
సో : అహోబిలంలో ఉన్నావయ్యా ఉగ్రనరిసింహా కో:ఉగ్రనరిసింహా
సో : సింహాచలమున కులికితివయ్యా వరాహ నరసింహ
కో : తిరుపతిగిరిపై వెలిగితివయ్యా యోగ నరసింహ యోగనరసింహా
సో : ఊరేదైనా కో : అవునూ
సో : పేరేదైనా కో: అవునవునూ
సో : ఊరేదైనా పేరేదైనా అన్నీనీవే మా నరిసింహా తల్లీతండ్రీ ॥మతల్లీ॥
సో : హరాహరిల్లోరంగా కో: హారి
సో : హరిల్లోరంగా కో : హారి
సో : వైకుంఠధామా కో: హారి
సో : నరిసింహసామీ కో: తారకనామా హారి
సో : హరిల్లోరంగా కో : హారి
సో : హరిల్లోరంగా కో: హారి
సో : హరిల్లోరంగా కో: హారి
సో : ప్రహ్లాదుడు నినుపిలిచినవెంటనే పరుగునవచ్చావూ కో:పరుగునవచ్చావూ
సో : హిరణ్యకశిపుని గుండెలు చీల్చి నెత్తురుతాగావూ



కో : నెత్తురు తాగావు
సో : అహ వన్నెలచిన్నెల చెంచులక్ష్మిని వలచి వరించావూ
కో : వలచి వరించావు
సో : నిన్నే నమ్మిన జనాలకోసం గుడిలో నిలిచావు
కో : ఈగుడిలో నిలిచావు
సో : నిన్నే నమ్మిన జనాలకోసం గుడిలో నిలిచావు
కో : ఈ గుడిలో నిలిచావు సో: నిండుగనీవూ
కో : అవునూ సో: మా గుండెలలోనా
కో : అవునవునూ
సో : నిండుగ నీవూ గుండెలలోనా ఉండాలయ్యా
ఓ నరిసింహా తల్లీ తండ్రీ ॥తల్లీ॥
సో : హరి హరిల్లోరంగా కో : హరి
సో : తారకనామా కో : హరి
సో : నరిసింహసామీ కో : హారి
సో : హరిల్లోరంగా కో : హారి
సో : హరిల్లోరంగా
కో : హారి సో:హరిల్లోరంగా
కో : హారి సో:హరిల్లోరంగా
కో : హారి... ॥తల్లీతండ్రీ॥
సో : శ్రీమద్రమారమణగోవిందో హారి అందరూ: హారి

**దేవుడమ్మ** **దాశరథి** **సత్యం** **ఎస్.పి.బాలసుబ్రమణ్యం,పి.సుశీల**

డు : హేయ్ ఆగు జరాజరా నర్సమ్మా చూడు ఇలా ఇలా మిస్సమ్మా
అహ ఏమిరంగు నీది అహ ఏమిపొంగు నీది ॥అహ॥
నిను తేరిపార చూస్తే తల తిరుగుతుంది గిరాగిరా ॥ఆగుజరా॥
ఏండా? సోంబేరీ ఎన్నా నెనిచికినే మనసిలే గలాటా పండ్రే పోడా ఫో
డు : నువ్వు కాదన్నా నీవెంటపడతా
మరోజన్మకైన నీ మొగుడ్ని అవుతా ॥నువ్వు॥
అహ తాళికట్టివేస్తా అహ తలంబ్రాలు పోస్తా
ఆ బ్రహ్మరాతనైనాతిరగేసిరాసి పారేస్తా ॥ఆగుజరా॥
మె : నిన్నుచూస్తేనే నాకు ఒళ్ళుమంట
ఎప్పు డొదులుతుందో ఈ పాడుతంట ॥నిన్ను॥
డు : అయ్యోడా ఏమ్మా మీరుకూడా మొదలు పెట్టిరా ఖర్మ ఖర్మ
డు : నీకర్మం కాదురా నా ఖర్మ నీకోపమేమొ ఎండ

మోహన్ పబ్లికేషన్స్, కోటగుమ్మం,రాజమండ్రి -1.

ఆధ్యాత్మిక జ్యోతిష, వాస్తు, వైద్య, మంత్రశాస్త్రాది గ్రంథములకొరకు....





నీ కులుకు పూలదండ నీవు గల్లీలో వున్నా నా కదే గోలకొండ ॥ఆగు॥
మె : చిల్లి గవ్వకైన కొరగావు పోవోయ్
చాలు కాకిగోల నోరు మూసుకోవోయ్ ॥చిల్లి॥
డు : నిరుపేదవాణ్ణి గాని నీ పాదుషానే రాణి
నువ్వు బ్రతికివుండగానే మరో తాజ్‌మహల్ కట్టిస్తా ॥ఆగుజరా॥
మె : మేరీ... ... అయామ్ సారీ....
డు : మేరీ... అయామ్ సారీ...............

**దేవుడమ్మ** దాశరథి సత్యం ఎస్.పి.బాలసుబ్రమణ్యం,పి.సుశీల

మె : నీ మాటంటే నాకు అదే వేదము నీ తోడుంటే చాలు అదే లోకము
డు : నీ మాటంటే నాకు అదే వేదము నీ తోడుంటే చాలు అదే లోకము
ఇద్దరు: ఓహో హోహో.... లాలా లలలా లలలా...
మె : పెడదారిలోనా పడిపోవు వేళ రహదారి నీవే చూపావు ॥పెడ॥
నీఅడుగులలో నడిచేనూ నీలో నేనూ నిలిచేనూ ॥నీమాటంటే॥
ఇద్దరు: ఊ........ఆహో.............
డు : నా జీవితానా తొలి పూలవానా కురిపించె నేడూ నీ నవ్వులే
మె : బడివైన నీవే గుడివైన నీవే గురువూ దైవం నీవేలే
డు : తరగని కలిమీ మన స్నేహం నీదీ... నాదీ... ఒక ప్రాణం ॥నీ॥
ఇద్దరు: ఊ... ... ... ... ... డు: ఊ.... .... .... ....
మె : ఊ... ... .... .... .. ఇద్దరు: ఊ... ... ... ... ....

**దేవుడమ్మ** దాశరథి సత్యం ఎస్.పి.బాలసుబ్రమణ్యం

డు : ఉన్నావా నువు లేవా? ఉంటే దిగి రాలేవా?
మాగోడు వినీ నాకెందుకు కనీ నిదురించావా దేవుడా
దేవుడా దేవుడా దేవుడా ॥ఉన్నావా॥
చ1) : కంటిపాపలా చూసిన చెల్లిని కంటికి దూరంచేశావే
నువ్వేదిక్కని నమ్మిన నన్నూ నిలువున గొంతుక కోసావే
డైలాగ్స్: నరిసింహా అపద్బాంధవుడవంటారే
పిలిస్తే పలుకుతావంటారే గుండె రగిలి
గొంతు పగిలి కుమిలి కుమిలి ఏడుస్తుంటే
ఎక్కడున్నావురా? ఏం చేస్తున్నావురా? ॥ఉన్నావా॥
చ2) : అన్నెం పున్నెం ఎరుగనివారిని అగాధాలలో తోశావే
మంచిని వంచన కబళిస్తుంటే కళ్ళుమూసుకుని ఉన్నావే
డైలాగ్స్: నరిసింహా ఇంతేనా నీ దైవత్వం ఇదేనా నీ మహత్యం
నిన్ను తలుచుకోవడమే నేరమా? నిన్ను కొలుచుకోవడమే పాపమా?

MOHANPUBLICATIONS.COM



నువురావా? నువులేవా? నరిసింహా? ॥ఉన్నావా॥

**బలిపీఠం** శ్రీశ్రీ చక్రవర్తి ఎస్.పి.బాలసుబ్రమణ్యం,కోరస్

డు : కలిసి పాడుదాం తెలుగుపాట కదలి సాగుదాం వెలుగుబాట
తెలుగువారు నవజీవన నిర్మాతలనీ
తెలుగు జాతి సకలావనికే జ్యోతియనీ ॥కలిసి॥
చ1) : కార్యశూరుడు వీరేశలింగం కలంపట్టి పోరాడిన సింగం
దూరాచారాల దురాగతాలను తుదముట్టించిన అగ్నితరంగం
అదుగో అతడే వీరేశలింగం...మగవాడెంతటి ముసలాడైనా
మళ్ళీపెళ్ళికి అర్హతవుంటే బ్రతుకే తెలియని బాల వితంతువు
కెందుకు లేదా హక్కంటాను చేతికి గాజులు తొగిగాడు....
చెదరిన తిలకం దిద్దాడు మోడువారిన ఆడబ్రతుకుల
పసుపు కుంకుమ నిలిపాడు... ॥కలిసి॥
చ2) : అదుగో అతడే గుడజాడ మంచిచెడ్డలు లోకమందున
ఎంచి చూడగ రెండెకులములు మంచియన్నది మాలయైతే
మాల నేనౌతాను అన్నాడు.... ॥కలిసి॥

**బలిపీఠం** దేవులపల్లి చక్రవర్తి ఎస్.పి.బాలసుబ్రమణ్యం,పి.సుశీల

డు : కుశలమా.... నీకు కుశలమేనా....
మనసు నిలుపుకోలేక మరీ మరీ అడిగాను... అంతే అంతే- అంతే..
మె : కుశలమా మీకు కుశలమేనా... ఇన్నినాళ్ళు వదలలేక
ఏదో ఏదో వ్రాశాను అంతే.. అంతే... అంతే.. ॥కుశలమా॥
డు : చిన్నతల్లి ఏమంది?
మె : నాన్నముద్దు కావాలంది
డు : పాలుగారు చెక్కిలిపైన పాపాయికి ఒకటి
తేనెలూరు పెదవులపైన దేవిగారికొకటి...
మె : ఒకటేనా... ఒకటేనా...
డు : ఎన్నయినా... ఎన్నెన్నో... ॥కుశలమా॥
డు : పెరటిలోని పూలపానుపు
మె : త్వర త్వరగా రమ్మంది
డు : పొగడనీడ పొదరిల్లో.....
మె : దిగులు దిగులుగా వుంది... ఎన్ని కబురు లంపేనో ఎన్ని
కమ్మలంపేనో పూలగాలి రెక్కలపైన నీలిమబ్బు పాయలపైన...
అందేనా- ఒకటైనా
డు : అందెనులే- తొందర తెలిసెనులే...

మోహన్ పబ్లికేషన్స్, కోటగుమ్మం,రాజమండ్రి -1.

మె : ఇన్నినాళ్ళు వదలలేక
ఏదో ఏదో వ్రాశాను... అంతే... అంతే... అంతే ॥కుశలమా॥

**బలిపీఠం** సి.నారాయణరెడ్డి **చక్రవర్తి** ఎస్.పి.బాలసుబ్రమణ్యం,పి.సుశీల

డు : మారాలి మారాలి -మనుషుల నడవడి మారాలి
తరతరాలుగా మారని వాళ్ళను మీ తరమైనా మార్చాలి...
మె : మారాలి మారాలి మనుషులగారడి మారాలి
మెప్పులకోసం చెప్పేవాళ్లను- మీ తరమైనా మార్చాలి...
డు : అందరు దేవుని సంతతికాదా ఎందుకు తర తమ భేదాలు
మె : అందరి దేవుడు ఒకడే అయితే ఎందుకు కోటిరూపాలు
అందరి రక్తం ఒకటేకదా ఎందుకు కులమత భేదాలూ
డు : అందరి రక్తం ఒకటే అయితే ఎందుకు రంగుల తేడాలు... ॥మారాలి॥
మె : తెలిసి తెలిసీ బురదనీటిలో ఎవరైనా దిగుతారా?
డు : ఆ బురదలోనే అందాల కమలము పుడుతుందని మరిచేరా
మె : కమలం కోసం బురదలోనె కాపురముండె దెవరూ?
డు : మనసులోని బురద కడుగుకొని
మనుషల్లా బ్రతికేవారు- సమధర్మం చాటేవారు
వారిదే ఈనాటి తరం- వారిదే రానున్న యుగం
కాదనేవారు ఇంకా కళ్ళు తెరవనివారు
మేలుకోక తప్పదులే- మారిపోక తప్పదులే ॥మారాలి॥

**బలిపీఠం** కొసరాజు **సత్యం** ఎస్.పి.బాలసుబ్రమణ్యం,పి.సుశీల

డు : టక్కు టిక్కు టక్కులాడి బండిరా
అబ్బో అబ్బో యిది వట్టి మొండిరా పొట్టి బండిరా
గట్టి బండిరా- మిడిసిపడుతోందిరా...
మె : లెఫ్టురైటు తెలియని డ్రైవరూ సీటు మీర కూర్చుంటే కంగారు
ముందు కనబడదు వెనక వినబడదు బుర్రపని చెయ్యదూ
నొక్కుతుంటే దాని మోత చూడాలిరాపక్కవాళ్ళ హడలి చచ్చిపోవాలిరా
చిర్రు బుర్రు మంటుంది బిర్ర బిగుసుకుంటుందిచెప్పినట్టు వినకుందిరా
డు : కర్మగాలీ చేతగాని డ్రైవరుకు చిక్కావే
ఈ జన్మకూ జాలి తలిచి సర్దుకోవే.. పోచుకోలు మాటలు
పిచ్చిపిచ్చి పాటలు కట్టిపెట్టమని చెప్పవే... హహ్హహ...
ఇద్దరు: టక్కుటిక్కు తమాషాల బండిరా బలే బలే మోటారు బండిరా
సరదా బండిరా జలసా బండిరాజోరుగ పోతుందిరా..........



**డ్రైవర్ రాముడు** **ఆత్రేయ** **చక్రవర్తి** **ఎస్.పి.బాలసుబ్రమణ్యం,పి.సుశీల**

మె : గు గు గు గు గుడిసుంది
మమమ మంచముంది గుడిసె మంచం మడిసేలేకఅంటో అంటున్నవి
డు : గు గు గు గు గుడిసుంది మ మ మ మ మంచముంది
రెంటికి రాత్రికి రేటిచ్చి రైటో రైటన్నదీ
మె : నైలాను సీరగడితె నైసైన పవడరు ఏస్తె
సీరమోజు తీరాలోయీ- పవడరు పొగరు అణగాలోయీ
డు : లోడేసుకు వచ్చాడు మోజుతీర్చే మొనగాడు
దొరికింది వదలడు వీడు పొగరణిచే మొనగాడు
మె : నీలాంటి డ్రైవరోడే నాకెంతో నచ్చినోడు ॥గు గు॥
డు : చేతినిండా సొమ్ముంది- వొంటినిండా చేవుంది
రెండువున్న గంగడితోటి- రేతిరంతా జాతరవుంది
డు : రేతిరేమి సాలన్నానా- రేపుమాత్రం వద్దన్నానా
జాతరయితే మున్నాళ్ళ - జరిపించు తిరునాళ్ళు
మె : నీలాంటి కేసుకోసం చూస్తున్నా ఇన్నాళ్ళు ॥గు గు॥

**డ్రైవర్ రాముడు** **వేటూరి** **చక్రవర్తి** **ఎస్.పి.బాలసుబ్రమణ్యం,పి.సుశీల**

డు : వంగమాకు వంగమాకు వంగి వంగి దొంగలాగ పాకమాకు
వంగుతుంటే కొంగులోని గుట్టంతా రట్టమ్మో చుక్కమ్మో
మె : లాగమాకు లాగమాకు లాగిలాగి పైటకొంగు జారనీకు
లాగుతుంటే కొంగుచాటు గుట్టంతా రట్టయ్యో రామయ్యో
డు : ఈతముల్లు గుచ్చుకుంటే ముంజలాంటి లేతవొళ్ళుగాయం
తోటమాలి చూశాడా... బడితె పూజ ఖాయం
మె : మాలి నాకు మామేలే తోటకూడ మాదేలే
ముల్లైనా నన్నుతాకి పువ్వైపోతుందిలే రామయ్యో వెళ్ళిరావయ్యో
డు : చేనుమీది చొరవచేస్తే చెంపమీద చేతిముద్రఖాయం
నేను గొడవచేశానా... ఎవరు నీకు సాయం
మె : ఆడచెయ్యి తగిలితే హాయినాకు రగిలితే
వంగతోటలో సరసం వరసే అవుతుందిలే చుక్కమ్మో నాకు చిక్కమ్మో

**డ్రైవర్ రాముడు** **ఆత్రేయ** **చక్రవర్తి** **ఎస్.పి.బాలసుబ్రమణ్యం,పి.సుశీల**

డు : ఏమని వర్ణించను.... నీకంటి వెలుగును వెన్నంటి మనసును
వెన్నెల నవ్వును నీ ఇలవేల్పును
డు : పైరగాలిలాగ చల్లగ వుంటాడు తెల్లారి వెలుగులా వెచ్చగా వుంటాడు
తీర్చిన బొమ్మలా తీరైనవాడు

MOHANPUBLICATIONS.COM

ఆధ్యాత్మిక జ్యోతిష, వాస్తు, వైద్య, మంత్రశాస్త్రాది గ్రంథములకొరకు....



తీరని ఋణమేదో తీర్చుకోవచ్చాడు ॥ఏమని॥
డు : రాముడు కాడమ్మా నిందలు నమ్మడు
కృష్ణుడుకాడమ్మా సవతులు వుండరు
నువ్వు పూజించు దేవుళ్ళ లోపాలు లేనివాడు
నీపూజ ఫలియించి నీ దేవుడైనాడు
డు : కళ్ళులేవని నీకు కలతింక వలదమ్మా
తన కళ్ళతో జగతు చూపించగలడమ్మా
మె : ఆ దేవుడెదురైతే వేరేమి కోరను
మా అన్నరూపాన్ని చూపితే చాలును ॥ఏమని॥

**డ్రైవర్ రాముడు వేటూరి చక్రవర్తి ఎస్.పి.బాలసుబ్రమణ్యం,పి.సుశీల**

మె : మామిళ్ళ తోపుకాడ పండిస్తే మరుమల్లెతోట కాడ పువ్విస్తే
ఏలికేస్తే కాలికేసి కాలికేస్తే ఏలికేసి
ఎత్తికుదేశాడే అబ్బాడిదెబ్బ చిత్తు చిత్తు చేశాడే
డు : నిమ్మకూరు రోడ్డుదాటి నేవస్తే నిడుమోలు లాకుకాడ ఆపేస్తే
ఏలికేస్తే కాలికేసి కాలికేస్తే ఏలికేసి
ముద్దిచ్చిపోవే బజ్జీల బుజ్జి ముచ్చటైన తీర్చవేమే
గజ్జెల గుర్రమంటి కుర్రదానా ఈమద్దెళ్ళ ఆపలేనే మనసులోనా
సజ్జాచేనల్లే ఎదిగి ఉన్నదానా ఈ పిట్టపొగరు చూడవేమే వయసు లోనా
మె : మునిమాపు వేళకాస్తే ముడుపులన్ని కట్టిస్తా
చుక్కపొడుపు చూసివస్తే మొక్కులన్ని తీరుస్తా
వలపులన్ని వడ్డిస్తా వయసువడ్డీ చెల్లిస్తా ॥మామిడి॥
మె : ఏడు నిలుపులెత్తువున్న కోడెగాడు నీచుట్టు కొలత చూడలేను బీడుకాడ
దిక్కులన్ని ఒక్కటైన చక్కనోడా నీ ట్రక్కుజోరు ఈడకాదు ఇంటికాడ
డు : పంటకెదిగే వయసు కాస్త కుప్పవేసి నూర్చేస్తా
జంటకొదిగే సొగసులన్ని ఇప్పుడేనే కాజేస్తా
వయసు నేనై వాటేస్తా మనసులోనే చోటిస్తా ॥మామిడి॥

**డ్రైవర్ రాముడు వేటూరి చక్రవర్తి ఎస్.పి.బాలసుబ్రమణ్యం,పి.సుశీల**

డు : దొంగ దొంగ దొరికింది - దొంగలబండి ఎక్కింది
పెరిగింది చలిపెరిగింది- నులివెచ్చగా చిచ్చురగిలింది
మె : దొంగ దొంగ దొరికాడు- దొంగలబండి ఎక్కాడు
పిలగాడు నాజతగాడు- తొలిముద్దు మలిముద్ద రేశాడు
డు : లేనట్టు ఉన్నట్టు ఆ లేతనడుమే తీగల్లె నన్నల్లుకుంటే
మె : ఉన్నట్టు పసిగట్టి ఆ చేతి ఒడుపే తీగల్లో రాగాలు తీస్తే



డు : ఆ కొప్పుల్లోమల్లె గుప్పంటే నా గుండెగుమ్మెత్తి రమ్మంటే
మె : సూదంటు రాయంటే ఆ చూపే నాదంటులేకుండ లాగేస్తే
డు : చెట్టాపట్టాలేసుకుంటూ కష్టాలెన్నో దాటుకుంటూ
చెలరేగిపోవాల శానాళ్ళు చెరిసగమై పోవాల నూరేళ్ళు
ఈజోరు ఈహోరు నేనాపలేను ఈ చుక్కనాపక్కనుంటే
మె : ఈ కుదుపు కదుపు నేనోపలేను వాటేసి నువ్వాపకుంటే
డు : వయ్యారముయ్యాలలైతే నీ జడతోన నడుమాడుతుంటే
మె : చక్కిళ్ళపై వాడి పెదవి చేవ్రాలు చేసేస్తువుంటే
నువ్వూ నేను రివ్వుమంటే గువ్వా గూడూ నవ్వుకుంటే
దాటాలిమనరైలు గండాలు- మనపాటలే పచ్చజండాలు

**డ్రైవర్ రాముడు ఆరుద్ర చక్రవర్తి ఎస్.పి.బాలసుబ్రమణ్యం,పి.సుశీల**

డు : పపప పాపపా... పపప పాపపా
ఎందరో ముద్దుగుమ్మలు అందరికీ నా శుభాకాంక్షలు
చేతులు కలిపి చిందులు వేస్తూ అందం చందం ముందుకువస్తే
ఓమైలవ్- ధమాల్
I am Damal from Zhulphansia is there any baby to dance with me
you you you you you you
డు : హాంకాంగ్‌లో విమానమెక్కి బాంకాక్‌లో దూకాను
అక్కడ గల్టెన్ రేగన్ రెస్టారెంట్‌లో
నీలాగ నిగనిగలాడే బాలామణిని చూశాను
చాలా ఫాలో చేశాను చివరికి స్నేహం చేశాను
చిన్నది ఏమన్నది చెప్పుకో కినిమిని
మె : ఫోజుచాలురా- మోజు తీర్చురా పొంగే టెంపరు పొగరు అణచరా
అన్నది కాబోలు హత్తుకున్నది కాబోలు
డు : అంతే... అంతే... అంతే... ఓమైలవ్ డమాల్
మె : సింగపూరులో స్టీమరు ఎక్కి సిలోన్‌దాకా వెళ్ళానుఅక్కడ సిగేరియాలో
డు : ఆ సిగేరియాలో
మె : ఒడ్డుపొడుగునిలా వున్న గ్లామర్‌బాయ్‌ని చూశాను
కొంటెగ నన్ను చూశాడు తుంటరి ప్రశ్న వేశాడు
చిన్నాడు ఏమన్నాడు చెప్పుకో చెకుముకి
డు : నువ్వు పువ్వని నేను తుమ్మెద తియ్యని సొగసుల తేనెలుతాగి
టాటా అన్నాడు వలపు ఝూటా అన్నాడు
అంతే.. అంతే..అంతే... అంతే... ఓమైలవ్ డమాల్

మోహన్ పబ్లికేషన్స్, కోటగుమ్మం,రాజమండ్రి -1.